RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :277 సోమవారం , ఫిబ్రవరి 02, 2026, పేజీలు -20 వెల :5/-

# కక్షసాధింపు ఆలోచనే లేదు




## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు.. కేసీఆర్‌పై కక్షపూరిత చర్యగా బీఆర్ఎస్ శ్రేణులు అభివర్ణిస్తున్నాయి. బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. 'ప్రభుత్వానికి ఎవరి మీద కక్షసాధింపు ఆలోచన లేదు, ఎవరైనా కక్షసాధింపు అనుకుంటే వారి అభిప్రాయం మాత్రమే. ప్రజాస్వామ్యబద్ధంగా పాలన చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. విచారణ ప్రక్రియపై నేను కామెంట్ చేయను.. కామెంట్ చేస్తే ఎంక్వైరీపై ప్రభావం పడుతుంది. -మిగతా2లో

# ఫోన్ ట్యాపింగ్ కేసు

## ముగిసిన కేసీఆర్ సిట్ విచారణ



- కేసీఆర్ ను 4 గంటల 50 నిమిషాల పాటు ప్రశ్నించిన సిట్ అధికారులు
- కేసీఆర్ వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో రికార్డ్ చేసిన అధికారులు
- నిందితుల వాంగ్మూలాల ఆధారంగా సాగిన దర్యాప్తు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆదివారం నందినగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్), కేసీఆర్‌ను దాదాపు -మిగతా2లో


## గంజాయి స్మగ్లర్ల దాడిలో మృతి చెందిన కానిస్టేబుల్

### సౌమ్య కుటుంబానికి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా

- -సౌమ్య సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం, రిటైర్మెంట్ వరకు కుటుంబానికి జీతం
- -నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- -ఎక్సైజ్ అధికారులకు ఆయుధాలు ఇచ్చే ప్రతిపాదన పరిశీలనలో ఉందని వెల్లడి
- -పోలీసు లాంఛనాలతో సౌమ్య అంత్యక్రియలు జరపాలని ప్రభుత్వ నిర్ణయం

తెలంగాణ పత్రిక ప్రతినిధి: గంజాయి స్మగ్లర్ల దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ గజ్జల సౌమ్య (25) కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. ఆమె కుటుంబానికి రూ. 1 కోటి 2








## గద్దర్ అవార్డుల దరఖాస్తులకు గడువు పొడిగింపు

- గద్దర్ ఫిల్మ్ అవార్డుల (2025)దరఖాస్తుల సమర్పణ గడువును ఫిబ్రవరి 5వ తేదీ వరకు పొడిగించామన్న టీజీఎఫ్‌డీసీ
- ఫిబ్రవరి 5వ తేదీ సాయంత్రం 4 గంటలలోగా అప్లికేషన్లను తప్పనిసరిగా సబ్మిట్ చేయాల్సి ఉంటుందని వెల్లడి
- వరుసగా బ్యాంకు సెలవుల కారణంగా గడువు పొడిగింపు

2

# కేసీఆర్‌కు నోటీసులు...

## ●'సిట్'కు కొత్త అర్థం చెప్పిన హరీశ్ రావు

- -శ్రీఫోన్ ట్యాపింగ్ కేసులో ఏర్పాటైన సిట్ ఒక "సీఎం ఇన్‌స్ట్రక్షన్ టీమ్" అన్న హరీశ్
- -కేసీఆర్‌కు ఇచ్చిన నోటీసులు రాజకీయ కక్షసాధింపు చర్యలేనని ఆగ్రహం
- -పాలనలోని వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకే ఈ డ్రామా అంటూ విమర్శలు
- -చట్టబద్ధం కాకపోయినా కేసీఆర్ దర్యాప్తునకు సహకరిస్తున్నారని వెల్లడి



తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)పై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది 'సిట్' (SIT) కాదని, 'సీఎం ఇన్‌స్ట్రక్షన్ టీమ్' (CIT) అని ఆయన కొత్త అర్థం చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశాల నుంచి ఫోన్‌లో ఏది చెబితే, పోలీసులు ఇక్కడ అదే పాటిస్తున్నారని ఆరోపించారు. సిట్ స్వతంత్రంగా పనిచేయడం లేదని, -మిగతా2లో

# మొత్తం బడ్జెట్ ఎంత.. ఏ రంగానికి ఎంతెంత..?



- -2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.53.5 లక్షల కోట్ల బడ్జెట్
- -మూలధన వ్యయాన్ని రూ.12.2 లక్షల కోట్లకు పెంచిన కేంద్ర ప్రభుత్వం
- -బయోఫార్మా, ఎంఎస్ఎంఈ రంగాలకు చెరో రూ.10,000 కోట్ల నిధులు
- -వ్యక్తిగత అవసరాల దిగుమతులపై కస్టమ్స్ సుంకం 10 శాతానికి తగ్గింపు
- -ఏప్రిల్ 2026 నుంచి అమల్లోకి రానున్న కొత్త ఆదాయపు పన్ను చట్టం

## కేంద్ర బడ్జెట్‌పై విపక్షాల ఫైర్..

### వాస్తవాలను విస్మరించారన్న రాహుల్

- -నిరుద్యోగం, రైతుల కష్టాలను ప్రభుత్వం విస్మరించిందని రాహుల్ ఆరోపణ
- -స్టాక్ మార్కెట్ పతనానికి బడ్జెట్టే కారణమన్న అఖిలేశ్ యాదవ్
- -ఇది కేవలం 5 శాతం మంది ప్రజల కోసమేనని విమర్శ
- -మధ్యతరగతి, రైతులు, కార్మికులకు తీవ్ర నిరాశే మిగిలిందని వ్యాఖ్య




తెలంగాణ పత్రిక ప్రతినిధి:కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌పై విపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాయి. దేశం ఎదుర్కొంటున్న వాస్తవ ఆర్థిక, సామాజిక సవాళ్లను ప్రభుత్వం 2

## కేసీఆర్ ఏమైనా దైవ సంభూతుడా? మహాత్ముడా

తెలంగాణ పత్రిక ప్రతినిధి: కేసీఆర్‌ను సిట్ అధికారులు ఎందుకు పిలవకూడదు? తప్పు ఎవరు చేసినా చట్టం ముందు నిలబడి వాస్తవాలు చెప్పాల్సిందే.



– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## దేశాభివృద్ధిలో రాజీ లేని బడ్జెట్ ఎంపీ ఈటల రాజేందర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్.. దేశాభివృద్ధిలో రాజీ పడకుండా ఉందని బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ (జ్వశ్రీఖ ఘుయివఅఎవతీ) వ్యాఖ్యానించారు. రూ.53 లక్షల కోట్లకు పైగా అంచనాలతో బడ్జెట్ ఉందని పేర్కొన్నారు. దేశ ప్రజల హితమే ధ్యేయంగా బడ్జెట్ ఉందని చెప్పుకొచ్చారు. ఢిల్లీ వేదికగా



ఆదివారం ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. గత బడ్జెట్ కంటే ఎక్కువగా రూ.1.50 -మిగతా2లో

## ఎన్నికల కమిషన్‌కు బడ్జెట్‌లో భారీగా నిధుల పెంపు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ఆదివారంనాడు ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో ఎన్నికల కమిషన్ కు నిధుల కేటాయింపు 25.33 శాతం పెరిగింది. 2025-26లో రూ.304.98 కోట్లు 2లో




## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం

తెలంగాణ పత్రిక ప్రతినిధి: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ కాంగ్రెస్ నేతలకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని 7 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలి. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాల కోసం ప్రజలు



చెప్పులు అరిగేలా తిరిగారు. గత పాలకులు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదు.

## కేసీఆర్, కేటీఆర్ చేసిన పాపాలకు మూల్యం చెల్లించుకోవాలి



సిట్ విచారణ అంటే ఎందుకు అంత భయం?: మంత్రి అడ్లూరి లక్ష్మణ్.

తెలంగాణ పత్రిక ప్రతినిధి: రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయారు కాబట్టే సెంటిమెంట్ తో ప్రజలను రెచ్చగొడుతున్నారు. రాజకీయ కక్ష సాధించాలనే ఉద్దేశం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే ఈ రెండేళ్లు మీరు రోడ్డు మీద తిరిగేవాళ్లు కాదు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు చేసిన పాపాలకు మూల్యం చెల్లించుకోవాలి.

## గంజాయి స్మగ్లర్ల దాడిలో మృతిచెందిన కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా

- మొదటిపేజీ తరువాయి

నిజామాబాద్ జిల్లా మాధవనగర్ వద్ద జనవరి 23న వాహనాల తనిఖీ చేస్తుండగా గంజాయి స్మగ్లర్లు కారుతో సౌమ్యను ఢీకొట్టారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆమె, వారం రోజులుగా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి కన్నుమూశారు. ఆదివారం ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గాంధీ ఆసుపత్రికి వెళ్లి సౌమ్య భౌతికకాయానికి నివాళులర్పించారు. విధి నిర్వహణలో ఆమె చూపిన ధైర్యం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ఘటనకు కారణమైన వారిని కఠినంగా శిక్షిస్తామని, ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎక్సైజ్ సిబ్బంది భద్రత ప్రభుత్వ బాధ్యత అని, వారికి ఆయుధాలు అందించే ప్రతిపాదన పరిశీలనలో ఉందని తెలిపారు. సౌమ్య కుటుంబానికి ఒకరోజు జీతాన్ని విరాళంగా ఇవ్వాలని నిర్ణయించుకున్న ఎక్సైజ్ ఉద్యోగులను మంత్రి అభినందించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే పోలీసులను ఆదేశించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు: ముగిసిన కేసీఆర్ సిట్ విచారణ

-మొదటిపేజీ తరువాయి

ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన నిందితులు ఇచ్చిన సమాచారం, వాంగ్మూలాల ఆధారంగా సిట్ అధికారులు కేసీఆర్‌పై ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. మొత్తం విచారణ ప్రక్రియను సిట్ అధికారులు ఆడియో, వీడియో రికార్డింగ్ చేశారు. విచారణ పూర్తయిన తర్వాత సిట్ బృందం కేసీఆర్ నివాసం నుంచి వెనుదిరిగింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలు, వ్యాపారులు, ప్రముఖుల ఫోన్లను ట్యాప్ చేశారన్న ఆరోపణలపై ఈ కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే పలువురిని సిట్ విచారించింది. నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ల ఆధారంగానే మాజీ సీఎం కేసీఆర్‌ను సిట్ అధికారులు విచారించినట్టు తెలుస్తోంది.

## ఎన్నికల కమిషన్‌కు బడ్జెట్‌లో భారీగా నిధుల పెంపు

- మొదటిపేజీ తరువాయి

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ఆదివారంనాడు ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో ఎన్నికల కమిషన్ కు నిధుల కేటాయింపు 25.33 శాతం పెరిగింది. 2025-26లో రూ.304.98 కోట్లు బడ్జెట్‌లో కేటాయించగా, 2026-27 బడ్జెట్‌లో ఈ మొత్తాన్ని రూ.382.22 కోట్లకు పెంచారు. ఎన్నికల సంఘానికి కేటాయించిన నిధుల్లో రూ.367.69 కోట్లు ఎన్నికల సంబంధిత వ్యయం కాగా, తక్కిన మొత్తాన్ని పరిపాలన, నిర్వహణా ఖర్చులకు వెచ్చిస్తారు. రాబోయే రెండేళ్లలో పలు రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుతం రెండో విడత ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ ప్రక్రియలో అధికార బీజేపీతో ఎన్నికల సంఘం కుమ్మక్కై పెద్దఎత్తున ఓటర్లను తొలగిస్తున్నారంటూ విపక్షాలు ఆరోపణలు గుప్పిస్తున్న నేపథ్యంలో ఈసీకి బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు 25 శాతం పెరగడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఏడాది తమిళనాడు, పశ్చిమబెంగాల్, అస్సాం, కేరళ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండగా, 2027లో ఉత్తరప్రదేశ్, పంజాబ్‌లో ఎన్నికలు ఉంటాయి. న్నికల కమిషన్‌కు కేంద్రం కేటాయించిన నిధులను సాంకేతికత, ఎన్నికల నిర్వహణ, ఓటర్ల అవగాహన తదితర కార్యక్రమాల కోసం వినియోగిస్తారు. ఈవీఎంలు, వీవీపాట్ యంత్రాల ఆధునీకరణ, పోలింగ్ కేంద్రాల భద్రతకు కూడా ఈ నిధులు వెచ్చిస్తారు.

# గద్దర్ అవార్డుల దరఖాస్తులకు గడువు పొడిగింపు

- మొదటిపేజీ తరువాయి

తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డుల (2025) దరఖాస్తుల సమర్పణ గడువును ఫిబ్రవరి 5వ తేదీ వరకు పొడిగించినట్లు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎఫ్‌డీసీ) తెలిపింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న గద్దర్ ఫిల్మ్ అవార్డుల కార్యక్రమాన్ని ఈసారి మరింత ముందుగానే నిర్వహించేందుకు ఎఫీసీ ఏర్పాట్లు చేస్తోంది. గత ఏడాది ప్రారంభమైన ఈ అవార్డుల నిర్వహణపై ప్రభుత్వం జనవరిలోనే కసరత్తు మొదలు పెట్టింది. గద్దర్ అవార్డులకు సంబంధించిన విధివిధానాలను ఖరారు చేసిన ప్రభుత్వం, ఈ సారి ప్రముఖ కవి సి. నారాయణరెడ్డి పేరుతో కూడా ప్రత్యేక అవార్డును అందించనుంది. ఈ నేపథ్యంలో గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్‌కు సంబంధించిన అప్లికేషన్లు జనవరి 31 వరకు అందుబాటులో ఉంచనున్నట్లు, ఫిబ్రవరి 3లోగా వాటిని సబ్మిట్ చేయాలని తొలుత ప్రకటించింది. అయితే వరుసగా బ్యాంక్ సెలవులు రావడంతో గడువును ఫిబ్రవరి 5వ తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు అప్లికేషన్లు అందజేయనున్నట్లు తెలిపింది. అలాగే అదే రోజు సాయంత్రం 4 గంటలలోగా అప్లికేషన్లను తప్పనిసరిగా సబ్మిట్ చేయాల్సి ఉంటుందని తెలిపింది. ఈ అవకాశాన్ని సినిమా రంగానికి చెందిన వారు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సూచించింది.

# కక్షసాధింపు ఆలోచనే లేదు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..

- మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు.. కేసీఆర్ పై కక్షపూరిత చర్యగా బీఆర్ఎస్ శ్రేణులు అభివర్ణిస్తున్నాయి. బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. 'ప్రభుత్వానికి ఎవరి మీద కక్షసాధింపు ఆలోచన లేదు, ఎవరైనా కక్షసాధింపు అనుకుంటే వారి అభిప్రాయం మాత్రమే. ప్రజాస్వామ్యబద్ధంగా పాలన చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. విచారణ ప్రక్రియపై నేను కామెంట్ చేయను.. కామెంట్ చేస్తే ఎంక్వైరీపై ప్రభావం పడుతుంది. విచారణ పూర్తయ్యాక.. ఫోన్ ట్యాపింగ్ ఎందుకు చేశారు? ఎవరి కోసం చేశారో తెలుస్తుంది. ఉగ్రవాద నిర్మూలన కోసం చేయాల్సిన ఫోన్ ట్యాపింగ్ కొందరు వ్యక్తులపై చేశారు. కొందరు వ్యక్తులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా విచారణ జరుగుతోంది' అని అన్నారు.

### బడ్జెట్‌లో అన్యాయం జరిగింది..

కేంద్ర బడ్జెట్‌పై భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ..'ఫార్మా రంగానికి హైదరాబాద్ ప్రసిద్ధి. కానీ, బయోఫార్మాలో తెలంగాణకు అవకాశం ఇవ్వలేదు. కేంద్ర బడ్జెట్‌లో ఫార్మా హబ్, క్రీడా శాఖల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని పార్టీలకు అతీతంగా ఎంపీలు పార్లమెంట్‌లో ప్రశ్నించాలని కోరుతున్నా' అని భట్టి విక్రమార్క అన్నారు.

# కేసీఆర్‌కు నోటీసులు 'సిట్'కు కొత్త అర్థం చెప్పిన హరీశ్ రావు

- మొదటిపేజీ తరువాయి

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో పరాకాష్ఠ అని హరీశ్ రావు అభివర్ణించారు. ఈ నోటీసుల వెనుక చట్టం లేదని, కేవలం సీఎం రేవంత్ రెడ్డి అహంకారం, రాజకీయ ప్రతీకారం మాత్రమే ఉన్నాయని ధ్వజమెత్తారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన నేతకు కనీస మర్యాద ఇవ్వకుండా, ఆయన నివాసం ఎక్కడ ఉందో రాష్ట్రమంతటికీ తెలిసినా, నందినగర్‌లోని ఇంటి గోడకు నోటీసులు అంటించడం కాంగ్రెస్ ప్రభుత్వ చౌకబారు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. పాలన చేతకాక, ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, ప్రజా సమస్యలకు సమాధానం చెప్పలేక ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకే ఈ సిట్ డ్రామా ఆడుతున్నారని హరీశ్ రావు ఆరోపించారు. వరుస కుంభకోణాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు, మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఈ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. చరిత్రను సృష్టించిన వ్యక్తి కేసీఆర్ అయితే, ఆ చరిత్రను మలినం చేయాలని చూస్తున్న చరిత్రహీనుడు రేవంత్ రెడ్డి అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన నోటీసులు చట్టబద్ధం కానప్పటికీ, అనుసరించిన విధానం రాజ్యాంగ విరుద్ధమైనప్పటికీ.. కేసీఆర్ ఒక బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నేతగా, భారత పౌరుడిగా దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తున్నారని హరీశ్ రావు స్పష్టం చేశారు. అయినప్పటికీ పోలీసులు అతిగా ప్రవర్తిస్తున్నారని, గజ్వేల్ నుంచి హైదరాబాద్ వరకు వేలాది మందిని మోహరించి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వారిని ఇబ్బందులకు గురిచేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రైతుల కష్టాలు, యువత ఉద్యోగాలు, పింఛన్ల పెంపు వంటి అంశాలను గాలికొదిలి, ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిగా పెట్టుకుందని విమర్శించారు.

# దేశాభివృద్ధిలో రాజీ లేని బడ్జెట్: ఎంపీ ఈటల రాజేందర్

- మొదటిపేజీ తరువాయి

యువతను ప్రోత్సహించేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుందని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌కి కేంద్రం రూ.12 లక్షల కోట్ల నిధులు కేటాయించిందని వివరించారు. ప్రతి జిల్లాకు ట్రామా సెంటర్ ఏర్పాటు కానుందన్నారు. కేన్సర్‌తో సహా 17 రకాల మందుల ధరలు తగ్గనున్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల వారీగా.. బడ్జెట్‌లో పెద్దపీట వేశారని చెప్పుకొచ్చారు. దిగుమతులు తగ్గించుకునేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. మొత్తంగా బడ్జెట్‌లో పేదలు, యువత, విద్యార్థులకు పెద్దపీట వేశారని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

### ఫోన్ ట్యాపింగ్ కేసు పై ఈటల కీలక వ్యాఖ్యలు..

ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ సిట్ విచారణపై స్పందించారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఇప్పటికే రుజువైందని తెలిపారు. సిట్‌కి లోబడి విచారణ ఉంటుందని ఎంపీ ఈటల రాజేందర్ వెల్లడించారు.ు అన్యాయం జరిగింది. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు భారీ కేటాయింపులు ఉంటాయని ఎంతో ఆశించాం, సీఎం, నేను ప్రధానికి అనేక విజ్ఞప్తులు ఇచ్చాం. అవన్నీ పట్టించుకోలేదు, తెలంగాణ ఏం తప్పు చేసిందని బడ్జెట్ లో అన్యాయం చేశారు? టూరిజం ప్యాకేజీలో తెలంగాణను పెట్టకపోవడం బాధాకరం. సెమీ కండక్టర్ రంగంలో తెలంగాణకు మొండిచేయి చూపారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమాన్ని కేంద్రం విస్మరించింది. ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచారు.

# మొత్తం బడ్జెట్ ఎంత.. ఏ రంగానికి ఎంతెంత

- మొదటిపేజీ తరువాయి

కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఆదివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. యువశక్తిని చోదకశక్తిగా చేసుకుని, పేదలు, అణగారిన వర్గాల ప్రగతి లక్ష్యంగా ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లు ఆమె తెలిపారు. మొత్తం రూ.53.5 లక్షల కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన ఈ బడ్జెట్‌లో స్థిరమైన ఆర్థిక వృద్ధి, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్' దార్శనికతతో అందరికీ సమాన అవకాశాలు కల్పించడం అనే మూడు ప్రధాన కర్తవ్యాలకు ప్రాధాన్యత ఇచ్చారు.

### ప్రధాన కేటాయింపులు, ఆర్థిక అంచనాలు

2026-27 ఆర్థిక సంవత్సరంలో మొత్తం వ్యయం రూ.53.5 లక్షల కోట్లుగా అంచనా వేయగా, మొత్తం రాబడులు (అప్పులు మినహా) రూ.36.5 లక్షల కోట్లుగా ఉంటాయని బడ్జెట్‌లో పేర్కొన్నారు. కేంద్ర నికర పన్ను రాబడులు రూ.28.7 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ద్రవ్యలోటును జీడీపీలో 4.3 శాతానికి పరిమితం చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. 2025-26 సవరించిన అంచనాల్లో ద్రవ్యలోటు 4.4 శాతంగా ఉంది. స్థూల మార్కెట్ రుణాలు రూ.17.2 లక్షల కోట్లుగా ఉంటాయని తెలిపారు.

### మౌలిక సదుపాయాలకు భారీ కేటాయింపులు

దేశంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో పెద్ద పీట వేసింది. ప్రభుత్వ మూలధన వ్యయాన్ని (పబ్లిక్ క్యాపెక్స్) గత ఏడాది రూ.11.2 లక్షల కోట్ల నుంచి ఈసారి రూ.12.2 లక్షల కోట్లకు పెంచుతున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ భారీ నిధులతో దేశవ్యాప్తంగా పలు కీలక ప్రాజెక్టులకు ఊతం లభించనుంది. ఇందులో భాగంగా పర్యావరణ అనుకూల ప్రయాణ వ్యవస్థలను ప్రోత్సహించేందుకు ఏడు హై-స్పీడ్ రైల్ కారిడార్లను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. వీటిలో ముంబై-పుణె, పుణె-హైదరాబాద్, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, చెన్నై-బెంగళూరు కారిడార్లు ఉన్నాయి. దీంతో పాటు తూర్పున డంకుని నుంచి పశ్చిమాన సూరత్ వరకు కొత్త ప్రత్యేక సరుకు రవాణా కారిడార్లను ఏర్పాటు చేయనున్నారు. రాబోయే ఐదేళ్లలో 20 కొత్త జాతీయ జలమార్గాలను అందుబాటులోకి తీసుకురానున్నారు.

### రంగాల వారీగా నిధుల కేటాయింపు

ఈ బడ్జెట్‌లో పలు కీలక రంగాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించారు. బయోఫార్మా రంగంలో భారత్‌ను గ్లోబల్ హబ్‌గా మార్చే లక్ష్యంతో 'బయోఫార్మా శక్తి' పథకాన్ని ప్రకటించారు. దీనికోసం రాబోయే ఐదేళ్లలో రూ.10,000 కోట్లు కేటాయించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి రూ.10,000 కోట్లతో 'ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్'ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ తయారీ పథకం కోసం కేటాయింపులను రూ.40,000 కోట్లకు పెంచారు. కంటైనర్ల తయారీ పరిశ్రమను ప్రోత్సహించేందుకు ఐదేళ్ల కాలానికి రూ.10,000 కోట్లు కేటాయించారు. కార్బన్ క్యాప్చర్, యుటిలైజేషన్ అండ్ స్టోరేజ్ (సీసీయూఎస్) టెక్నాలజీల కోసం రాబోయే ఐదేళ్లలో రూ.20,000 కోట్లు కేటాయించారు.

పట్టణాభివృద్ధి: నగర ఆర్థిక ప్రాంతాల (సిటీ ఎకనామిక్ రీజియన్స్) అభివృద్ధి కోసం ఒక్కో ప్రాంతానికి ఐదేళ్లలో రూ.5,000 కోట్లు కేటాయించనున్నారు.

### పన్నులు, ఇతర ప్రతిపాదనలు

పన్ను చెల్లింపుదారులకు సౌలభ్యం కల్పించేందుకు పలు సంస్కరణలు ప్రతిపాదించారు. ఏప్రిల్ 2026 నుంచి 'కొత్త ఆదాయపు పన్ను చట్టం, 2025' అమల్లోకి రానుంది. విదేశీ పర్యటన ప్యాకేజీల పై టీసీఎస్ రేటును 2శాతానికి తగ్గించారు. క్యాన్సర్ చికిత్సకు ఉపయోగించే 17 రకాల మందుల పై బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని మినహాయించారు. మరోవైపు, ఫ్యూచర్స్ ట్రేడింగ్‌పై సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ (ఎస్టీటీ)ని 0.02% నుంచి 0.05%కి పెంచారు. మొత్తం మీద ఈ బడ్జెట్, దీర్ఘకాలిక వృద్ధి, ఉపాధి కల్పన లక్ష్యంగా మౌలిక వసతులు, తయారీ రంగాలపై దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది.

## కేంద్ర బడ్జెట్ పై విపక్షాల ఫైర్.. వాస్తవాలను విస్మరించారన్న రాహుల్

- మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీ స్పందించారు. "ఉద్యోగాలు లేని యువత, పడిపోతున్న తయారీ రంగం, దేశం నుంచి తరలిపోతున్న పెట్టుబడులు, కుప్పకూలుతున్న కుటుంబ పొదుపు, రైతుల కష్టాలు, పొంచివున్న ప్రపంచ ఆర్థిక సంక్షోభాలు... వీటన్నింటినీ బడ్జెట్ పట్టించుకోలేదు. దిద్దుబాటు చర్యలకు నిరాకరిస్తున్న ఈ బడ్జెట్, భారతదేశ వాస్తవ సంక్షోభాల పట్ల గుడ్డిగా వ్యవహరిస్తోంది" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. రాహుల్‌తో పాటు ఇతర విపక్ష నేతలు కూడా బడ్జెట్ పై పెదవివిరిచారు. వృద్ధిని పునరుద్ధరించడానికి, ఉపాధి కల్పించడానికి ఇందులో సరైన సంస్కరణలు లేవని విమర్శించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ మరో అడుగు ముందుకేసి, స్టాక్ మార్కెట్ పతనానికి బడ్జెట్టే కారణమని ఆరోపించారు. "బీజేపీ బడ్జెట్ ఫలితం ఇదిగో షేర్ మార్కెట్ భారీగా కుప్పకూలింది. ఆదివారం మార్కెట్ తెరుస్తారా లేదా అన్నది ప్రశ్న కాదు, అది ఇంకా ఎంత పడిపోతుందన్నదే అసలు ప్రశ్న అని మేము ముందే చెప్పాం" అని ఆయన అన్నారు. ఈ బడ్జెట్ కేవలం 5 శాతం మంది ప్రజల కోసమేనని, కమీషన్లు దక్కించుకోవడానికి, బీజేపీ సొంత వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చడానికే దీన్ని రూపొందించారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. "ఇది బీజేపీ తరహా అవినీతికి కంటికి కనిపించని లెక్కల చిట్టా" అని అఖిలేష్ అభివర్ణించారు. అనియంత్రితంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం సమయంలో పన్ను ఉపశమనం కల్పించకపోవడం 'పన్ను దోపిడీ' కిందకే వస్తుందని ఆయన విమర్శించారు. సంపన్నులకు వ్యాపారం, ప్రయాణాల కోసం పదుల రకాల మినహాయింపులు ఇచ్చి, నిరుద్యోగులకు మాత్రం 'ఆశల ఖాళీ పళ్లెం' చూపించారని ఎద్దేవా చేశారు. ఈ బడ్జెట్ వల్ల మధ్యతరగతి ప్రజలు పూర్తిగా మోసపోయినట్లు భావిస్తు న్నారని, పేదలు మరింతగా కుంగిపోతున్నారని అన్నారు. రైతులు, కార్మికులు, చిరు వ్యాపారులు టెలిస్కోప్‌తో వెతికినా తమ కోసం ఇందులో ఏమీ కనిపించలేదని, ఇది తీవ్ర నిరాశాజనకమైన, దారుణమైన బడ్జెట్ అని అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. బడ్జెట్‌పై ఎశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇది విజన్, మిషన్, దిశానిర్దేశం లేని బడ్జెట్ అని, పూర్తిగా అబద్ధాలతో నిండి ఉందని ఆమె అభివర్ణించారు. ఢిల్లీ పర్యటనకు బయలుదేరే ముందు కోల్‌కతా విమానాశ్రయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ బడ్జెట్ ద్వారా కేంద్రం దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తోందని ఆరోపించారు."ఈ బడ్జెట్‌కు ఎలాంటి లక్ష్యం లేదు. ఇది పూర్తిగా పేదలు, మహిళలు, రైతులు, యువత, సామాన్యుల తో పాటు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు వ్యతిరేకమైనది. విద్యా రంగానికి కేటాయింపులు లేవు. విద్యా సబ్సిడీ, సామాజిక భద్రతా సబ్సిడీ,ఎరువుల సబ్సిడీలను తగ్గించారు. ఇది పూర్తిగా అబద్ధాల కుప్ప" అని మమత తీవ్రంగా విమర్శించారు. పశ్చిమ బెంగాల్‌కు కేంద్రం ఒక్క పైసా కూడా కేటాయించలేదని ఆమె ఆరోపించారు. "మా రాష్ట్రానికి నిధులు ఇవ్వలేదు. జీఎస్టీ రూపంలో మా డబ్బును వారే తీసుకెళ్లి, తిరిగి మేమే ఇస్తున్నట్టు గొప్పలు చెబుతున్నారు. ప్రభుత్వాన్ని నడిపే నైతిక హక్కు వారికి లేదు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మున్సిపల్ పీఠం పై కాంగ్రెస్ జెండా ఎగరాలి : మంత్రి కొండా సురేఖ

- ప్రభుత్వ పథకాలే అస్త్రాలుగా ప్రజల్లోకి వెళ్లండి
- ఐక్యతతోనే విజయం సాధ్యం.. ఏదులాపురం సన్నాహక సభలో పిలుపు

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో





ఏదులాపురం : మున్సిపల్ ఎన్నికల సమరంలో కాంగ్రెస్ శ్రేణులు సైనికుల్లా కదలాలని, సంక్షేమ పథకాలను ఆయుధాలుగా చేసుకుని ప్రతి ఇంటి గడపను తట్టాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సత్య నారాయణపురం టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణ కుమారి అధ్యక్షతన జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగించారు. మున్సిపల్ ఎన్నికల క్షేత్రంలో పార్టీ జెండా రెపరెపలాడడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఐక్యమత్యమే మహాబలం అధికారంలో ఉన్నప్పుడు పదవుల కోసం పోటీ ఉండటం సహజమని, అయితే పార్టీ ప్రయోజనాల దృష్ట్యా ఐక్యంగా ముందుకు సాగాలని మంత్రి సూచించారు. మున్సిపాలిటీలోని 32 వార్డులకు గాను కాంగ్రెస్ నుంచి పెద్ద సంఖ్యలో అభ్యర్థులు బరిలో నిలవడంపై ఆమె స్పందిస్తూ, మనలో మనమే కొట్లాడుకుంటే మూడో వ్యక్తి గెలిచే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. నేతలు చొరవ తీసుకుని అభ్యర్థుల ందరినీ ఏకతాటిపైకి తేవడం అభినందనీయమని పేర్కొన్న మంత్రి, వార్డుకు ఒక్కరే అభ్యర్థి ఉండేలా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో సంక్షేమ విజయాలు మున్ని పాలిటీలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనులతో రూపొంది ంచిన కరపత్రాన్ని మంత్రి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పెంపు వంటి పథకాలు ప్రతి కుటుంబానికి కొండంత భరోసా ఇచ్చాయని ఆమె గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సారథ్యంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ఇదే ఊపుతో మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుని ఆయనకు కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

**ప్రచార హోరుకు సర్వం సిద్ధం**

సోమవారం ఉదయం నాటికి అభ్యర్థులందరికీ బి-ఫామ్‌లు అందజేస్తామని, అప్పటి నుంచే ముమ్మర ప్రచారం మొదలుపెట్టాలని మంత్రి సూచించారు. వార్డుల్లో ఘన విజయం సాధిస్తేనే మున్సిపల్ ఛైర్మన్ పీఠం దక్కుతుందని, ఐక్యతతోనే అది సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నగర అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, తుంబూరు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ నినాదాలతో దద్దరిల్లిన గద్వాల్

- బైక్ ర్యాలీతో గులాబీమాయమైన గద్వాల్ మున్సిపాలిటీ...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)01/02/26





తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై సీట్ విచారణకు వ్యతిరేకంగా భారీ బైక్ ర్యాలీ తో నిరసన తెలిపిన స్పోర్ట్స్ అథారిటీ మాజీ ఛైర్మన్ డా.ఆంజనేయులు గౌడ్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు మాజీ మున్సిపల్ ఛైర్మన్ బిఎస్.కేశవ్ ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాజకీయ వేధింపులకు మరియు సిట్ విచారణకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు బాసు హనుమంతు నాయుడ గారి ఆధ్వర్యంలో ధరూర్ మెట్ట నుంచి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి,భారీ బైక్ ర్యాలీతో నిరసన తెలిపి,సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు....

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..**

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, తన పరిపాలనా వైఫల్యాలను దాచిపెట్టేందుకు కేసీఆర్‌పై తప్పుడు కేసులు పెడుతూ..నోటీసులు జారీ చేస్తూ రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతోందని తీవ్రంగా విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిపై ఇలాంటి కక్షపూరిత రాజకీయాలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించిన అభివృద్ధి, సంక్షేమ ఫలితాలను చూసి ఓర్వలేకే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధమైన చర్యలకు దిగుతోందని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ బిడ్డలంతా కేసీఆర్‌కు అండగా నిలుస్తారని,ఇలాంటి రాజకీయ వేధింపులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కేసీఆర్ ఒంటరి వారు కాదు. తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు. కాంగ్రెస్ ప్రభుత్వ కక్ష రాజకీయాలకు రేపు జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు... గద్వాల్ల మున్సిపల్ గడ్డపై బీఆర్ఎస్ జండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి, కోటేష్, జనార్ధన్ రెడ్డి,ఆతుకూరి రెహమాన్,శ్రీనివాస్ రెడ్డి, అంగడి బసవరాజ్, బీచుపల్లి, సురేష్, నరసింహులు, మోనేష్, శేఖర్, హరి, కరుణాకర్, రాజేష్, శ్రీనివాసులు, మహేందర్, రాము మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కనుల పండువగా 'కళ్యాణ' మహోత్సవం!

- స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



కూసుమంచిలో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత కూసుమంచి : మండల కేంద్రంలో ఆధ్యాత్మిక పరవశం వెల్లివిరిసింది. శ్రీ స్వామివార్ల తిరుకళ్యాణ మహోత్సవం భక్తుల జయజయధ్వానాల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.

**పట్టువస్త్రాల సమర్పణ**

ఈ వేడుకకు కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు, గ్రామ పెద్దలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. స్వామివార్ల కళ్యాణ ఘట్టం సందర్భంగా ఆయన పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

**లోక కళ్యాణమే లక్ష్యం**

పూజల అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. "స్వామివారి కృపతో కూసుమంచి నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు నిండాలని" ఆకాంక్షించారు. శాంతి, సమృద్ధి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి తాత్కాలిక వాయిదా

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 01 ఫిబ్రవరి




మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యే వరకు కలెక్టరేట్ కార్యాలయం తో పాటు మున్సిపల్ ఎన్నికలు జరుగు మున్సిపాలిటీ ఏరియాలలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి తాత్కాలిక వాయిదా. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, ఎన్నికలు పూర్తయ్యే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ కార్యాలయంతో పాటు, ఎన్నికలు జరుగు మున్సిపాలిటీ ఏరియాలలో తాత్కాలికంగా వాయిదా చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.జిల్లా యంత్రాంగం మొత్తం పురపాలక ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున ప్రతి సోమవారం కలెక్టరేట్ కార్యాలయంతో పాటు ఎన్నికల జరుగు మున్సిపాలిటీ ఏరియాలలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ కార్యాలయంతో పాటు, మున్సిపాలిటీ ఏరియాలలో కూడా యధావిధిగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతానికి మండలాలలో ప్రజావాణి యధావిధిగా కొనసాగుతుందని ప్రజల వినియోగించుకోవాలని వెల్లడించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి యంత్రాంగానికి సహకరించాలని ఆయన సూచించారు.

## 31వ వార్డు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా గడప గడప ప్రచారంలో ఎర్నేని కుసుమ బాబు.



కోదాడ : ఫిబ్రవరి 01(తెలంగాణ పత్రిక)

31వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎర్నేని కుసుమ బాబు ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. వార్డు లో గడప గడప కు వెళ్లి ఓటర్లకు తమ ఓటు వేయాలని అభ్యర్థించారు.ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్‌ల సహకారంతో వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అన్నారు.వార్డు లో ఏ సమస్య ఉన్నా తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. వార్డు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామన్నారు. వార్డు లో తమ ప్రతి ఒక్కరు ఓటు వేసి అశ్వీర దించాలన్నారు. రాజకీయాల్లో పూర్తి అనుభవం ఉన్న వ్యక్తులమని , ప్రజా సేవా కోసమే పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్. ధన మూర్తి, తదితరులు మహిళలు నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మజ్జిగ మల్లన్న కళ్యాణ మహోత్సవం జాతరకు పోటెత్తిన భక్తులు





నిర్మల్ రూరల్ మండల్ ఫిబ్రవరి 1 తెలంగాణ పత్రిక

నిర్మల్ జిల్లా రూరల్ మండల్ లోని ముజ్జిగ గ్రామంలో అంగరంగ వైభవంగా ముజ్జిగ మల్లన్న కళ్యాణ మహోత్సవం శనివారం రాత్రి జరపడం జరిగింది మజ్జిగ మల్లన్న ప్రత్యేకతలు జాతర వస్తున్న సమయం కంటే రెండు నెలల ముందే మహారాష్ట్రలోని పఠాన్ బోరి గ్రామంలో గంగ నదిలో మల్లన్న విగ్రహ స్థానం చేసి ఆ విగ్రహాన్ని పల్లకిలో పెట్టి 200 గ్రామాలకు పల్లకి ఊరేగింపు చేస్తారు చేసిన అనంతరం జనవరి 31 వ తారీకు ముజ్జిగి గ్రామం లోకి చేరుకుంటుంది అదే రోజు మల్లన్న యొక్క కళ్యాణం గుడి పూజారులు జరుపుతారు ఈ జాతర ఐదు రోజులు అంటే రెండవ రోజు చలికుండా మూడవరోజు రథం మరియు నాలుగవ రోజు నాగవెల్లి చివరి రోజు అగ్నిగుండం జరుగుతుంది ఈ జాతరకు వివిధ గ్రామాలతో పాటుగా ఇతర రాష్ట్రాల్లో నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున వస్తారు అని గుడి పూజారు చెప్పడం జరిగింది ఈ జాతరకు పెద్ద ఎత్తున భక్తులు రావడంతో పోలీస్ సిబ్బంది పకడ్బందీగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా నిర్మల్ రూరల్ ఎస్సై చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ జాతర మొత్తం ప్రధాన పూజారులైన భోజ మల్లయ్య మరి వీడీసీల నేతృత్వంలో ముజ్జిగి గ్రామ సర్పంచులైన శ్రీనివాస్ యాదవ్, ఉప సర్పంచ్ సాయన్న వారి సహకారంతో జరుగుతున్నాయి.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు.

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) ఐటిడిఎ ఫిబ్రవరి 01 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ములుగు కలెక్టరేట్‌లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసేంత వరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని కలెక్టర్ వెల్లడించారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



భిక్కనూరు ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు పట్టణ కేంద్రంలో బి,ఆర్,ఎస్ పార్టీ నాయకులు ఆందోళన చేపట్టారు,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై సిట్ విచారణను నిరసిస్తూ చౌరస్తాలో ఆందోళన చేపట్టారు,ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు,రాజకీయ కక్షతో సిట్ విచారణల పేరుతో మాజీ సీఎం కెసిఆర్ ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆందోళన చెందారు, ప్రభుత్వం వెంటనే సిట్ విచారణ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఈ క్రమంలో మండల బి,ఆర్,ఎస్ పార్టీ నాయకులు అందే మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తునికి వేణు, బోండ్ల రామచంద్రం,సరస్వతి ప్రభాకర్,బోడ నరేష్ ,బోండ్ల సునీల్, మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలు బత్తుల' ఫ్యామిలీకి కేవలం జెండాలు మోయడానికేనా?..వినోద్ కుమార్

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 1:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ రాజకీయాల్లో ఇప్పుడు ఒకటే చర్చ నాడు బ్రదర్స్ నేడు ఫ్యామిలీ ఎన్నికల ముందు వరకు కార్యకర్తలను 'తమ్ముళ్లు నా ప్రాణం అని పిలిచిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, అధికారం చేతికి వచ్చాక అసలు రంగు బయటపెట్టారని నియోజకవర్గంలో గుసగుసలు వినిపిస్తున్నాయి అని అన్నారు. పార్టీ కోసం రక్తం ధారపోసిన కార్యకర్తలను పక్కనబెట్టి, కేవలం తన కుటుంబ సభ్యులకే రాజకీయ పీఠాలు వేయాలనే ఆయన ధోరణిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది అని అన్నారు. రాజకీయం అంటే ప్రజాసేవ అని నమ్మే రోజులు పోయాయి. బత్తుల లక్ష్మారెడ్డి కి రాజకీయం అంటే ఇంట్లో భార్యకు ఒక పదవి, కొడుకుకు ఒక సీటు, బంధువులకు కాంట్రాక్టులు. ఇలా మొత్తం ఫ్యామిలీకి పదవులే లక్ష్యంగా పెట్టుకోవడం ఏ రకమైన ప్రజాస్వామ్యం అవుతుందని అన్నారు. మిర్యాలగూడలో సమర్థులైన నాయకుడు లేరా అని ఎద్దేవ చేశారు. కష్టపడ్డ కార్యకర్తలకు మొండి చేయి చుపి ఫ్యామిలీకి 'రెడ్ కార్పెట్' పరిచారు.ఎమ్మెల్యే గెలవడానికి రాత్రింబవళ్లు కష్టపడింది కార్యకర్తలు. ప్రత్యర్థుల నుంచి దెబ్బలు తిన్నది, కేసులు ఎదుర్కొన్నది కార్యకర్తలు. కానీ, తీరా అధికారం అనుభవించే సమయం వచ్చేసరికి కార్యకర్తలు కేవలం జెండాలు మోయడానికి పరిమితం అవడం దుర్మార్గం అని అన్నారు.

# సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల సందర్భంలో ఒక టవ వార్డుడు సంబంధించిన బిక్షపతి ,బిజెపి నుండి కాంగ్రెస్ లో చేరడం జరిగినది





సంగారెడ్డి ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక) న్యూస్

వార్డ్ నెంబర్ 1 సంగారెడ్డి నుండి తెగును. బిక్షపతి బీజేపీ పార్టీని వీడి టీజీ ఐఐసి చైర్ పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి మరియు జగ్గారెడ్డి గారి ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది, నిర్మల జగ్గారెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పథకాలు నచ్చి, సంగారెడ్డి అభివృద్ధికై తూర్పు జగ్గారెడ్డి గారు మరియు నిర్మల జగ్గారెడ్డి గారు చేస్తున్న అభివృద్ధి కి నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, రాబోవు రోజులలో కాంగ్రెస్ పార్టీ కి తప్ప మరే పార్టీకి భవిషత్తు లేదని తెలిసి కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు తోపాజి అనంతకిషన్ గారు, బొంగుల రవి గారు, కిరణ్ గారు, నాయకులు కసిని విక్రాంత్, కౌన్సిలర్ అభ్యర్థి కే. కృష్ణ, అమీర్, తోఫిక్, యాదుల్, విజయ్ మరియు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలను తప్పుదారి పట్టించటానికి సిట్ పేరుతో కేసీఆర్‌ను వేధిస్తున్నారు

- మాజీ డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి
- మెదక్ ఎన్నికల ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 01 ఫిబ్రవరి





కేసీఆర్‌కు సిట్ నోటీస్ ఇవ్వడం అప్రజాస్వామికం సిట్ పేరుతో కేసీఆర్‌ను వేధిస్తున్నారు అని రాష్ట్రంలో ఆరాచక పాలక సాగిస్తున్న కాంగ్రెస్ అంతమవుతుంధి అని మాజీ డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి, మెదక్ ఎన్నికల ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ అన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షను తుంగలో తొక్కి ప్రశ్నించిన వారి పై కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెడుతూ ఆరాచక పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్ గారి పై రేవంత్ సర్కార్ అక్రమంగా పెడుతున్న కేసులను నిరసిస్తూ ఆదివారం మెదక్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నుండి బీఆర్ఎస్ శ్రేణులతో కలసి నల్ల జెండాలు కండువాలు ధరించి బైక్ నిర్వహించి రాందాస్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిట్ పేరుతో ఉద్యమ నాయకుడు,మాజీ సీఎం కేసీఆర్‌ను వేధిస్తున్నారని అన్నారు. కేసీఆర్‌కు సిట్ నోటీసులను ఖండించారు. సిట్ విచారణ పేరుతో ఉద్యమ నాయకుడిని వేధించడాన్ని వారు తప్పుబట్టారు. కాంగ్రెస్, రేవంత్ సర్కార్ వేధింపులను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మెదక్ లో బీఆర్ఎస్ శ్రేణులు శాంతియుత ఆందోళనలు చేపట్టామని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్‌కు సిట్ నోటీస్ జారీ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తీవ్రంగా విమర్శించారు. ప్రజలిచ్చిన ప్రజాస్వామ్య మాండేట్‌ను గౌరవించకుండా, ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుని దర్యాప్తుల పేరుతో వేధింపులకు పాల్పడటం సరికాదని అన్నారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విచారణ జరగాలని, రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా సిట్ వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకే ఇలాంటి చర్యలు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ఏ హామీని సక్రమంగా అమలు చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టించటానికి ఫోన్ టాపింక్ పేరుతో తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్‌పై కక్షకట్టి వేధింపులకు పాల్పడుతుందన్నారు. రాష్ట్రంలో రైతులకు సక్రమంగా యూరియా అందించలేని చేతగాని ప్రభుత్వముందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం పోయి, రాక్షస రాజ్యం వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి, ప్రజల కష్టాలను తీర్చిన వ్యక్తి గొప్ప వ్యక్తి కేసీఆర్ అన్నారు. 10 సంవత్సరాలు కెసిఆర్ గారు తెలంగాణను అభివృద్ధి పథకంలో నడిపించారన్నారు. ఆసరా పింఛన్లు ,కల్యాణ లక్ష్మి షాది ముబారక్, రైతుబంధు కాళేశ్వరం ద్వారా పంటకు నీళ్లు అందించిన గొప్ప వ్యక్తి కెసిఆర్ పై కక్ష సాధింపులు భాగంగా రేవంత్ రెడ్డి అవమానించారని ఆరోపించారు. ఏ తప్పు చేయకపోయినా కాళేశ్వరం పేరుతో ఫోన్ టైపింగ్లతో కుట్ర కుతంత్రాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. ఇవన్నీటిని తెలంగాణ ప్రజలు తిప్పి కొడతారు. 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించిన రైతు కష్టాలు తెలిసిన వ్యక్తి కెసిఆర్ అని అన్నారు. ఎన్నికల్లో ఓడిపోతామని భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి కుట్రాలకు గురి చేస్తు భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. అక్రమ కేసులు పెడుతున్నారు, ఇదేనా ప్రజాస్వామ్య మని ప్రశ్నించారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి, ప్రజల మన్నేలను పొందేలా అభివృద్ధి పైన దృష్టి పెట్టండి, 6 గ్యారంటీలను అమలు చేయండి అని కాంగ్రెస్ ప్రభుత్వం నిలదీశారు. ప్రజలు ఇప్పుడు ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్తారని సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, పట్టణ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఎం లావణ్య రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు విజయలక్ష్మి, మాయ మల్లేశం, భీమరి కిషోర్, నాయకులు జీవన్ రావు, సురేందర్ గౌడ్, జుబెర్ అహ్మద్, తుమ్మ లక్ష్మీనారాయణ, ఇస్మాయిల్, సంతోష్, నరేష్, చంద్రశేఖర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులు వివిధ వార్డుల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేసీఆర్ కి సిట్ నోటీసులను ఇవ్వడాన్ని నిరసిస్తూ భారీ బైక్ ర్యాలీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

కోదాడ : ఫిబ్రవరి 01(తెలంగాణ పత్రిక)



కెసిఆర్ కి సిట్ నోటీసులు అందజేయడాన్ని నిరసిస్తూ, ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ పిలుపు మేరకు ఆదివారం కోదాడలో మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కోలేక వ్యవస్థలను పూర్తిగా దుర్వినియోగం చేస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులపై కేసులు పెడుతూ పైశాశిక ఆనందం పొందుతున్నారని ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటిదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని వ్యక్తిగతంగా అగౌరవపరచడమే ఏకైక లక్ష్యంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, చట్టాలను సైతం లెక్కచేయకుండా న్యాయవ్యవస్థను కించపరుస్తూ సిట్ నోటీసుల పేరుతో దుర్మార్గంగా వ్యవహరిస్తోందని అన్నారు. నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రశీ కోసం నిర్విరామంగా పోరాటం చేసి రాష్టాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత కేసిఆర్ అని అలాంటి కేసీఆర్ ను పట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఇలాంటి వాటిని సమాజం హర్షించదని ఇగ నుంచి అయినా పద్ధతి మార్చుకోకపోతే ప్రజలే గట్టి గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

# జాతర విజయానికి పారిశుధ్య సిబ్బంది సేవలు అనిర్వచనీయం





- మేడారంలో పారిశుధ్య నిర్వహణ పై సమీక్ష మంత్రి సీతక్క.

ఏటూరునాగారం(ములుగు) ఐటిడిఎ,ఫిబ్రవరి 01 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ప్రపంచ ప్రసిద్ధ మేడారం సమ్మక్కసారలమ్మ మహా జాతర సందర్భంగా చేపట్టిన పారిశుధ్య నిర్వహణపై పంచాయతీరాజ్, శానిటేషన్ శాఖల సిబ్బందితో మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి మేడారంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, కోట్లాది మంది భక్తులు హాజరైన మహా జాతరను పరిశుభ్రంగా, సురక్షితంగా నిర్వహించడంలో పారిశుధ్య సిబ్బంది కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. జాతర కాలమంతా నిరంతరంగా క్షేత్రస్థాయిలో పనిచేసి, మేడారాన్ని పరిశుభ్రంగా ఉంచి నందుకు సిబ్బందికీ ధన్యవాదాలు తెలిపారు. జాతర ముగిసిన తర్వాత కూడా పారిశుధ్య పనులు ఎంతో ముఖ్యమని పేర్కొన్న మంత్రి, మేడారంలో పూర్తిస్థాయిలో పరిశుభ్రత సాధించే వరకు శానిటేషన్ సిబ్బంది విధులు కొనసాగించాలని ఆదేశించారు. మేడారానికి రాకపోకలు సాగించిన రహదారులు, పరిసర ప్రాంతాలు గద్దెల ప్రాంగణాలు, భక్తుల బస ప్రాంతాలు పూర్తిగా శుభ్రపడి, స్వచ్ఛమైన మేడారాన్ని గ్రామస్తులకు అప్పగించే వరకు అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలోనే పనిచేయాలని స్పష్టం చేశారు. అధికారులు సమన్వయంతో పనిచేసి, మేడారాన్ని పూర్తిగా పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. జాతర అనంతరం కూడా అదే బాధ్యతతో పనిచేసి, గ్రామస్తులకు స్వచ్ఛమైన మేడారాన్ని అప్పగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి పి ఓ వెంకయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ

ఏటూరునాగారం(ములుగు) ఐటిడిఏ ఫిబ్రవరి 01 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

కేసీఆర్ పై రాజకీయకక్షసాధింపును సహించబోం తెలంగాణ రాష్ట్ర నిర్మాత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ని ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ ఇవాళ భారీ ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్ మరియు టౌన్ ప్రెసిడెంట్ ఎండి ఖాజా పాష నేతృత్వంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. మున్సిపల్ ఎన్నికల కోసమే ఈ కుట్ర రాబోయే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ వైఫల్యాలు బయటపడతాయని, ప్రజల దృష్టిని మళ్లించడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ అక్రమ విచారణకు తెరలేపిందని నాయకులు మండిపడ్డారు. ఈ నిరసనలో మండల, టౌన్ పరిధిలోని అందరు ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

సిగ్గుచేటు చర్య:

పదేళ్లపాటు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన మహోన్నత నాయకుడిని ఇలా రాజకీయ కక్షతో వేధించడం అత్యంత సిగ్గుచేటు అని గడదాసు సునీల్ కుమార్ గారు మరియు ఎండి ఖాజా పాషాగారు ధ్వజమెత్తారు. ప్రజల తిరుగుబాటు ఖాయం అక్రమ కేసులతో బీఆర్ఎస్ నాయకత్వాన్ని భయపెట్టలేరని, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలే రేవంత్ సర్కార్‌కు సరైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోబీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్,సప్పిడి రాంనర్సయ్య, తాడూరి రఘు, ప్రధాన కార్యదర్శి సయ్యద్ సర్దార్ పాషా, కర్రె రవీందర్, మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి,ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, మాదరి రామయ్య,అల్లి శ్రీనివాస్, ఎక్కడి కోటయ్య, కుమ్మరి చంద్రబాబు, కోనేరు నాగేష్, జాడి భోజరావు, ఈసం స్వరూప, బండి లక్ష్మి, సంగం లక్ష్మి,వార్డు మెంబర్ కొండాయి చిన్ని, వార్డ్ మెంబర్ కిరణ్, వార్డు నెంబర్ బట్టు గోపి దంపతులు, పెద్దవైన బాలకృష్ణ, వంగాల వీరన్న వార్డు మెంబర్, వావిలాల రాంబాబు, కొండగుర్ల తిరుపతి,మాదరి మధు, కన్నెబోయినరాజు, వావిలాల పోశయ్య, పూసబెర్ల నాగరాజు, బాసాని శేఖర్,దేపాక శ్రీరామ్, ఏంపెల్లి రాజు, మాజీ రామన్నగూడెం సర్పంచ్ దొడ్డ కృష్ణ, బెడుక రమేష్, పెంచగల లక్ష్మణ్,గారఆనంద్,రామన్నగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు నాగరాజు ఇష్టం, కాళ్ల రామకృష్ణ, తీగల సమ్మయ్య, సమ్మయ్య, రొయ్యలు గ్రామ కమిటీ అధ్యక్షులు, లక్ష్మణ్, మెరుగు వెంకటేశ్వర్లు, ఆత్మారి రాంబాబు, బట్టు రమేష్, జాడి హరిబాబు, కుమ్మరి రాజు, జాడి రాజు, సునారికాని బిక్షపతి, బోట తిరుపతి, తాళ్ల పెల్లి మోహన్, సదారి రమేష్,చాపెల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు, మాదరి రాంబాబు, మాదరి చంద్రమౌళి, ఎస్.కె అరిప్,దడిగల లక్ష్మణ్, ముస్తఫా, మహమూద్,పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.





# కేసీఆర్ పై ప్రభుత్వ వేధింపులకు నిరసనగా సీఎం దిష్టిబొమ్మ దహనం



గొల్లపల్లి మండలం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 1

గొల్లపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు,మాజీ మంత్రి ఈశ్వర్ ఆదేశాల మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సాధకుడు కేసీఆర్ పై రాజకీయ కక్షతో సిట్ పేరుతో వేధింపులకు పాల్పడుతున్నందుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా జరుగుతున్న ఈ చర్యలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం పై దాడిగా భావిస్తున్నామని తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన యువతకు ఉద్యోగాలు, రైతులకు మద్దతు ధర,మహిళలకు భద్రత, ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ దాడులకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే రాజకీయ వేధింపులు ఆపి, సిట్ డ్రామాను నిలిపివేసి, ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పై రేవంత్ రెడ్డి సర్కార్ కక్షపూరిత ధోరణిని నిరసిస్తూ బగ్గుమన్న గులాబీ దళం

**- ఫోన్ టాపింగ్ కేసును బూచిగా చూపి పెడుతూ నోటీసులు ఇవ్వడానికి నిరసిస్తూ హైవేపై ధర్నా**

మాడుగులపల్లి/నల్గొండ/ఫిబ్రవరి 1:(తెలంగాణ పత్రిక):-

మాజీ సీఎం కేసీఆర్ కు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ కేసును బూచిగా చూపి సీట్ పేరుతో నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఆదివారం మిర్యాలగూడ నియోజకవర్గం మాడ్గులపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య ఆధ్వర్యంలో నార్కెట్ పల్లి -అద్దంకి హైవే పై ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగ ధర్నాలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో నియంతృత్వ నిరంకుశ పాలన నడుస్తుందని 2009 సంవత్సరం సమయంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరాయంగా కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావ్ కుటుంబాన్ని అన్ని విధాల ఇబ్బంది పెట్టాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇలానే నియంతృత్వంగా ప్రవర్తిస్తే మరో రెండు సంవత్సరాలలో మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడుతుందని అప్పుడు మీరు చేసిన కుంభకోణాలన్నీ బయటికి తీసి మిమ్ములను తప్పకుండా జైలుకు పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# పుస్తక పఠనం వల్ల విజ్ఞానవంతులుగా తయారవుతాం



మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 1:(తెలంగాణ పత్రిక):-

మరో గ్రంథాలయ ఉద్యమం సంస్థ కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి అమరావతి వరకు బస్సుయాత్ర ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాలకు వచ్చిన సందర్భంగా బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ స్వాగతం పలికి మాట్లాడుతూ జనాలను విజ్ఞానవంతులుగా చైతన్యవంతులుగా చేసేందుకు ఈ యొక్క గ్రంథాలయ ఉద్యమం ఎంతో ఉపయోగపడుతుందని పుస్తక పఠనం తెలివితేటలు వినోదంతో పాటు ఉద్యోగాన్ని కూడా ఇస్తుందన్నారు ఈ యొక్క పుస్తక పఠనం అలవాటు చేసుకోవడం వల్ల మన జీవితంలో ఎక్కడ ఎప్పుడు ఎలా ఉండాలో నేర్పిస్తుందన్నారు. యువత ప్రస్తుతం పొద్దస్తమానం సామాజిక మాధ్యమాల మోజులో పడి ఈ యొక్క పుస్తక పఠనాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బి.ఎస్ రాములు, రాపోలు సుదర్శన్. రాము తదితరులు పాల్గొన్నారు.

# ఓటరన్న మేల్కొ ఓటుకున్న శక్తి గురించి తెలుసుకో డా మారెల్లి విజయకుమార్ (ఐహెచ్ఆర్ఏ)

**- విద్యావంతులకు మరియు కొత్తవారికి అవకాశం ఇవ్వాలి**

**- అధిక డబ్బులు ఖర్చు పెట్టేవారు అది తిరిగి మన మీదే రాబట్టుకుంటారు జర భద్రం ఓటర...**

భద్రాద్రి కొత్తగూడెం 01 ఫిబ్రవరి( తెలంగాణ పత్రిక)

ప్రజాస్వామ్యానికి ఓటే పునాది. పోలింగ్ రోజును ఓట్ల పండుగ ప్రతి ఓటరు జరుపుకోవాలి. దేశ, రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించడానికి ఉపయోగపడుతుంది. డబ్బుకు, మద్యానికి ఓటు అమ్ముకోకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేట్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పిలుపునిచ్చారు. ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుంది. ఓటును కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే భేదం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులు అందరికీ ఓటు హక్కును మన రాజ్యాంగం కల్పిచడం జరిగిందని మారెల్లి విజయకుమార్ పేర్కొన్నారు. హనుమంతునికి తన బలం గురించి తెలియదు అని ఇతరులు హనుమంతుని ప్రోత్సహిస్తే సముద్రాన్ని దాటిస్తాడు అలాగే "మనదేశంలో ఓటుకు ఉన్న విలువ ఓటుకున్న శక్తి గురించి ఓటర్లకు తెలియదని" ఆయన అన్నారు. రాజకీయ పార్టీలు ఎవరిని తమపార్టీ అభ్యర్థిని ప్రకటించిన ఓటర్లు ఎన్నుకునే ముందు అభ్యర్థి నిజంగా ఆ పదవికి అర్హులా..? ప్రజా సమస్యలపై స్పందించే గుణం వారికి ఉందా ? ప్రజా సమస్యలపై అవగాహన ఉందా లేదా అని బేరీజు వేసుకొని ఎన్నికలో బరిలోకి నిలబడ్డ వ్యక్తికి ఓట్లు వేసినట్లయితే ప్రజల సమస్యలు తీరుతాయని ఆయన అన్నారు. పార్టీ గుర్తును చూసి ఓటు వేసే విధానం పోయి అభ్యర్థి చూసి ఓటు వేసే విధానం వస్తే అప్పుడే దేశం అన్ని రంగాల్లో ముందుకు పోతుందని డా మారెల్లి విజయకుమార్ అన్నారు. దేశంలో ఓటర్లే అత్యంత శక్తివంతులు ప్రభుత్వాన్ని నిలబెట్టాలన్నా కూల్చాలన్నా ఓటర్లకే సాధ్యం. మనదేశంలో అయిదేళ్లకు ఒకసారి మన పాలకులకు మనమే ఎన్నుకునే అవకాశం వస్తుంది. అలాంటి సువర్ణావకాశం ప్రతి ఒక్క ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని. ఎటువంటి పాలకుడు కావాలో ఓటర్లే నిర్ణయిస్తారు. ఎన్నికలు అంటేనే ఒక పండుగ రోజుగా భావించాలని ఓటును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని మరెల్లి విజయకుమార్ పిలుపునిచ్చారు. ఓటు హక్కు గురించి అంబేద్కర్ మాట్లాడుతూ మీ చేతికి కత్తి ఇవ్వలేదు మీ చేతికి ఓటు అనే వజ్రాయుధం ఇచ్చనని అన్నారు. ప్రతి మనిషికి ఒకటే ఓటు ప్రతి ఓటరుకి ఒకటే విలువ. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ఓటర్ల నాడి అంచనా వేయడం ఎవరికి సాధ్యం కాదని. ప్రతి ఓటరు తన ఓటుకున్న శక్తిని తెలుసుకొని చురుకైనా పాత్ర పొచించాలని ప్రతి ఓటరు నా ఓటే నా భవిష్యత్తు అని



కదలి ఓటును ఉపయోగించుకుంటేనే ప్రజాస్వామ్యం సజావుగా సాగుతుందని. బర్రె విలువ 80 వేలు, ఎద్దు విలువ 50 వేలు, గొర్రె విలువ 10 వేలు, గాడిద విలువ 8 వేలు, కుక్క విలువ 5 వేలు వంది విలువ 4 వేలు వీటి విలువ కంటే మీ ఓటుకు విలువ తక్కువ కడుతున్నారు. జంతువులకు ఉన్న విలువ ఓటరుకు లేకపోయా....! కొత్త వాళ్లకు అవకాశం ఇస్తూ విద్యావంతులు ముందుకు రావాలి అని మీ ఓటు విలువ మీ రాతను దేశ తల రాతను మార్చేస్తుంది తెలుసుకొని ఓటంటే పచ్చనోటు కాదు వ్యవస్థను మార్చేశక్తి అని నిరూపించాలని ఓటర్లకు మారెల్లి విజయకుమార్ పిలుపునిచ్చారు.

# తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



చండూరు తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 1

చండూర్ మున్సిపల్ కేంద్రంలో ఆదివారం కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం చండూరు మండల కమిటీ అధ్యక్షులు తాందారి యాదయ్య గౌడ్ కార్యదర్శి మోగుదాల వెంకటేశం కోరారు ఆదివారం పట్టణ కేంద్రంలో కేజీ కేఎస్ క్యాలెండర్ ను గీత కార్మికులతో కలిసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఈత వృత్తిలో ప్రమాదం లో మరణించిన రెండు సంవత్సరాల నుంచి ఎక్స్‌గ్రేషియో ఇవ్వడం లేదని పెండింగ్లో ఉన్న మొత్తాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు కాటమయ్య రక్షణ కవచం పూర్తిస్థాయి లో కార్మికులకు పంపిణీ చేయాలని వృత్తికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని పత్రిక ముఖంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిసిఎస్ అధ్యక్షులు నకిరేకంటి బిక్షమయ్య బొమ్మగాని అనంత రాములు నల్ల సత్యనారాయణ మోగుదాల శీను నల్ల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధీరావత్ శారద పార్థివ దేహానికి నివాళులు ఎమ్మెల్సీ శంకర్ నాయక్

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 1:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండలం రాళ్ల వాగుతండా కు చెందిన దామరచర్ల మండల మాజీ ఎంపిటిసి దామరచర్ల మండల మాజీ ఎంపీపీ ధీరావత్ రవితేజ మాతృమూర్తి ధీరావత్ శారద అనారోగ్యంతో స్వర్గస్తులైనా విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ మరియు ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ కేతవత్ శంకర్ నాయక్ వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి పగడ సానుభూతిని తెలిపి వారికి మనోధైర్యం కల్పించారు.వారి వెంట గ్రామ పెద్దలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజావాణి కార్యక్రమం రద్దు.

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,ప్రతినిధి ఫిబ్రవరి 01 ( తెలంగాణ పత్రిక )

కలెక్టరేట్లో సోమవారం నాడు (02.02.2026) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎన్నికలు మాడల్ కోడ్ అమలులో ఉన్నందున అధికారులంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు, పురపాలక ఎన్నికల అనంతరం ప్రజావాణి నిర్వహణపై మరోసారి పత్రిక ప్రకటన విడుదల చేస్తామని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 1



జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలవడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కోడ్ ముగిసే వరకు ప్రజల నుంచి వినతుల స్వీకరణ ఉండదని, ఆ తర్వాతే యథావిధిగా కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ మార్పును జిల్లా ప్రజలు గమనించాలని కోరారు.

## నేషనల్ బాక్సర్ గుడిసె శ్రీలేఖకు ఘన సన్మానం

వనపర్తి జిల్లా ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక):



పెబ్బేరు మండలం వైశాఖపూర్ గ్రామానికి చెందిన గుడిసె శ్రీలేఖ తండ్రి గుడిసె వెంకటేష్ స్టేట్ లెవెల్, నేషనల్ లెవెల్ బాక్సింగ్ పోటీల్లో విశిష్ట ప్రతిభ కనబరిచి పలు మెడల్స్ సాధించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు శ్రీలేఖ తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, శ్రీలేఖ భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ విజయాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కావలి గోవిందు, ఉప సర్పంచ్ పెదెం తిరుపతి, వార్డు సభ్యులు జి.మధు, సి.రామకృష్ణ, జి. ఉషన్, బి.యాదగిరి, మాజీ సర్పంచ్ వెంకటయ్య, డాక్టర్ తిరుపతయ్య, మాజీ వార్డు సభ్యులు ఎస్. నాగరాజు, ఎస్. రమేష్, రమేష్ బాబు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో జోరు పెంచిన ఎమ్మెల్యే జారే

అశ్వారావుపేట ఆర్ సి , ఫిబ్రవరి1, తెలంగాణ పత్రిక.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం ఊపందుకుంది. 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కారం కనకదుర్గను భారీ మెజార్టీతో గెలిపించాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఇంటింటి ప్రచారంలో పాల్గొని ప్రతి గల్లీ, ప్రతి వీధిని సందర్శిస్తూ ప్రజలను నేరుగా కలుసుకున్నారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ వారి బాధలను స్వయంగా వినడం తన రాజకీయ జీవితం యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. ప్రచార సమయంలో వార్డు వాసులు తాగునీటి సమస్య, సీసీ రోడ్ల లేమి, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, వీధి దీపాల కొరత, పారిశుధ్య లోపాలు వంటి అనేక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే జారే, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని కేంద్రంగా పెట్టుకుని పనిచేస్తోందని తెలిపారు. మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 9వ వార్డును అభివృద్ధిలో ముందున్న వార్డుగా తీర్చిదిద్దు తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ అని, మాట ఇచ్చిన హామీలను నెరవేర్చే పార్టీ ఇదేనని ఆయన స్పష్టం చేశారు. 9వ వార్డులో అభివృద్ధి జరగాలంటే ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వం అవసరమని, అలాంటి నాయకురాలిగా కారం కనకదుర్గ నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఆమెకు ఇచ్చే ప్రతి ఓటు వార్డు అభివృద్ధికి పునాది అవుతుందని ప్రజలకు తెలిపారు. అలాగే మహిళలు, పేదలు, యువత, వృద్ధుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. మహిళలకు ఆర్థిక భద్రత, యువతకు ఉపాధి అవకాశాలు, పేద కుటుంబాలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరుస్తున్నామని అన్నారు.

## కేసీఆర్ పై సిట్ విచారణ కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం

నడిగూడెం ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ & మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ గారి ఆదేశాల మేరకు నడిగూడెం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ కేసీఆర్ గారిని వ్యక్తిగతంగా అగౌరవపరచడమే ఏకైక లక్ష్యంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, చట్టాలను సైతం లెక్కచేయకుండా న్యాయవ్యవస్థను కించపరుస్తూ సిట్ నోటీసుల పేరుతో దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. సిట్ అధికారుల తీరును నిరసిస్తూ, ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నడిగూడెం మండల కేంద్రంలో ఆదివారం నల్ల బ్యాడ్జీలతో శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగినది అదేవిధంగా ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు ఆచరణ సాధ్యం కానీ హామీలతో మాయమాటలతో ఆరు గ్యారెంటీలు 420 అబద్ధపు హామీలతో పబ్బం గడుపుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టే దిశగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల సమన్వయ నాయకులు అనంతుల ఆంజనేయులు గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్ మాజీ సర్పంచ్ దున్న సుధాకర్ బి ఆర్ ఎస్ నాయకులు దున్న ప్రవీణ్ మహమ్మద్ రఫీ కురాకుల కృష్ణమూర్తి పోలంపల్లి వెంకన్న వల్లెపు శ్రీను మేకల వీరబాబు ఎస్కే జలీల్ దున్న రవి కన్నెబోయిన మురళీకృష్ణ కుంభజడ శ్రీను గంట పంగు సుదీప్ జలగం శివకృష్ణ రంగెల్ల లింగయ్య దున్న ప్రమోదు బడుగుల వెంకటేష్ కన్నెబోయిన నాగబాబు పల్లపు తిరుమల పోలె బోయిన నాగరాజు పాతకోట్ల మహేష్ మండవ అనిల్ దున్న అర్జున్ లక్ష్మయ్య దున్న సురేష్ చిమట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అతను ఒక కాంగ్రెస్ సైనికుడు

– ఉత్తమ్ దంపతులంటే ఇష్టం
– పెదలంటే ప్రాణం,కష్టాల్లో ఆదుకునే గుణం
– అందరి సుపరిచితుడు
– అనునిత్యం కోదాడ ప్రజలను కంటికి రేప్పల కాపాడుకునే వ్యక్తి
– కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు

కోదాడ : ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక)



కాంగ్రెస్ పార్టీని ఒక పార్టీ లాగా భావించే వ్యక్తి కాదు. కాంగ్రెస్ పార్టీలో ఒక సైనికుడిలా ప్రజలను కాపాడుతూ ప్రజల తరఫున ప్రజావేదికై సమస్యలను తీర్చే నాయకుడిలాగా పనిచేసే వ్యక్తి గా పేరుపొందారు. సూర్యాపేట జిల్లా కోదాడ కు చెందిన మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు. కోదాడ పట్టణంలో 1952 జన్మించారు. చిన్నప్పటి నుండి పేద ప్రజలంటే ప్రాణం, కష్టాల్లో ఎవరైనా ఉంటే ఆదుకునే గుణం, అందరినీ కలుపుకుపోయే మనస్తత్వం. మొదటిసారిగా వార్డు నెంబర్ గా గెలిచి, ఎంపీటీసీ చేస్తున్న సమయంలో ప్రజలకు అత్యంతమైన సేవలు అందించి పేరుపొందారు. తరువాత సర్పంచ్ ఎన్నికల్లో కూడా ఎర్నేని బాబుకు సర్పంచ్ గా నిలబడితేనే మాకు న్యాయం జరుగుతుందన్న పేద ప్రజల కోరిక మేరకు 1995 నుండి 2001 వరకు కోదాడ సర్పంచ్ గా విధులు నిర్వహించారు. కోదాడ గ్రామపంచాయతీకి ఎర్నేని బాబు సర్పంచ్ ఉన్నప్పుడు ప్రభుత్వం నుండి నిధులు లేక సొంత ఖర్చు పెట్టుకోని పేద ప్రజల దాహం తీర్చాలనే కోరిక మేరకు పెద్దవ్వ బావి, అంబేద్కర్ కాలనీలో బావి, శ్రీమన్నారాయణ కాలనీలో బావి, బాలాజీ నగర్ బావి, అయ్యప్ప స్వామి సన్నిధిలో ఉన్న బావి తవ్వించి, లక్ష్మీపురం, శ్రీరంగాపురం గ్రామాల్లో నీళ్ల సమస్యతో అల్లాడుతున్న ప్రజలకు ఇబ్బంది లేకుండా చేశారు. అన్ని బావిల నుండి పైప్ లైన్ కలిపి ఒకచోటకు నీరు వచ్చేటట్టు చేసి, ఆనాడు నీళ్లకు కరువు లేకుండా చేశారు.. ఎర్నేని బాబు సతీమణి కుసుమ 2006 నుండి 2010 వరకు కోదాడ సర్పంచ్ గా విధులు నిర్వహించారు.. అదే సమయంలో కోదాడ ప్రజలు అంధకారంలో ఉంటే చూస్తూ ఉండలేక అప్పటి ప్రభుత్వాల వెంటపడి వాయిల సింగారం, అనంతగిరి, రోడ్డు వెళ్లే దారిలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా హుజూర్ నగర్ రోడ్డు, శ్రీరంగాపురం నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. అప్పట్లో ఆరకోర నిధులే అయినా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి పెట్టించారు. గత ప్రభుత్వ హయాంలో వేసిన రోడ్లను చూస్తే హాస్యాస్పదంగా ఉందని ఎర్నేని బాబు అన్నారు.రోషమ్మ వీధి, డాక్టర్ రామారావు వీధి, కరణ్ నాయర్ వీధి, ఈ వీధుల్లో వేసిన రోడ్లు ఎన్ని సంవత్సరాలు అవుతుందో తెలుసుకోండి. సర్పంచ్ గా ఉండి నాణ్యతమైన మెటీరియల్స్ వాడి ఇప్పటికీ స్టీల్ రోడ్డు గా ఉంది.

### ఎర్నేని బాబు ఎమ్మెల్యేగా ఉండాలని ఊరంతా కోడై కూసింది

బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎర్నేని బాబును ఎమ్మెల్యేగా ఉండాలని ఊరంతా కోడై కూసింది. కుట్ర, కుతంత్రాల వల్ల ఎమ్మెల్యే టికెట్ ను ఇవ్వకుండా కొంత మంది నాయకులు అడ్డుపడ్డారు.పేద ప్రజలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకునే వ్యక్తి కాదనీ, కోదాడ మాజీ ఎమ్మెల్యే పై ప్రజల తరఫున ఘాటు విమర్శలె చేశారు. కరోనా సమయంలో 3 వంతుల సున్నం కలిపితే,1 వంతు బ్లీచింగ్ కలిపి చల్లుతున్నారని ప్రజల తరఫున నిలదీశారు. కోదాడ పట్టణ పారిశుధ్యం, పట్టణ ప్రగతి, పట్టణంలో ఎన్ని మొక్కలు నాటారో దాన్ని వివరాలు ఇప్పటికీ చెప్పలేదు. మున్సిపల్ చైర్ పర్సన్ ను అనుభవం లేని వ్యక్తులను పెట్టి తా అంటే తందన ఆడించిండు. ఎర్నేని బాబు వెంట పేద ప్రజలు ఎక్కువగా ఉంటారు. వారికి అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకునే వ్యక్తిని కాదని, అప్పటి నాయకుల నుండి వచ్చిన నోటి మాట.

### రైతుల కష్టాలు, అన్నదాతల బాధలు..మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉన్నప్పుడు తెలిసింది.

రైతుల కష్టాలు, అన్నదాతల పడే బాధలు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉన్నప్పుడు తెలిసిందని ఎర్నేని బాబు అన్నారు.. ఎండకు ఎండి వానకు తడిసి, నోటికొచ్చిన పంట నీటి పాలవుతుంటే, ఆ రైతు పడే భాద అంత ఇంత కాదు. రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బాధ్యతలు అప్పట్లో అప్పగించారు.. అప్పటినుండి పదవిలో ఉన్న లేకున్నా రైతుకు ఏ కష్టం వచ్చినా రైతు పక్షాన నిలబడి పోరాడుతూ ఉంటారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కాగిత రామచంద్రపురం వద్ద ఎడమకాలువ కట్ట తెగడంతో నీళ్లు లేక పొలాలు ఎండిపోతున్నాయని రైతులు లబోదిబోమంటున్న దృశ్యాన్ని జీర్ణించుకోలేక హుటాహుటిన ఎడమ కాలువను సందర్శించి, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి, సత్వరమే పనులు పూర్తి కావాలని అధికారులను సూచించారు. మహర్నిశలు శ్రమిస్తున్న అధికారులను పూలమాలలు వేసి అభినందించారు. వరద బాధితులకు వెన్నుదన్నుగా ఎర్నేని బాబు ఇటీవల కురిసిన భారీ వర్షానికి కోదాడ పట్టణం అతలాకుతలమైన విషయం తెలిసిందే. వరదలోను ప్రతి వీధి వీధిన తిరిగి ప్రజల బాగోగులు చూసుకుంటూ వరదల్లో ఉన్న కుటుంబాలకు అధికారులకు చెప్పి సహాయక చర్యలు చేపట్టారు. కారులో ఉన్న వ్యక్తి వరదలో కొట్టుకుపోయిన కుటుంబాన్ని పరామర్శించారు. మరో వ్యక్తి వరదలో కొట్టుకుపోయిన కుటుంబాన్ని ఓదార్చారు.. అనునిత్యం ప్రజల కోసమే పాటుపడే వ్యక్తి ఎర్నేని బాబు.

### ఉత్తమ్ దంపతులు అంటే ఇష్టం

మాటల్లో గాంభీర్యం.. ముక్కుసూటితనం కెప్టెన్ నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి రెండున్నర దశాబ్దాలుగా ఓటమిలేని నేతగా అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. వరుసగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా ప్రతినిత్యం వహించి, పాలనలో అత్యుత్తముడిగా, సుదీర్ఘకాల సమస్యలకు పరిష్కారం చూపిన మార్గదర్శికుడి గా నిలుస్తున్నారని తెలిపారు. ఉత్తమ్ కోదాడలో ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు ఎమ్మెల్యే గెలుపు లో ముఖ్యపాత్ర పోషించానని తెలిపారు.ఉత్తమ్ దంపతుల పై ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేస్తే సహించబోమని తెలిపారు. పేద ప్రజల తరఫున పోరాడే వ్యక్తులు కాబట్టే ఉత్తమ్ దంపతులంటే ఇష్టమని తెలిపారు.

## కేసీఆర్ పై సిట్ విచారణకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో బీఆర్ఎస్ నిరసన

– నిరసనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు.

అశ్వారావుపేట ఆర్ సి , ఫిబ్రవరి1, తెలంగాణ పత్రిక.




తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుపై సిట్ విచారణను నిరసిస్తూ అశ్వారావుపేట పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, ములకలపల్లి మాజీ జెడ్పీటీసీ సున్నం నాగమణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టి కోట్లాది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని తీవ్రంగా విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో ఎలాంటి సంబంధం లేకపోయినా ఉద్దేశపూర్వకం గానే సిట్ విచారణ పేరుతో కేసీఆర్ను లక్ష్యంగా చేసుకోవడం దుర్మార్గ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఉచిత హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అభివృద్ధి పనులపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నేతలను వేధించడం, కేసుల్లో ఇరికించడం మాత్రమే ప్రభుత్వ లక్ష్యంగా మారిందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధే మా బలం

సదాశివపేట, ఫిబ్రవరి 1, (తెలంగాణ పత్రిక)



22వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వడ్ల మహేశ్వరి వీరేశం ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి మాట్లాడుతూ, టిఆర్ఎస్ (బిఆర్ఎస్) పార్టీ అధికారంలో ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి పనులే ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. 22వ వార్డులో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు, వీధి దీపాలు, మంచినీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలు పూర్తిగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే చేపట్టబడ్డాయని తెలిపారు. అప్పటి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు ఈ వార్డు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి అనేక పనులు పూర్తి చేయించారని గుర్తు చేశారు. ఈ అభివృద్ధిని గుర్తించిన ప్రజలు వడ్ల మహేశ్వరి వీరేశాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్ల పాలనలో 22వ వార్డుకు ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని విమర్శించారు. అలాంటి పరిస్థితిలో కాంగ్రెస్ నాయకులు ఏ ముఖం పెట్టుకుని ప్రజల వద్ద ఓట్లు అడగడానికి వస్తున్నారో చెప్పాలని ప్రజలు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామన్న హామీ నెరవేరలేదని, విద్యార్థులకు రూ.5 లక్షల ఫీజు కార్డు, స్కూటీ ఇస్తామని చెప్పి ఒక్కరికీ ఇవ్వలేదని ఆరోపించారు. వృద్ధులకు రూ.4,000 పెన్షన్ ఇస్తామన్న హామీ అమలు కాలేదని, రైతుబంధు కూడా సకాలంలో అందడం లేదన్నారు. ఈ సందర్భంగా చింత సాయినాథ్ మాట్లాడుతూ, 22వ వార్డులోని ప్రతి కాలనీ సమస్య స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారికి పూర్తిగా తెలుసునని తెలిపారు. ప్రతి సమస్యను పరిష్కరించే బాధ్యత తాను తీసుకుంటానని, అవసరమైన అభివృద్ధి పనులకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ అభ్యర్థి వడ్ల మహేశ్వరి వీరేశాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లగూడెం సర్పంచ్ నవీన్ యాదవ్, మునిపల్లి మాజీ సర్పంచ్ రమేష్, ఉద్యమకారుడు మన్సూర్ హుస్సేన్, పార్టీ యువత ఉపాధ్యక్షుడు కార్తీక్ యాదవ్, విజయ్ కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన అధ్యక్షుడుగా వడ్డేపల్లి కిషోర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 1 తెలంగాణ పత్రిక



ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ( ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ) నూతన అధ్యక్షుడు గా వడ్డేపల్లి కిషోర్ ఎన్నికయ్యారు . ఉప్పల్ లో సీనియర్ జర్నలిస్టులు కడారి బాలేశం చంద్రమౌళి ల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు నూతన అధ్యక్షుడుగా వడ్డేపల్లి కిషోర్ ప్రధాన కార్యదర్శి లుగా ఆనంద నర్సింహారెడ్డి పెంబళ్ల కుమార్ క్రమశిక్షణా కమిటీ ఛైర్మన్‌గా కొలనుపాక చంద్రమౌళి సలహాదారులుగా కడారి బాలేశం మాటూరి శ్రీనివాస్ మచ్చ శ్రీహరి కంచు శ్రీనివాస్ పారెల్లి సాగర్ గౌరవాధ్యక్షులుగా ఓంకారం సంతోష్ రాజు వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా డి సురేష్ పయ్యావుల సంతోష్ డిప్యూటి జనరల్ సెక్రటరీగా సీసా నాగరాజు ఉపాధ్యక్షులుగా బోడ ప్రవీణ్ , కందుకూరి ప్రశాంత్ గోరుకంటి నరేందర్ దొంతు స్టాలిన్ కోశాధికారులు గా ఆర్ యాదగిరి సారా వెంకటేష్ గౌడ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి లుగా పి.తిరుమల్ రెడ్డి కొయ్యేడి కరుణాకర్ ఇడపాక సురేష్ దొడ్డి శోభన్ దిశ శ్రవణ్ జాయింట్ సెక్రటరీ లుగా దత్రపు దేవా బల్ల సూర్యం ప్రవీణ్ కె.జీవన్ గౌడ్ సాంస్కృతిక కార్యదర్శి లుగా పబ్బు కిరణ్ ఉపేందర్ షేక్ పాషా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా బి.వి.రాజు విష్ణు లక్ష్మణ్ వెంకట్ రెడ్డి సోనిశ్రీ ప్రసాద్ చంద్రశేఖర్ఎంఅరుణ్ శ్రీకాంత్ శ్రీధర్ సిద్దు జి.వెంకటేష్ సి.చరేష్ డి.శివ, డియం.మౌలాలి తదితరులు ఎన్నికయ్యారు ఈ సందర్భంగా అధ్యక్షుడుగా వడ్డేపల్లి కిషోర్ మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమస్యల పరిష్కారం, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ ప్రజా సమస్యలను నిస్పాక్షికంగా వెలుగులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు అలాగే యువ జర్నలిస్టులకు మార్గదర్శకత్వం అందిస్తూ మీడియా వృత్తికి గౌరవం తీసుకొచ్చేలా నూతన కమిటీ పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ నూతన కమిటీ ఏర్పాటుతో ఉప్పల్ మీడియా వర్గాల్లో కొత్త ఉత్సాహం నెలకొందని జర్నలిజం మరింత బలంగా ముందుకు సాగుతుందని పలువురు సీనియర్ జర్నలిస్టులు అభినందనలు తెలిపారు.

## రాబోయే ఎన్నికల్లో ఎక్కడైనా ఎమ్మెల్యే, ఎంపిగా పోటీకి సిద్ధం

– బిఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్

కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి1(తెలంగాణ పత్రిక)



సిరిసిల్ల టూ డోర్నకల్ వరకు ఎక్కడి నుంచైనా పోటీ చేస్తానని మాజీ ఎంపి వినోద్ కుమార్ అన్నారు.బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు వి రామకృష్ణ రావు క్యాంపు కార్యాలయం లో మీడియతో మాట్లాడుతూ 'మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యేగా గానీ ఎంపీగా గానీ పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని,తాను 50ఏళ్లుగా క్రియాశీల రాజకీయాల్లో సుదీర్ఘంగా ప్రజలకు సేవ చేస్తున్నాని ఎన్నికలప్పుడే రాజకీయం చేయను ఓడినా.. గెలిచినా. ప్రజల మధ్యలో వుంటూ రాజకీయాల్లో ఉంటానని, బిఆర్ఎస్ ప్రభుత్వం లో నేను ఏంపి ఉన్నప్పుడు, ప్రభుత్వం మానేరుపై తీగల వంతెన నిర్మాణం చేశామని ఇప్పటి ప్రభుత్వం వంతెన పై లైట్స్ వేసే పరిస్థితి లేదని తీగల వంతెన దయనీయంగా తయారైంది. అన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీని చేసే విషయంలో బీఆర్ఎస్ కృషి ముఖ్యంగా నేను మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ను ఒప్పించి, మాజీ మంత్రి గంగుల కృషి తో తీగల వంతైన సాధించామని అన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలో ఇప్పుడు ఉన్నా ప్రభుత్వం. ఇక్కడి ఏంఎలి చిన్న చిన్న రోడ్లను కూడా రిపేర్లు చేసే పరిస్థితి ఈ ప్రభుత్వంలో లేదని మండిపడ్డారు. జగిత్యాల టూ కోదాడ వరకు నేషనల్ హైవే రోడ్డు కుడా మా ప్రభుత్వం లో తీసుకొచ్చినాము బఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నా, ప్రజా సమస్యలపై కోట్లాడుతాం. ఇంటిలిజెన్స్ అనేది ఒక వ్యవస్థ, దీని ద్వారా రాష్ట్రాన్ని ప్రజలను ప్రజలను కాపాడు కునేందుకు ఆ వ్యవస్థ అవసరమని వినోద్ అభిప్రాయపడ్డారు. కేసిఆర్ పై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు దీనిని వాడుకుంటున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ ఎమ్మెల్సీ నరదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు, మండల అధ్యక్షుడు శేఖర్ గౌడ్, తదితరులు, పాల్గొన్నారు.

## బాపూజీ నగర్ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తాం పాతూరి ప్రసాద్ -కొమ్మన నాగలక్ష్మి

– బాపూజీ నగర్ వార్డు 7 & 21లను భారీ మెజార్టీతో గెలిపించాలి

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 1:(తెలంగాణ పత్రిక):–





ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి బాపూజీ నగర్ కాంగ్రెస్ అభ్యర్థులు దూసుకుపోతున్నారు. ముఖ్యంగా బి.సి. బిడ్డ వార్డు ప్రజల ఆపద్బాంధవి కొమ్మన సూరిబాబు నాగలక్ష్మి (సీతక్క)కి ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోంది. గతంలో అధికార పార్టీ నాయకులు చేసిన దౌర్జన్యాలను ఎదిరించిన సింహంల వార్డు ప్రజల ప్రయోజనాలే పరమావధిగా సీతక్క ముందుకు సాగించిన పోరాటం మరువలేనిది. నాటి బీఆర్ఎస్ నాయకుల అరాచకాలను ఒంటరిగా ఎదిరించి, పోరాడి వార్డు అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. ముఖ్యంగా ఎన్నో ఏళ్ల కల అయిన నూతన స్మశాన వాటిక ఏర్పాటు కోసం ఆమె పడిన శ్రమ మరువలేనిదని ఆమె చూపిన ధైర్యం నేటికీ ప్రజల గుండెల్లో నిలిచి ఉంది అని అన్నారు. దుష్ప్రచారాలను నమ్మకండి అభివృద్ధిని ఆశీర్వదించండి. సీతక్క కి పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక, కొంతమంది స్వార్థపరులు, దుష్టశక్తులు ఒక బీసీ బిడ్డపై లేనిపోని దుష్ప్రచారాలు చేస్తున్నారు. కానీ గడిచిన కాలంలో ఆమె చేసిన అభివృద్ధి, చూపిన వీరత్వం వార్డులోని ప్రతి గడపకూ తెలుసు. ఇలాంటి కుట్రలను ప్రజలెవ్వరూ నమ్మవద్దని, కేవలం అభివృద్ధి చేసే వారికే పట్టం కట్టాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. పాతూరి లక్ష్మీ ప్రసాద్ మరియు కొమ్మన నాగలక్ష్మి ఆధ్వర్యంలో వార్డుల రూపురేఖలు మారడం ఖాయమని ప్రజలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. 65 ఏళ్ల వయసు లోనూ పాతూరి ప్రసాద్ పట్టుదల, నాగలక్ష్మి పోరాట పటిమ కాంగ్రెస్ విజయానికి నాంది పలుకుతున్నాయి. బాపూజీ నగర్ వసతులు లేని కాలంలోనే ఇంటింటికీ నల్లాలు, కరెంటు, వీధిలైట్లు, రోడ్లు ఏర్పాటు చేసిన ఘనత పాత్ర ప్రసాద్ దే అని అన్నారు. అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమని అభ్యర్థులు వివరించారు. అభివృద్ధి చేసే చేతులకు అండగా ఉందాం. దుష్టశక్తుల ప్రచారానికి స్వస్తి పలుకుదాం మన ఓటు – మన సీతక్కకే మాటలతో కాదు. చేతలతో అభివృద్ధిని చూపించే మన నాయకులను గెలిపించుకుందాం. ఈ కార్యక్రమంలో ఉమ్మడి బాపూజీ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బి ఎల్ అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## కొత్తగూడెం నూతన డీఎస్పీకి ఘన స్వాగతం

– శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఉంటుందని హామీ



కొత్తగూడెం: ఫిబ్రవరి 01( తెలంగాణ పత్రిక)

కొత్తగూడెం సబ్‌డివిజనల్ పోలీస్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన నూతన డీఎస్పీ శ్రీ ఆదినారాయణ గారికి ఘన స్వాగతం లభించింది. 31 జనవరి 2027 నాడు వారి కార్యాలయంలో భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, అభ్యుదయ కళాసేవ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తన బృందంతో కలిసి పూల బొకేతో స్వాగతించి, శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ, సమర్థత గల అధికారులకు కొత్తగూడెం ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని పేర్కొన్నారు. పట్టణంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే తాగుడు మూకల అల్లర్లు, రౌడీయిజం, గుడుంబా మద్యం మాఫియా, భూ మాఫియా, ఈవ్ టీజింగ్, మట్కా వంటి అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే యువతలో ఆత్మహత్యలను అరికట్టేందుకు అవగాహన అవసరమని, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా చూడాలని సూచించారు. ఈ విషయంలో ప్రజల పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అపరబాలు అల్లిశంకర్, డాక్టర్ తమ్మల్ల జోసెఫ్, ఉపాధ్యక్షులు రాజేశ్వర రావు, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

## జీడిపల్లి గ్రామంలో సప్తశక్తి సంఘం కార్యక్రమాలు



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) ఫిబ్రవరి 01

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామంలో శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాల, కల్వకుర్తి మాతృమండలి ఆధ్వర్యంలో జీడిపల్లి గ్రామంలో సప్తశక్తి సంఘం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్య క్రమానికి పోలేపల్లి ప్రత్యూష సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తలుగా నిర్మల సంధ్య పాల్గొని, స్త్రీలోని సప్తశక్తులు, కుటుంబ ప్రబోధన ప్రాముఖ్యత గురించి సవివరంగా వివరించారు. అలాగే జీడిపల్లి గ్రామం నుంచి దేశసేవకు అంకితమైన సైనికులను తీర్చిదిద్దిన మాతృమూర్తులను ఘనంగా సన్మానించడం.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఆచార్యులు శ్రీ సేవకుల రాజు,ఆచార్యులు, మాతాజీలు మరియు జీడిపల్లి గ్రామానికి చెందిన మాతృమూర్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పెబ్బేరు పట్టణ అభివృద్ధికి బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలి: కంచ ఆంజనేయులు

–1వ, 12వ వార్డులు మినహాయించి 10 వార్డుల్లో బీజేపీ అభ్యర్థుల ఖరారు



వనపర్తి జిల్లా పెబ్బేరు ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక):

పెబ్బేరు పట్టణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని జిల్లా అధికార ప్రతినిధి కంచ ఆంజనేయులు స్పష్టం చేశారు. ఆదివారం పట్టణంలోని బీజేపీ కార్యాలయం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ ఎన్నికల అభ్యర్థులను ఆయన పరిచయం చేశారు. 1వ, 12వ వార్డులను మినహాయించి మిగతా 10 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారని తెలిపారు. రెండో వార్డుకు గౌని శైలజ, మూడో వార్డుకు గోనెల అరవింద్, నాలుగో వార్డుకు దూపం సునిత, ఐదో వార్డుకు కంచె జ్యోతి, ఆరో వార్డుకు తిమ్మనగారి కృష్ణవేణి, ఏడో వార్డుకు గంధం శివ, ఎనిమిదో వార్డుకు రంగస్వామి గౌడ్, తొమ్మిదో వార్డుకు క్రాంతికుమార్ నాయుడు, పదో వార్డుకు మానపాడు రాములు, పదకొండో వార్డుకు జీ. శ్వేతలను ఖరారు చేసినట్లు వెల్లడించారు. గత రెండు నెలలుగా బీజేపీ ఆధ్వర్యంలో వార్డుల వారీగా పర్యటిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లామని చెప్పారు. ఇంటింటి ప్రచారంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నోట్ చేసుకున్నామని తెలిపారు. ముఖ్యంగా తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలు ప్రతి వార్డులో ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ఒక్కసారి అవకాశం ఇస్తే తమ సత్తా చాటుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు హేమా రెడ్డి, నాయకులు రాఘవేందర్ గౌడ్, సర్వేశ్వర్ గౌడ్, వెంకట్రామ్ రెడ్డి, కార్తిక్, భరత్, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## జి సి సి మేనేజర్ కోటా పాపారావుకు ఘనంగా ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

– మేనేజర్ గా తనదైన శైలిలో అభివృద్ధిని కోరిన కోటపాపారావు



అశ్వరావుపేట ఆర్ సి , ఫిబ్రవరి 1, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట సహకార సంస్థలో 41 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో సేవలందించిన కోటా పాపారావు శనివారం ఉద్యోగ విరమణ పొందారు. తన దీర్ఘకాల సేవల ద్వారా సహచరుల మన్ననను పొందిన ఆయనకు సంస్థ సిబ్బంది ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కోటా పాపారావు మాట్లాడుతూ ఉద్యోగ జీవితం ప్రారంభమైన నాటి నుంచి సంస్థ పునాది వేయబడినట్టుగా బాధ్యతాయుతంగా పని చేస్తూ అనేక సవాళ్లు ఎదుర్కొన్నానని గుర్తు చేశారు. ఎన్నో ఇబ్బందులు ఎదురైనా ఎప్పుడూ కష్టం అనే భావన రాకుండా సహచరులతో కలిసి ముందుకు సాగానని అన్నారు. ఈ రోజు ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భం ఒకవైపు బాధ కలిగిస్తున్నప్పటికీ, మరోవైపు సంతృప్తి, ఆనందాన్ని కూడా కలిగిస్తోందని చెప్పారు. సంస్థ అభివృద్ధి కోసం ప్రతి బాధ్యతను నిజాయితీతో నిర్వర్తించానని, తన సేవలకు సహకరించిన అధికారులకు, సహచరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంస్థ అధికారులు, ఉద్యోగులు పాల్గొని కోటా పాపారావు సేవలను కొనియాడుతూ ఆయనకు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు

## ముస్సిపాలిటీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమం రద్దు


– వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక):

ముస్సిపాలిటీ ఎన్నికల నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రకటనలో తెలిపారు. ముస్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యి ఎన్నికల కోడ్ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి అధికారులకు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజావాణి కార్యక్రమానికి సంబంధించి ఫిర్యాదులు అందజేయడానికి ఎవరూ రావద్దని, ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం కార్యక్రమం ప్రారంభించబడుతుందని తెలిపారు.

## గద్వాల జిల్లా కొత్తపల్లి గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పును తిరస్కరిస్తూ..





జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 01/02/26

గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు ఏకగ్రీవంగా తీర్మానం చేసి తమ తీర్మాన పత్రాన్ని డీసీసీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు శ్రీ మలిచేటి రాజీవ్ రెడ్డి గారికి అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుజాత ఆంజనేయులు, ఉపసర్పంచ్ సుంకన్న,మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే జోగులాంబ గద్వాల మాజీ డీసీసీ అధ్యక్షులు శ్రీ ప్రభాకర్ రెడ్డి ,PCC ఉపాధ్యక్షులు, నాగర్ కర్నూల్ పార్లమెంటు ఇంచార్జ్ శ్రీ మల్లయ్య గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

## జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలు ముందస్తు అనుమతి లేని ర్యాలీలు, సభలకు పూర్తి నిషేధం

– వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి

వనపర్తి జిల్లా ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక)



వనపర్తి జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతలను పటిష్ఠంగా నిలబెట్టడం, ప్రజా జీవనం ప్రశాంతంగా కొనసాగడం లక్ష్యంగా ఫిబ్రవరి 01 నుంచి ఫిబ్రవరి 28 వరకు 30 పోలీస్ యాక్ట్1861 నిబంధనలు అమల్లో ఉంటాయని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ, వనపర్తి జిల్లా పరిధిలో పోలీసు ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, భారీ సమావేశాలు నిర్వహించడం కఠినంగా నిషేధం అని స్పష్టం చేశారు. ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఉండదన్నారు. 30 పోలీస్ యాక్ట్ నిబంధనలను ఉల్లంఘించిన వారి పై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలు ప్రజల భద్రత కోసమే అమలు చేస్తున్నామని, ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఏ కార్యక్రమమైనా నిర్వహించాలంటే ముందుగానే దరఖాస్తు చేసి పోలీసు శాఖ అనుమతి పొందాలని సూచించారు. ప్రజల సహకారంతోనే శాంతి భద్రతలు నిలుస్తాయని ఎస్పీ తెలిపారు.

# సత్యమార్గంలో ఆర్టీసీ కండక్టర్ మహమ్మద్ యాకుబ్ పాషా

నర్సంపేట ఫిబ్రవరి 1 తెలంగాణ పత్రిక

నర్సంపేట ఆర్టీసీ డిపో కండక్టర్ యాకూబ్ పాషా తండ్రి అఫ్జల్ స్టాప్ నెంబర్ 652627 నర్సంపేట, జిల్లా వరంగల్ సత్యమార్గంలో వ్యవహరించడం జరిగింది. తేదీ 30,01,2026 శనివారం రోజున మేడారం నుండి ఆర్టీసీ బస్సులో కుటుంబ సభ్యులతో తిరుగు ప్రయాణం చేసిన జంగా అన్నమ్మ తన బంగారు ఉంగరం, మెడ చైన్, కర్చీఫ్ లో పెట్టుకొని ముడి వేసుకొని ఆ కర్చీప్ ను తన బ్యాగులు భద్రపరచుకొని ఆర్టీసీ బస్సులో వస్తుండగా చలికి మార్గమధ్యంలో బ్యాగు నుండి శాల్వా తీసుకున్న క్రమంలో బంగారు ఉంగరం, చైన్ తో ముడివేసిన కర్చీప్ బస్సులో పడిపోయింది, బస్సు నర్సంపేటకు చేరుకోగా ఇంటికి చేరుకున్న అన్నమ్మ తన బ్యాగులో చూసుకోగా బంగారం లేదు. బస్సులో పడిపోయి ఉండవచ్చు అని విలపిస్తూ నర్సంపేట ఆర్టీసీ డిపోకు వెళ్లి బస్సు వివరాలు సేకరించగా కండక్టర్ ఫోన్ నెంబర్ 9912953121 ఇవ్వగా.. ఫోన్ చేయగానే కండక్టర్ మమ్మద్ పాషా స్పందించి అమ్మ మీరు ఏడవకండి మీ బంగారం బస్సులో నాకు దొరికింది. నేను డ్యూటీలో ఉన్నాను రేపు నర్సంపేటకు రాగానే ఇస్తాను అని చెప్పి నేడు తేదీ 01,02,2026 రోజున మహమ్మద్ పాషా తనే స్వయంగా ఫోన్ చేసి బంగారం ఉంగరం మెడ చైన్ ఇవ్వడం జరిగింది. నేటి సమాజంలో మానవత్వం ఉన్నవారు మచ్చుకైన లేకపోవడం లాంటి రోజుల్లో నూటికో కోటికో ఒక్కడే ఒక్కడే కంటికి కనబడతారు అన్నట్టు మన నర్సంపేట డిపో కండక్టర్ మహమ్మద్ యాకుబ్ పాషా. తన నిక్కచ్చికి,చిత్తశుద్ధికి పలువురు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. తన నిజాయితీకి ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తుందని పలువురు కొనియాడారు.



# రాజకీయ కక్ష్యాతోనే కె.సి.ఆర్‌కి సిట్ నోటీసులు

పరకాల గీసుకొండ ఫిబ్రవరి 1 తెలంగాణ పత్రిక



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ సాధకుడు కేసీఆర్ కి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో సిట్ నోటీసులు జారీ చేయడాన్ని ఖండిస్తూ, నేడు గీసుగొండ మండలంలోని కొనయమకుల గ్రామంలో వరంగల్ నర్సంపేట రహదారిపై నల్ల బ్యాడ్జిలతో నిరసన ధర్నా కార్యక్రమనన్ని గీసుగొండ మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ పై అక్రమ కేసులు, సిట్ నోటీసులతో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని తీవ్రంగా మండిపడ్డారు. ప్రజాసమస్యల పరిష్కారంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి,బీ.ఆర్.ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వడం బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకుల పై అక్రమ కేసులు పెట్టి కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పై రాజకీయ వేధింపులను మానుకోవాలి బీఆర్ఎస్ శ్రేణుల భారీ ర్యాలీ

– మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 1:తెలంగాణ పత్రిక):-





ఈరోజు మిర్యాలగూడ పట్టణంలో బిఆర్ఎస్ అధినేత తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై రాష్ట్ర ప్రభుత్వం సాగిస్తున్న కక్ష పూరిత రాజకీయ వేధింపులను నిరసిస్తూ మిర్యాలగూడ పట్టణం నేడు గులాబీమయమైంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఇచ్చిన రాష్ట్రవ్యాప్త నిరసనల పిలుపులో భాగంగా, మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు నేతృత్వంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్దకు పట్టణ నలుమూలల నుండి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తరలివచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయం ఎదుట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అక్కడి నుండి పట్టణ ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి, బస్ స్టాండ్ సమీపంలో ధర్నా నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కేవలం కక్షపూరిత రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తోందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాత కేసీఆర్ పై కుట్రలు చేయడం మానుకోవాలి. ప్రజా సమస్యలను గాలికొదిలేసి, ప్రతిపక్ష నేతలను వేధించడమే ధ్యేయంగా పెట్టుకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు అని హెచ్చరించారు. కేసీఆర్ పై జరుగుతున్న ప్రతి దాడిని బీఆర్ఎస్ శ్రేణులు ఐక్యంగా తిప్పికొడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ నిరసన ర్యాలీ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు మరియు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 2 వార్డులో ఘనంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు

– 2 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నర్సింలు

సదాశివపేట, ఫిబ్రవరి 01,(తెలంగాణ పత్రిక )



సదాశివపేట పట్టణంలోని మూడవ వార్డులో పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో నూతన పార్టీ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యాలయాన్ని మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు ఆధ్వర్యంలో శుక్రవారం ఉత్సాహభరితంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక వార్డు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కార్యాలయాన్ని ప్రారంభించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మాట్లాడుతూ, మూడవ వార్డులో పార్టీని మరింత ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేయడమే పార్టీ ప్రధాన ఉద్దేశమని అన్నారు. కార్యకర్తలు ప్రజలకు అండగా నిలవాలని, పార్టీ విధానాలను ఇంటింటికి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోయాదగిరి, కుమార్, రాములు, సాయిలు, నర్సింలు, జీవన్ ప్రసాద్, తయార్, రమేష్, సుఖేందర్, అభిషేక్, శివకుమార్, నరేష్, అభిరాం పలువురు సీనియర్ నాయకులు, వార్డు నాయకులు, యువజన విభాగ ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. పార్టీ కార్యాలయం ప్రారంభంతో మూడవ వార్డులో పార్టీకి మరింత బలం చేకూరుతుందని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కెసిఆర్ పై కుట్రను ఖండిస్తూ బిఆర్ఎస్ శ్రేణులు నల్ల బ్యాడ్జిలు ధరించి భారీ బైక్ ర్యాలీ

- సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ నినాదాలతో దద్దరిల్లిన దమ్మపేట
- బైక్ ర్యాలీతో గులాబీమాయమైన దమ్మపేట మండల కేంద్రం

తెలంగాణ పత్రిక దమ్మపేట ఫిబ్రవరి 01





తెలంగాణ జాతి పిత, కోట్లాదిమంది ప్రజల ఆరాధ్యుడు కేసీఆర్ పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ కక్షతో సాగిస్తున్న కుతంత్రాలను నిరసిస్తూ దమ్మపేట నుంచి మందలపల్లి వరకు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. తెలంగాణ కోసం పోరాడిన నాయకుడిపై అక్రమంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు హామీల గురించి అడుగుతున్న నేపథ్యంలో వారందరిని డైవర్ట్ చేయడం కోసమే కెసిఆర్ గారిని, కెటిఆర్ ని,హరీష్ రావు ని బద్నాం చేస్తున్నారని, కక్ష పూరిత రాజకీయాలు మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలని, కెసిఆర్ జోలికి వస్తే చూస్తూ ఊరు కోమని కాంగ్రెస్ ప్రభుత్వన్ని హెచ్చరించారు. ఈ ర్యాలీ లో వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరావు, నియోజకవర్గ నాయకులు సోయ్యం విరభద్రం, మండల ఉపాధ్యక్షుడు గాజుబోయిన యేసు బాబు, యువజన విభాగ నియోజకవర్గ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు,నాయకపోడు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల శ్రీనివాసరావు,సర్పంచ్ లు కొమరం సుశీల,యట్ల రామదాసు,ఊప సర్పంచ్ రామకృష్ణ,మహేష్,మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీను, మండల నాయకులు జలగం వాసు, తుమ్మల లక్ష్మనరావు, సోయం రాజబాబు,అబ్దుల్ జిన్న,పాస్యం ప్రసాద్,సోడెం గంగరాజు,కృష్ణ,కోర్స వెంకటేశ్వరావు, మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన వెంకటేశ్వరావు, నారాం రాజు,ఎస్ సి సెల్ నాయకులు మద్దెల పుల్లారావు,కార్మిక సంఘం నాయకులు గాజుబోయిన శ్రీనివాసరావు (ఆటో )కొలికపోగు ధర్మ,వార్డు సభ్యులు ఉయ్యాల లక్ష్మీనారాయణ, దారా రాము, రూప రాంబాబు,బండి ప్రసాద్, నాగయ్య,కాకా ప్రసాద్,శేషాద్రి,ముత్తు,సున్నం నరేంద్ర, వల్లెపు నాగేశ్వరావు, మడిపల్లి పోలయ్య, తోగర్త వెంకటేశ్వరావు, పిట్టల లాలు, తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థకు చెక్‌డ వనపర్తిలో ఆపరేషన్ స్మైల్ XII విజయవంతం

- 58 మంది బాల కార్మికుల విముక్తి 20 కేసులు నమోదు, కఠిన చర్యలపై ఎస్పీ హెచ్చరిక
- బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు
- ఆపరేషన్ స్మైల్ XII విజయవంతంగా నిర్వహించిన బృందానికి ఎస్పీ అభినందనలు

వనపర్తి జిల్లా, ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక):



బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా 01-01-2026 నుండి 31-01-2026 వరకు వనపర్తి జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో చేపట్టిన ప్రత్యేక కార్యక్రమమే "ఆపరేషన్ స్మైల్ XII" అని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజాన్ని పట్టిపీడిస్తున్న తీవ్రమైన సమస్యలలో బాల కార్మిక వ్యవస్థ ఒకటని పేర్కొన్నారు. 5 నుంచి 14 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలను కార్మికులుగా పని చేయించడం వారి ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నట్లేనని స్పష్టం చేశారు. వ్యవసాయం, గనులు, తయారీ, నిర్మాణ రంగం, పరిశ్రమలు, కర్మాగారాలు, హోటళ్లు, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, మెకానిక్ షాపులు, ఇటుక బట్టీలు, పౌల్ట్రీ ఫారాలు, బిక్షాటన వంటి అనేక రంగాల్లో బాలలు కార్మికులుగా పనిచేస్తుండటం ఆందోళనకరమని తెలిపారు. బాల కార్మికులుగా కొనసాగడం వల్ల పిల్లలు సరైన విద్య, ఆరోగ్యం, భవిష్యత్తులో ఉన్నత జీవితం గడిపే అవకాశాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి పోటీ ప్రపంచంలో రాణించాలంటే విద్యతో పాటు సరైన పోషకాహారం, ఆటలలో చురుకుదనం, తోటి పిల్లలతో పోటీపడే సామర్థ్యం అవసరమని, ఇవన్నీ బాల కార్మిక వ్యవస్థ కారణంగా దూరమవుతున్నాయని తెలిపారు. సరైన మార్గదర్శకత్వం, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సహకారం లేకపోవడం వల్ల కొంతమంది చిన్నారులు నేరాల వైపు మళ్లే ప్రమాదం కూడా ఉందని హెచ్చరించారు. నేటి బాలలే రేపటి పౌరులని, చిన్నారులే దేశ భవిష్యత్తుకు పునాదులని పేర్కొన్న ఎస్పీ, హైటెక్ యుగంలోనూ బాల కార్మిక వ్యవస్థ చిన్నారుల బాల్యాన్ని నాశనం చేస్తోందని అన్నారు. బాల కార్మికులు లేని, ఆరోగ్యవంతమైన పిల్లలతో కూడిన సమాజమే నిజమైన అభివృద్ధికి చిహ్నమని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థకు ప్రధాన కారణాలుగా పేదరికం, నిరక్షరాస్యత, తక్కువ ఆదాయం, కనీస అవసరాలు తీరని పరిస్థితులను పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థ అనే కబంధ హస్తాల నుంచి చిన్నారులను విముక్తి చేయాలనే లక్ష్యంతో 2014 నుండి ప్రతి సంవత్సరం జనవరి నెలలో "ఆపరేషన్ స్మైల్", జూలై నెలలో "ఆపరేషన్ ముస్కాన్" కార్యక్రమాలను పోలీస్ శాఖ పకడ్బందీగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా బాలలను పనిస్థలాల నుంచి రక్షించి పాఠశాలల్లో చేర్చడం, తప్పిపోయిన పిల్లలను తల్లిదండ్రుల చెంతకు చేర్చడం జరుగుతోందని వివరించారు. ఎవరైనా బాల కార్మికులు కనిపించినా లేదా బాలలు పనిచేస్తున్నట్లు సమాచారం ఉన్నా చైల్డ్‌లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 లేదా అత్యవసర నెంబర్ 112కు ఫోన్ చేసి తెలియజేయాలని ప్రజలను కోరారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను వెట్టిచాకిరి, బలవంతపు బిక్షాటన, కిరాణా దుకాణాలు, మెకానిక్ షాపులు, హోటళ్లు, ఇటుక బట్టీలు, పౌల్ట్రీ ఫారాలు తదితర ప్రదేశాల్లో పని చేయించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ఈ సంవత్సరం ఆపరేషన్ స్మైల్ XIIలో భాగంగా బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై 20 కేసులు నమోదు చేసి, 55 మంది బాలలు, 02 మంది బాలికలు మొత్తం 58 మంది బాల కార్మికులను రక్షించి విముక్తి కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పోలీస్ శాఖతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ హృదయ పూర్వకంగా అభినందించారు.

# విద్య జీవితాన్ని మార్చే ఆయుధం





- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 1

విద్య జీవితాన్ని మార్చే ఆయుధం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.ఆదివారం జిల్లాలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 16 షెడ్యూల్డ్ కులాల వసతి గృహాలలో 10వ తరగతి చదువుతున్న 212 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ తరగతులను కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించి, పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, భారత రాజ్యాంగ శిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల అలంకరణ గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్య అనేది జీవితాన్ని మార్చే ప్రధాన ఆయుధమని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని సూచించారు. 10వ తరగతిలో వచ్చే మార్కులు మాత్రమే జీవిత విజయానికి కొలమానం కాదని, నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించి సమాజంలో స్థిరపడినప్పుడే నిజమైన విజయాన్ని పొందినట్టు అవుతుందని తెలిపారు.విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వము ఎస్సీ విద్యార్థుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వార్డెన్ల సూచనలను పాటిస్తూ నిరంతర కృషితో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ ప్రేరణ, శిక్షణ తరగతుల ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరిగి, మెరుగైన విద్యా ఫలితాలు సాధించేందుకు దోహదపడుతాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం సబ్జెక్టు నిపుణులు విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలకు సంబంధించిన ముఖ్యమైన బోధన అంశాలపై శిక్షణ అందించారు. ప్రతి సబ్జెక్టులో ముఖ్యమైన అధ్యాయాలు, ప్రశ్నల రూపకల్పన, సమయ నిర్వహణ, పరీక్షలలో మార్కులు ఎలా సాధించాలి అనే అంశాలపై వివరంగా బోధించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ, పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించే విధంగా మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎ. శ్రీలత, సహాయ సంక్షేమ అధికారులు కొప్పుల హనుమంతరావు, సిహెచ్. అక్షయ్, జిల్లాలోని వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది ఆర్.వి.ఆర్. ప్రసాద్, నరసింహారావు, సాయి చరణ్, నాగలక్ష్మి బోధన సిబ్బంది తారాచంద్, మోహన్ రావు, దస్తగిరి, బి.వి.ఎల్. కుమార్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## పండు వారి నుతన వస్త్రాలంకరణ వేడుక కార్యక్రమంకి హాజరు అయి చిరంజీవిని ఆశీర్వదించిన జిల్లా బి.ఆర్.ఎస్ నాయకులు



తెలంగాణ పత్రిక దమ్మపేట ఫిబ్రవరి 01

అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం ధురధపాడు గ్రామం లో పండు మల్లేశ్వరరావు- సుజాత దంపతుల కుమార్తె చిరంజీవి పండు మీనాక్షి నుతన వస్త్రాలంకరణ వేడుక కార్యక్రమంకి హాజరు అయి చిరంజీవిని ఆశీర్వదించిన జిల్లా బి.ఆర్.ఎస్ నాయకులు సోయం వీరభద్రం, రావు జోగేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు ,గాజుబోయిన ఏసుబాబు, తుమ్మల లక్ష్మణ్ రావు యార్లగడ్డ శ్రీనివాసరావు, ప్రజాపంథ నాయకులు అమర్లపూడి రాము,పండు శివ,బి.ఆర్.ఎస్ యువజన నాయకులు కాకా శివ శంకర్ ప్రసాద్,తాటి.రవికుమార్ ,రాజనీతి శాస్త్ర అధ్యాపకులు వాడే వీరస్వామి పలువురు పాల్గొన్నారు.

## బిఆరెస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం.



కొడిమ్యాల, ఫిబ్రవరి 01(తెలంగాణ పత్రిక, ప్రతినిధి).

చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాల మండల కేంద్రంలో బిఆరెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున రాష్ట్ర ప్రభుత్వం పై నిరసన తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. మండల నాయకులు మాట్లాడుతూ కెసిఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడం అప్రజాస్వామికంగా ఉన్నందున రాజకీయ కక్ష వేధింపులకు నిరసనగా మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ని సిట్ విచారణకు పిలవడం ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్య అని బిఆర్ఎస్ పార్టీ కొడిమ్యాల మండలం అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు లు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. సుదీర్ఘ పోరాట అనంతరం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, దశాబ్ద కాలం పాటు అభివృద్ధి పథంలో నడిపించిన మహోన్నత నాయకుడిపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందుల కు గురిచేయాలని చూడటం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని మండి పడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చు కోవడానికి, ప్రజల దృష్టిని మళ్లించడానికే ఇటువంటి కుట్రలకు తెరలేపిందని విమర్శించారు. తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్న కేసీఆర్ ని ఇబ్బంది పెట్టాలని చూస్తే బిఆర్ఎస్ శ్రేణులు చూస్తూ ఊరుకోబోవని, ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలపై పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమం లో భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్ నాయకులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 1



కెసిఆర్ కి సిట్ నోటీసులు అందజేయడాన్ని నిరసిస్తూ, ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ పిలుపు మేరకు ఆదివారం రోజున మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వెంకట స్వామి గౌడ్ మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కోలేక వ్యవస్థలను పూర్తిగా దుర్వినియోగం చేస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకుల పై కేసులు పెడుతూ పైశాశిక ఆనందం పొందుతున్నారని ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటిదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసీఆర్ ని వ్యక్తిగతంగా అగౌరవపరచడమే ఏకైక లక్ష్యంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, చట్టాలను సైతం లెక్కచేయకుండా న్యాయవ్యవస్థను కించపరుస్తూ సిట్ నోటీసుల పేరుతో దుర్మార్గంగా వ్యవహరిస్తోందని అన్నారు. నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రశీ కోసం నిర్విరామంగా పోరాటం చేసి రాష్టాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత కేసిఆర్ అని అలాంటి కేసీఆర్ ను పట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడు తున్నారని ఇలాంటి వాటిని సమాజం హర్షించదని ఇగ నుంచి అయినా పద్ధతి మార్చుకోకపోతే ప్రజలే గట్టి గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ గుట్ట వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవం



**రాయికల్ ఫిబ్రవరి 1(తెలంగాణ ప్రతిక):**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామా శివారులోని అడవిలో గల గుట్టలో స్వయంభువుగా వెలసిన శ్రీ గుట్ట వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవాన్ని ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఆదివారం రోజున గ్రామస్తులు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. రేగుంట సాతారం, రామారావు పల్లె, గుండంపల్లి ,గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.. చిన్న పెద్ద లేకుండా అందరూ గుట్ట పైకి వెళ్లి స్వామివారిని దర్శనం చేసుకున్నారు.. అనంతరం భక్తులకు అన్నదానము నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రి గౌడ్, మాజీ సర్పంచ్లు మరిపెల్లి నారాయణ గౌడ్, సామల్ల లావణ్య వేణు, వార్డు సభ్యులు,నాయకులు మోర హనుమాన్లు, ఏనుగు మల్లారెడ్డి, కాటిపెల్లి గంగారెడ్డి, కొమ్ముల ఆదిరెడ్డి, మిట్టపల్లి రాంరెడ్డి, మద్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్, కొప్పెల మైపతి రెడ్డి,పుట్టుకం రాజారెడ్డి, ఓరగంటి లక్ష్మణ్, నాగిరెడ్డి నర్సారెడ్డి, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ గ్రామ సర్పంచ్ ను సన్మానించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



**సదాశివపేట ఫిబ్రవరి 1 (తెలంగాణ పత్రిక )**

సదాశివపేట మండలంలోని ఆత్మకూర్ గ్రామ పంచాయతికి సంబందించిన వడ్ల నిఖిత బింబా ధర్ చారిని సర్పంచ్ ఎన్నికలలో భారీ విజయం సాధించిన సందర్భంగా పి.ఎం.ఆర్ గణేష్ మండపం వద్ద ఉషా కిరణ్ యూత్ మరియు 12 వ వార్డు ప్రజలందరి తరపున బింబాధర్ చారిని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు ప్రజలు పద్మ మాణిక్యం, మేకల సంగన్న, ఫయాజ్, అనిల్, హరీష్,అంజనేయులు గౌడ్,చీలం సురేష్, షకీల్, చోటు, జబ్బార్, నర్సింలు, గుణాకర్, వడ్ల ప్రకాష్,సోమ శంకర్, యెన్నం లక్ష్మణ్, మొదలగు వారు పాల్గొన్నారు.

## రాయికల్ పట్టణ మండల గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమాలు







**రాయికల్ ఫిబ్రవరి 1 (తెలంగాణ ప్రతిక ):**

కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాజకీయ వేధింపులకు నిరసనగా జగిత్యాల జిల్లా రాయికల్ మండల, పట్టణ శాఖ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి మరియు మండలలోని రామాజీపేట, ఇటిక్యాల, కట్కాపూర్, చింతలూరు, మూటపల్లి, కొత్తపేట, సింగారావుపేట్ మిగతా అన్ని గ్రామాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహించి, సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రాయికల్ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ మాట్లాడుతూ కేసీఆర్ ని సిట్ విచారణకు పిలవడం అనేది పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్య అని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన కేసీఆర్ ప్రజాదరణను తట్టుకోలేకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి నిరంకుశ, ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. ప్రజా సమస్యల పై దృష్టి పెట్టాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికల్లో ఎదురైన పరాభవాన్ని కప్పిపుచ్చుకోవడానికి బీఆర్ఎస్ నాయకుల పై అక్రమ కేసులు, నోటీసులతో భయ భ్రాంతులకు గురి చేస్తోందని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, అధికార దుర్వినియోగానికి పరాకాష్ట అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరంతరం పోరాటం చేస్తాయని హెచ్చరించారు. కేసీఆర్ పై జరుగుతున్న రాజకీయ వేధింపులను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ క్షమించరని, తగిన సమయంలో కాంగ్రెస్‌కు గట్టి బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో మండల గ్రామాల అధ్యక్షులు మరియు పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు కేసులతో బెదిరింపు రాజకీయాలు కాంగ్రెస్ వైఫల్యాలకు ఇదే నిదర్శనం

**– కేసీఆర్ పై బురదజల్లితే ప్రజలు ఊరుకోరు మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి**

**సదాశివపేట, ఫిబ్రవరి 1, (తెలంగాణ పత్రిక)**

తమ పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు కేసులు, విచారణల పేరుతో బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతోందని మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు అమలు కాని హామీలు ఇచ్చి మోసం చేసిన రేవంత్ సర్కార్, మరోవైపు అడ్డగోలు అవినీతి కుంభకోణాల్లో మునిగిపోయి తమ బండారం బయటపడుతుందనే భయంతోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై బురదజల్లే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్‌ను ఎస్ఐటీ విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ టీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు సదాశివపేటలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో బిక్షపతి పాల్గొని ప్రసంగించారు. తమ పాలనా లోపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు విచారణల పేరుతో కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం అత్యంత కక్షసాధింపు చర్యగా అభివర్ణించారు. పదేళ్ల పాలనలో అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసి తెలంగాణ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న కేసీఆర్‌ను తప్పుడు కేసులు, బెదిరింపులతో తొలగించడం అసాధ్యమని స్పష్టం చేశారు. కేసులు, విచారణల పేరుతో మాజీ ముఖ్యమంత్రిని ఇబ్బందులకు గురిచేసి సీఎం రేవంత్ రెడ్డి రాక్షసానందం పొందుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజల



మనసుల్లో చెరగని ముద్ర వేసిన కేసీఆర్‌ను వేధిస్తే ప్రజానీకం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఈ అరాచకాలను తెలంగాణ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చింత సాయి, సఫాన్ దేవ్, చీల మల్లన్న, అంజయ్య సెట్‌తో పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణకు ద్రోహం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో సీఎం చేస్తున్నటువంటి అరాచక పాలనపై బి ఆర్ఎస్ అభ్యర్థులు మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమకారుడు చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో నిరసన కార్యక్రమాలు తెలపడం జరిగినది. నల్ల జెండాలు నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో పాల్గొన్నటువంటి ప్రజలకు అందరికీ అభినందనలు తెలియజేశారు. ఆరు గ్యారెంటీలని ఆరు మోసాలు చేసినటువంటి ఆయనను. 420 మోసాలు చేసినటువంటి 420 మనిషిని ఏమనాలని సిద్ధ ప్రభాకర్ తెలిపారు. ఇలాంటప్పుడు ప్రజలు ప్రతినిధులు అందరూ ఒకటే ఆయనకు మాట్లాడే పరిస్థితిలో లేరని తప్పకుండా మున్సిపల్ ఎన్నికల్లో గెలిచే అవకాశం మా యొక్క జెండా ఎగురుతుందని ఆయన తెలియజేశారు. ఇట్లాంటప్పుడు ప్రతి మనిషి ప్రతి వ్యక్తి ఆలోచించుకునే సమయం కూడా ఇవ్వాలి మనం అలాంటప్పుడు ప్రజలు ఎవరికి మేలు చేశారు అని బాటలో నడవాలని తెలిపారు. మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెక్కిన రేవంత్ రెడ్డిని ఏమని చెప్పాలో అర్థం కావడం లేదని ఆయన ఎదవ చేశారు. ప్రతి మాటలో తప్పుగా మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నటువంటి రేవంత్ రెడ్డిని గద్దె దించే విధంగా ప్రజలు మేలుకోవాలని తెలియజేశారు. ఆరోగ్యాలంటే 420 అభయాసం ఆగం అన్నిట్లోనూ ఆగమైనటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దదించేందుకు టిఆర్ఎస్ ధీనులు



సిద్ధమవుతున్నారని ఆయన తెలియజేశారు. పోలీసులు కూడా వారికి సహకరించడం సూచనీయమని ఆయన తెలియజేశారు. దిష్టిబొమ్మను తలకాయ పెడదామంటే పోలీసులు తీసుకెళ్లి పడేయడం ఆలోచిత విధ్వంసకర ప్రకటనాని ఆయన తెలిపారు. పోలీసులు కూడా సీఎంకు ఉత్తసు పలుకుతున్నారని ఆయన తెలియజేశారు. మన పని మనం చేసుకుంటూ పోతే మనమే గెలుస్తామని ఆయన తెలియజేశారు బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నంతవరకు ప్రజలకు డొక ఉండదని అలాంటప్పుడు ఎవరు భయపడే అవసరం లేదని ఆయన తెలియజేశారు.

## రాజకీయ కక్షతోనే బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పై తప్పుడు కేసులు

**– సిట్ విశారణకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో బీఆర్ఎస్ నిరాశన**

**చిలుకూరు ఫిబ్రవరి 01: ( తెలంగాణ పత్రిక )**

మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో గౌరవ మాజీ ఎమ్మెల్యే కోదాడ పార్టీ ఇన్చార్జి బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు అక్కినపల్లి జానకి రామాచారి ఆధ్వర్యంలో, ఆదివారం ర్యాలీ నిర్వహించి నల్ల జెండాలతో నిరసన, రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో ప్రతిపక్షాన్ని భయపెట్టే ప్రయత్నాలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు అవమానం అని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ పై సిట్ అధికారుల దర్యాప్తు ప్రభుత్వ దివాలకోరు తనానికి నిదర్శనం అని రేవంత్ రెడ్డి ప్రజల సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు ఈ డైవర్షన్ పాలిటిక్స్ అని అన్నారు. ప్రజల తరపున గట్టిగా మాట్లాడుతున్న,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని, మాజీ మంత్రి హరీష్ రావుని, మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ ని ఎదుర్కోలేక,ఇప్పుడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై అక్రమ కేసులతో దాడి చేయడం ఈ ప్రభుత్వ భయానికి నిదర్శనం అని, చట్టం, న్యాయవ్యవస్థలపై మాకు పూర్తి గౌరవం ఉందన్నారు. మంత్రులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ నీతిమాలిన పనులకు పాల్పడుతున్నారు. ఇది స్కీముల ప్రభుత్వం కాదు, స్కాముల ప్రభుత్వం.. ప్రజలు ఎప్పుడో గమనించారు అని,మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టి బుద్ధి చెబుతారు అని ఆయన అన్నారు. కేసీఆర్ పై సిట్



అధికారులు అత్యుత్సాహం చూపిస్తున్నారు అని ఆయన అన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మా నాయకుల పై లేని కేసులు పెట్టి డైవర్ట్ చేయడానికి ప్రయత్నిస్తుంది ఈ ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీపీ కొండా అన్నపూర్ణ, మాజీ జడ్పీటీసీ భట్టు శివాజీ నాయక్, జడ్పీ కో ఆప్షన్ ఆప్షన్ షేక్ జానిమియా,పిఏసియస్ మాజీ చైర్మన్ అల్సకాని జనార్దన్, తాళ్లూరి శ్రీనివాస్, ఉపసర్పంచ్ బెల్లంకొండ నాగయ్య, షేక్ పాషా, వాసు, రవీందర్ నందలాల్, శంకర్, నాగేంద్ర, హరిబాబు, పిచ్చయ్య, మాదారపు శ్రీనివాస్, షాకీర్, అల్లి వీరబాబు, లింగయ్య,ముత్తాయ్య, సైదమ్మ, మోహనరావు, నర్సయ్య, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ , ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ విజయవంతం



**చిలుకూరు ఫిబ్రవరి 01:( తెలంగాణ పత్రిక )**

మండల కేంద్రంలోని కవిత జూనియర్ కళాశాలలో ఆదివారం ఏఐఎస్ఎఫ్ , ఏఐవైఎఫ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ కార్యక్రమం విజయవంతమైనట్లు ఆయా సంఘాల జిల్లా బాధ్యులు చేపూరి కొండలు, తమ్మనబోయిన నరేష్‌లు తెలిపారు. ఇట్టి టాలెంట్ టెస్ట్ కు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి 887 మంది విద్యార్థులు హాజరైనట్లు వారు తెలిపారు. టాలెంట్ టెస్ట్ ప్రారంభానికి ముందు సిపిఐ సీనియర్ నాయకులు కస్తూరి సైదులు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ అంబాల వెంకటి చేతుల మీదుగా ప్రశ్నాపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ టాలెంట్ టెస్టులు విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికితీయటానికి దోహదపడతాయని అన్నారు. టాలెంట్ టెస్ట్ నిర్వాహకులు చేపూరి కొండలు,తమ్మనబోయిన నరేష్ లు మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షలు అంటే



భయాన్ని తొలగించడం కోసం, త్వరలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేయడం కోసం వారిని ఇప్పటినుండే ఉన్నత చదువులకు,ఉద్యోగాలకు సంబంధించిన పోటీ పరీక్షలకు సంసిద్ధం చేయడం కోసం ఇట్టి టాలెంట్ టెస్ట్ ను నిర్వహించామని, టాలెంట్ టెస్టు విజేతలకు ఈనెల 5వ తేదీన బహుమతులు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు కెమిస్ట్రీ వెంకటేశ్వరరావు, కవిత జూనియర్ కళాశాల కరస్పాండెంట్ మాదాల శ్రీధర్, సిపిఐ నాయకులు చిలువేరు ఆంజనేయులు, సిరాపరపు శ్రీనివాస్ రావు, విష్ణు భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు కొల్లు శ్రీనివాస్, ఎస్ టియు నాయకులు కొండ వెంకయ్య, ఏఐవైఎఫ్ చిలుకూరు మండల అధ్యక్ష కార్యదర్శులు అనంతల రాము, కడారు మధు, గోసు వెంకటేష్ ,సాకి నరేష్, దేగ వీరన్న, కొల్లు శ్రీకాంత్ , వెంకటలక్ష్మి, సాయివర్షిత, అనుష ,నిక్షిత, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ కు సిట్ నోటీసులు పంపిన నేపథ్యంలో నిరసన కార్యక్రమాలు





కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి1(తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చిన తెలంగాణ జాతిపిత కేసీఆర్కు నోటీసులు ఇవ్వడం అంటే తెలంగాణ ప్రజలకే నోటీసులు ఇచ్చినట్టు భావిస్తామన్నారు. మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కు సిట్ నోటీసులు పంపిన నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్ కరీంనగర్, మానకొండూర్ లో జీవీ రామకృష్ణ రావు ఆధ్వర్యంలో ఆదివారం రోజున కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్ వద్ద నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలసి వారు రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేస్తూ నోటీసులు పంపడాన్ని తీవ్రంగా ఖండించారు.. రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలుగు సీరియల్ లాగా రోజుకో నోటీసులు రోజుకొకరికీ చొప్పున పంపిస్తూ కాలం వెలదీస్తూ పాలనను మర్చిపోయారని మండిపడ్డారు. కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు ఎప్పుడైతే అవినీతిలో కూరుకుపోతాయో అప్పుడే ఇలాంటి నోటీసులు విచారణల పేరిట ప్రజల దృష్టి మరల్చేందుకు నాటకానికి తెరదీస్తారు అన్నారు. ఒకసారి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో, మరోసారి సర్పంచ్ ఎన్నికల్లో, ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో ఇలా కేవలం ఎన్నికలప్పుడే నోటీసులు పంపడం తద్వారా బిఆర్ఎస్ పార్టీ నాయకులు అప్రమత్తంగా ఉండకుండా, డైవర్షన్ పాలిటిక్స్ చేయడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కు అలవాటుగా మారిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కి రాష్ట్ర మంత్రులకు ఫోన్ టాపింగ్ ల తో సంబంధం ఉండదని.. కేవలం రాష్ట్ర ప్రజల దృష్ట్యా ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు శాఖ సంబంధించిన అధికారులు మాత్రమే ఫోన్ టాపింగ్ చేస్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ టీంలో అప్పుడు ఇంటిలిజెన్స్ విభాగంలో పనిచేసిన అధికారులే ఉన్నారని మొదటగా వారికి నోటీసులు పంపాలని రేవంత్ రెడ్డికి సూచించారు. కెసిఆర్ మీద కక్ష సాధింపు ధోరణితోనే నోటీసులు పంపుతున్నారన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఉవ్వెత్తున ఎగిస్తుందని ఇంటిలిజెంట్ ద్వారా సమాచారం తెచ్చుకొని నిర్వీర్యం చేయాలని ఉద్దేశంతోనే నోటీసులు విచారణల రోజుకో కార్యక్రమం ప్రభుత్వం చేపడుతుందని మండిపడ్డారు. ప్రభుత్వాల అవినీతినీ ఎప్పటికప్పుడు బయటకు తీస్తామని హెచ్చరించారు. దేశ ప్రధానే కెసిఆర్ ను ఏం చేయలేకపోయారని.. ఇక రేవంత్ రెడ్డి ఏం చేస్తారని విమర్శించారు. గతంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా చంద్రబాబు నాయుడును ఇలాగే ఇబ్బంది పెట్టాడని ప్రజలు జగన్మోహన్ రెడ్డికి ఎన్నికల్లో ఏవిధంగా తీర్పు ఇచ్చారో దారిని చూసైనా సిగ్గు తెచ్చుకోవాలని రేవంత్ రెడ్డికి సూచించారు. 3 ఏళ్ల తరువాత రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కేవలం 9 సీట్లే వస్తాయని జోష్యం చెప్పారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆణిముత్యం బయటకు వస్తారన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే గంగుల వెంట మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బి ఆర్ ఎస్ పార్టీ నాగర శాఖ అధ్యక్షులు చల్లా హరిశంకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేవరుప్పులలో బిఆర్ఎస్ నిరసన ధర్నా

- జనగామ-సూర్యాపేట రహదారి పై బైఠాయింపు
- కెసిఆర్ ను టచ్ చేస్తే అగ్నిగుండమే.. బిఆర్ఎస్ నేతలు

దేవరుప్పుల, ఫిబ్రవరి 1 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

ఉద్యమ నేత, తెలంగాణ సాధకుడు, తొలి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్కు సిట్ నోటీసులు ఇవ్వడం పై దేవ రుప్పులలో బిఆర్ఎస్ గర్జించింది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఆదివారం శ్రేణులు నల్ల కండువాలు, నల్ల బ్యాడ్జీలు ధరించి దేవరుప్పుల చౌరస్తా నుంచి నిరసన ర్యాలీ చేపట్టారు. జనగామ-సూర్యాపేట జాతీయ రహదారిపై నిరసన ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామ్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తీగల దయాకర్, చింత రవి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు బసవ మల్లేశం, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆనంతోజు కృష్ణమూర్తి మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా కేసీఆర్ నిలిపాడన్నారు. కెసిఆర్ పై కాంగ్రెస్ కక్షపూరిత ఇబ్బందులకు గురి చేస్తున్నదని మండిపడ్డారు. కెసిఆర్ ను టచ్ చేస్తే రాష్ట్రమంతా అగ్నిగుండంగా మారిపోతుందని హెచ్చరించారు. రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చిన రెండున్నర ఏళ్లలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. హ్యాపీగా పాలన చేసుకోకుండా కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లకు సిట్ పేరుతో నోటీసులు ఇస్తూ బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. ఇలాంటి బెదిరింపులకు బిఆర్ఎస్ పార్టీ భయపడదన్నారు. రాష్ట్రం కోసం ఉద్యమాలు చేసిన క్రమంలోని తాము కేసులకు భయపడలేదన్నారు. వెంటనే కెసిఆర్ పై అంటించిన సీట్ నోటీసులు వాపస్ తీసుకోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి చేతనైతే ఇచ్చిన హామీలు అమలుపరచడంలో శ్రద్ధ చూపాలన్నారు. రెండేళ్ల పాలనను ప్రజలు



గమనిస్తున్నారని, మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బుద్ధి చెప్పినా కూడా సిగ్గు రావటం లేదన్నారు. ఈ మునిసిపాలిటీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ ఘన విజయం సాధిస్తుందన్నారు. అమలు కానీ 420 హామీలు, ఆరు పథకాల హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన పట్ల ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని, రానున్న రోజుల్లో సర్కార్ పతనం ఖాయమని, రేవంత్ ప్రభుత్వం కూలిపోతుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు కొల్లూరు సోమయ్య, ఏల సుందర్, కారు పోతుల బిక్షపతి, ఆలకుంట్ల యాదగిరి, బసవ వెంకన్న, వంగ అర్జున్, కత్తుల సోమిరెడ్డి, కొత్త జలంధర్ రెడ్డి, కూతాటి నరసింహులు, ఇంటి సంజీవరెడ్డి, ఇంటి మల్లారెడ్డి, మేకల సంపత్, వంగ అర్జున్, గండిపల్లి యాకయ్య, గడ్డం స్వామి, గోపాల్ దాస్ మల్లేష్, బబ్బురి యాదగిరి, ఇనుముల రంగయ్య, సుడిగెల హనుమంతు, బండి నరసింహులు, దుర్గారెడ్డి, మూడ రవి, రాజన్న, పలు గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సోషల్ మీడియా నాయకులు, గ్రామ కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు, గ్రామాల ఇన్చార్జీలు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల కన్నా మీరే గొప్పవారు: త్రివేణి విద్యార్థులకు 'సక్సెస్ మంత్ర'






- పదో తరగతి విద్యార్థులకు భారీ మోటివేషన్ క్లాస్ ర్యాంకర్లకు ఘన సన్మానం

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 1 తెలంగాణ పత్రిక

"పరీక్షలు మీ జీవితాన్ని నిర్ణయించేవి కావు.. మీ ప్రతిభను చాటే ఒక మెట్టు మాత్రమే. ఆత్మవిశ్వాసం ఉంటే ఏ శిఖరాన్నైనా అధిరోహించవచ్చు" అని ప్రముఖ సైకాలజిస్ట్, త్రిపుల్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ డాక్టర్ వంగిపురం శ్రీనాథాచారి అన్నారు. త్రివేణి టాలెంట్ స్కూల్స్ (హైదరాబాద్ జోన్) ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థుల కోసం You Are Higher Than Your Elam అనే వినూత్న మోటివేషన్ కార్యక్రమం ఇస్నాపూర్లోని బాలాజీ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.

### గత విజేతలకు గౌరవం కాబోయే విజేతలకు స్ఫూర్తి

ఈ సందర్భంగా మార్చి2025 ఎస్ఎస్సీ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన 25 మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం 2026 పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని నిర్వాహకులు తెలిపారు.

### ముఖ్య అతిథుల సందేశాలు

డాక్టర్ వంగిపురం శ్రీనాథాచారి మాట్లాడుతూ, పరీక్షల సమయంలో ఒత్తిడిని ఎలా జయించాలి, ఏకాగ్రతను ఎలా పెంపొందించుకోవాలి, ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. "లక్ష్యం వైపు అడుగులు వేసేటప్పుడు భయం కాదు.. భరోసా ఉండాలి" అని ఆయన పిలుపునిచ్చారు. త్రివేణి టాలెంట్ స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు, క్రమశిక్షణ గల విద్యార్థుల సమిష్టి కృషితో ఈ ఏడాది త్రివేణి స్కూల్స్ గత రికార్డులను అధిగమిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజీఎం రవికుమార్ మాట్లాడుతూ, గత విజేతలను సన్మానించడం ద్వారా ప్రస్తుత విద్యార్థుల్లో పోటీ తత్వం, గెలవాలనే కసి పెరుగుతుందని, ఇది అరుదైన మరియు అభినందనీయమైన కార్యక్రమమని కొనియాడారు.

### కార్యక్రమ విశేషాలు

ఈ కార్యక్రమంలో వివిధ బ్రాంచీల ప్రిన్సిపల్స్, సెంట్రల్ టీం సభ్యులు, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకుంటూ, మరింత ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధమవుతామని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం- ఎమ్మెల్యే జారె



అశ్వారావుపేట ఆర్ సి, ఫిబ్రవరి1, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే జారె ఆది నారాయణ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, సీపీఎం పార్టీలు బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా వివిధ వార్డుల్లో పర్యటిస్తూ ప్రజలను హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రచారంలో భాగంగా 5వ వార్డు అభ్యర్థి కొట్టే నాగ సునీత, 13వ వార్డు అభ్యర్థి షేక్ రెహానా, 9వ వార్డు అభ్యర్థి కారం కనకదుర్గల విజయాన్ని కాంక్షిస్తూ ఎమ్మెల్యే ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకున్నారు. ఇంటింటి ప్రచారంలో పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూడ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 22 వార్డులను సమానంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను పరిష్కరించే పాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేస్తూ, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. మున్సిపాలిటీ భవిష్యత్ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీకి మద్దతు అవసరమని కోరారు.

# అందుబాటులోకి వచ్చిన యూరియా (ఎరువుల) కొనుగోలు యాప్



- రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 1

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ యూరియా ఎరువులు కొనుగోలు జిల్లా వ్యాప్తంగా ఈరోజు సాయంత్రం నుండి ఎరువుల కొనుగోలు యాప్ అందుబాట్టులోకి వచ్చింది ఇకపై ఎవరైన రైతులు యూరియా కొనుగోలు చేయాలంటే ఖచ్చితంగా ఎరువుల యాప్ ద్వారానే తమకు కావాల్సిన యూరియా సంచులు ముందుగా బుకింగ్ చేసికోవాలి ఈయాప్ లో జిల్లాలోని మొత్తం ప్రభుత్వ ప్రైవేట్ డీలర్ వద్ద ఉన్న యూరియా సంచులు కనబడును రైతులు తమకు నచ్చిన డీలర్ నందు ఏదైన మండలములో లేక తన సొంత మండలములో యూరియా కొనగోలు చేయవచ్చు ఇట్టి యాప్ గురించి సంబందిత డీలర్ లేద ప్యాక్స్ సహాకార సొసైటీ వద్ద సలహా కేంద్రం యాప్ పైనా సంబందిత వ్యక్తులను ఉంచడం జరిగింది కావున రైతులూ ఇట్టి అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# భీమన్న ఉత్సవాల్లో పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి



మామడ మండల్ రిపోర్టర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 1

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జువ్వాడి శ్రీదేవి గారు స్వగ్రామమైన దిమ్మదుర్తి గ్రామానికి ఆదివాసి నైకాపోడు భీమన్న పండగ ఉత్సవాల్లో పాల్గొన్నారు వారికి ఆదివాసి నైకాపోడు సంఘం వారు స్వాగతం స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు గారు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ భీమ్ రెడ్డి అలాగే మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేసీఆర్ పై సిట్ అధికారుల తీరును నిరసిస్తూ సీఎం దిష్టిబొమ్మ దగ్ధం.




కోదాడ :ఫిబ్రవరి 01(తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ని వ్యక్తిగతంగా అగౌరవ పరచడమే ఏకైక లక్ష్యంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారాన్ని దుర్వి నియోగం చేస్తూ, చట్టాలను సైతం లెక్కచేయకుండా న్యాయవ్యవస్థను కించపరుస్తూ సిట్ నోటీసుల పేరుతో దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. సిట్ అధికారుల తీరును నిరసిస్తూ, ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు కోదాడ మండల పరధిలోని రామ లక్ష్మీపురం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెం అంజిరెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెల్లంకొండ బ్రహ్మం, అన్నెం వెంకట్ రెడ్డి, పాముల రాజశేఖర్, కొప్పుల లక్ష్మారెడ్డి, సోమిరెడ్డి వెంకట్ రెడ్డి, పాముల వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, బుడగసాలు, పాముల రమేష్, జెసిబి రమేష్, మీసాల నాగరాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలన చేతకాక సిట్ పేరుతో అక్రమ విచారణలు కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

- ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై నరోత్తం

జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 1(తెలంగాణ పత్రిక)



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విచారణల పేరుతో నోటీసులు ఇవ్వడం దురు ద్దేశపూరిత రాజకీయాలకు నిదర్శనం వారు నివాసం ఉండేది ఎర్రవల్లిలో అయితే నందినగర్ ఇంటికి నోటీసులు అంటివ్వడం ఒక మాజీ ముఖ్య మంత్రిని ఈ విదంగా అవమానించడం కక్ష్యసాధింపు రాజకీయాలకు నిదర్శనం కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు నోటీసులతో బెదిరింపులతో తెలంగాణ చరిత్రను చేరిపివేయలేరు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించే ప్రతి చర్యకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం కేసీఆర్ ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుందని పాలన చేతగాక ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజల దృష్టి మళ్లించడానికి కేసీఆర్ రాజకీయ వేధింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ జోలికి వస్తే రేవంత్ రెడ్డిని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టడానికి తెలంగాణ సమాజం సిద్ధంగా ఉన్నది అని అన్నారు,సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టడం జరిగింది అందులో భాగంగా ఈ రోజు తెలంగాణ భవన్‌కు చాలా మంది నాయకులు కార్యకర్తలు అభి మానులు తరలివచ్చి నల్ల బ్యాడ్జీలతో నిరసనలు తెలియజేయడం జరిగింది. కేసీఆర్ సిట్ విచారణకు వస్తున్న సందర్భంగా ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై నరోత్తం ఈ రోజు ఉదయాన్నే తెలంగాణ భవన్ కు చేరుకోవడం జరిగింది.

## ముధోల్ లో సంత్ రవిదాస్ మహారాజ్ జయంతి



ముధోల్:02ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లో సంత్ జగద్గురు రవిదాస్ మహారాజ్ 649 జయంతిని ఆదివారం మోచి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తానూర్ బైపాస్ చౌరస్తా వద్ద సంత్ రవిదాస్ మహారాజ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడు తూ హిందూ సమాజంలో కులం పేరుతో అసమానతలు, అంటరాని తనం తీవ్రంగా ఉన్న రోజుల్లో తన భక్తి గీతాలు ద్వారా కవితల ద్వారా ఎవరినైనా ప్రశ్నించవచ్చానే ధైర్యా న్ని నింపిన గొప్ప మహనీయుడని అన్నారు. ఆధ్యాత్మికవేత్తల్లో ఒకరైన సంత్ రవిదాస్ మహారాజ్ మోచి కులస్తులకు గురువు కావడం గర్వంగా ఉందన్నారు. ఆయన జీవితాన్ని యువత, మోచి కుల స్తులు ఆదర్శంగా తీసుకోవాలన్నా రు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, వార్డు సభ్యులు ధర్మపురి శ్రీనివాస్, మోచి సంఘం సభ్యులు పద్మారా వు, శ్రీకాంత్, అబ్బయ్య, రవిదాస్, రవి, శ్రీ హరి,గంగాధర్,హరి, శంకర్,నవీన్ పాల్గొన్నారు.

## కెసిఆర్ ను ముట్టుకుంటే తెలంగాణ అగ్నిగుండమే అవుతుంది. రాష్ట్ర కార్యదర్శి దేవేందర్ రెడ్డి



మెదక్ జిల్లా.చిన్న శంకరంపేట. ఫిబ్రవరి 1 (తెలంగాణ పత్రిక)

మాజీ సీఎం కేసీఆర్‌కు సీట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ చిన్నశంకరం పేటలో బీఆర్ఎస్ రాష్ట్రకార్యదర్శి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మెదక్-చేగుంట ప్రధాన రహదారిపై ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వం కావాల ని కక్ష సాధింపులకు పాల్పడుతుందని దేవేందర్ రెడ్డి మండిపడ్డారు. నిరసన కారులు పోలీసుల మధ్య కాసేపు ఉద్రిక్తత నెలకొంది. టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి దేవేందర్ రెడ్డిమాట్లాడుతూ,తెలంగాణ ప్రధాత కేసిఆర్ పై అక్రమ కేసులు పెట్టడాన్ని యావత్ తెలంగాణ ప్రజలు నిరసిస్తున్నారని, కెసిఆర్ ను ముట్టుకుంటే తెలంగాణ అగ్ని గుండమే అవుతుందని హెచ్చరించారు. పార్టీ మండల అధ్యక్షులు పట్లోరి రాజు మాట్లాడుతూ కేసీఆర్ పై సిట్ విచారణ రాజకీయ ప్రతీకారానికి అద్దం పడుతుందన్నారు. నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు. మండల ముఖ్య నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ పై సిట్ నోటీసులు రాజకీయ కక్షసాధింపే

- ఉద్యమ నాయకుడిని నోటీసులతో కట్టడి చేయలేరు
- తెలంగాణ సాధన చరిత్రను విచారణలతో తుడిచేయలేరు
- కక్షసాధింపు రాజకీయాలకు ప్రజలే సమాధానం
- కేసీఆర్ తెలంగాణ గుండెల్లో చిరస్థాయి నాయకుడు

నార్సింగి ఫిబ్రవరి 1 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో మాజీ సీఎం,బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కు సిట్ నోటీసులు అందజేయడాన్ని నిరసిస్తూ ఆదివారం 44వ జాతీయ రహదారిపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సిఎం డౌన్ డౌన్ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సిఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీని దగ్ధం చేశారు. అనంతరం స్థానిక ఎస్సై సృజన సిబ్బందితో అక్కడికి చేరుకొని కార్యకర్తలను సముదాయించి రాస్తారోకో వీరామింప చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే నోటీసులు ఇచ్చారని విమర్శించారు. ప్రజల ప్రజల దృష్టి మళ్లించేందుకే సిట్ నోటీసులు ఇవ్వడం జరుగుతుందని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా టిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను బెదిరింపుల గురిచేస్తూ ఇలాంటి నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ సబితా రవీందర్,మాజీ వైస్ ఎంపీపీ సుజాత,వల్లభాపూర్ సర్పంచ్ జగన్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు బాబు,ఉపాధ్యక్షుడు నవీన్, బీఆర్ఎస్ నాయకులు గొండ స్వామి యాదవ్, చత్రియ నాయక్,ఓం ప్రకాష్ యాదవ్, నరసింగరావు,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వంలోకి నీలం మధు

- చిట్కుల్ పోచమ్మ గుడిలో పూజలతో ప్రచారానికి శ్రీకారం

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 1 తెలంగాణ పత్రిక



మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆదివారం తన స్వగ్రామం చిట్కుల్‌లోని పోచమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ 5, 6 వార్డుల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేసి ప్రతి ఇంటికి సంక్షేమాన్ని చేరువ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని పేర్కొన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో నిర్లక్ష్యానికి గురైన అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతోందన్నారు. నూతనంగా ఏర్పడిన ఇస్నాపూర్ మున్సిపాలిటీకి రాష్ట్ర ప్రభుత్వం 15 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు మంజూరు చేసిందని, వాటితో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి పైప్‌లైన్ పనులు చేపడతామని తెలిపారు. ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో 6వ వార్డు అభ్యర్థి సుంకరి రవీందర్, 5వ వార్డు అభ్యర్థి సంగన్నగారి జ్యోతి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది.

# కేసీఆర్ పై సిట్ విచారణను ఖండిస్తూ పటాన్‌చెరులో బీఆర్ఎస్ నిరసన





పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 1 తెలంగాణ పత్రిక

బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని రామచంద్రాపురం అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమం పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి నేతృత్వంలో జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, కేసీఆర్‌పై జరుగుతున్న విచారణ రాజకీయ కక్షసాధింపు చర్యలలో భాగమని, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిన నాయకుడిని లక్ష్యంగా చేసుకుని ఆధారంలేని ఆరోపణలతో వేధింపులకు గురి చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఇలాంటి అప్రజాస్వామిక చర్యలను బీఆర్ఎస్ సహించదని స్పష్టం చేశారు. ఈ నిరసనలో సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తోంట అంజయ్య యాదవ్, సర్కిల్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కేసీఆర్ పై కొనసాగుతున్న సిట్ విచారణను తక్షణమే నిలిపివేసి, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాటి సత్యనారాయణ, దేవేంద్ర చారి, నర్సింహ, జంగయ్య యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, జైపాల్, అజీమ్, నరేష్, జాన్సన్, మతిన్, వెంకట్ రెడ్డి, జాకిర్, అప్పల భాస్కర్, కుమార్, నర్సింగ్ రావు, కావలి రాములు తదితరులు పాల్గొన్నారు. రానున్న రోజుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నేతలు తెలిపారు.

# బిఆర్ఎస్‌కు భారీ షాక్ కాంగ్రెస్‌లో 300 మందికి పైగా చేరికలు





సదాశివపేట, ఫిబ్రవరి 1, (తెలంగాణ పత్రిక)

సదాశివపేట పట్టణంలోబిఆర్ఎస్ పార్టీని వీడి సుమారు 300 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ చేరికల కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మల జయ ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా కోడూరు శరత్ చంద్ర, మాజీ కౌన్సిలర్ ఎగమామిడి అనంతమ్మ ఆధ్వర్యంలో పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి గారు పార్టీలో చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలు ఆకర్షితులవుతున్నారని, అందుకే పెద్ద సంఖ్యలో నాయకులు కాంగ్రెస్ బాట పట్టుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుంటూ ముందుకు సాగుతోందని కొనియాడారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# మిర్యాలగూడ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 1:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ నియోజకవర్గ సమావేశం కామ్రేడ్ అంజన్న పిల్లి రామలింగం అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ సమావేశానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీ ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో సిపిఐ పార్టీ మిర్యాలగూడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణమైన మద్దతుని తెలియజేస్తుందని వారు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నందున పేద ప్రజల. సంక్షేమం కొరకు పాటుపడుతుందని వారన్నారు. అనేక సంక్షేమ పథకాలు ఇస్తున్నారు కనుక భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సంపూర్ణమైనటువంటి మద్దతును తెలియజేస్తుందని మిర్యాలగూడలో 48వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు సిపిఐ పార్టీ నాయకులు. కృషి చేయాలని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వటం వలన సిపిఐ పార్టీకి కో ఆప్షన్ నెంబర్ ఇచ్చేందుకు ఎమ్మెల్యే అంగీకరించారని వారన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల్ల శ్రీనివాస్, మండల కార్యదర్శి లు జిల్లా యాదగిరి పోలేపల్లి ఉదయ్ కుమార్, మహిళా సమైక్య నాయకురాలు ఎర్రబోతు పద్మ,ఎస్కే షమీం, లింగంపల్లి సైదమ్మ, జముల కోటయ్య, సీనియర్ నాయకులు గజ్జల లక్ష్మీ, నరసింహా రెడ్డి, కత్తుల బిక్షం, పుట్టల నాగయ్య,పేరుపొంగు లక్ష్మయ్య,శుద్ధ బోయిన రాములు, ఏఐఎస్ఎఫ్ నాయకులు జిల్లా యశ్వంత్ పేరుపాక సంతు, తదితరులు పాల్గొన్నారు.




# కెసిఆర్ మీద ఈగ వాలిన ఊరుకోం

- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జూపల్లి భాస్కర్ రావు

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) ఫిబ్రవరి 01

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్కు సిట్ నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జూపల్లి భాస్కర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వెల్దండ మండల కేంద్రంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. వెల్దండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు,జూపల్లి భాస్కర్ రావు మాట్లాడుతూ తెలంగాణ కోసం ఉద్యమించిన నాయకుడు కేసీఆర్ పై ఈగ వాలిన ఊరుకునేది లేదని, ఇది విచారణ కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు చేస్తున్న రాజకీయ ప్రతీకార చర్య అని ఆయన అభివర్ణించారు. చావు నోట్లో తలపెట్టి, సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అనే మొక్కవోని దీక్షతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కేసీఆర్. తన పదేళ్ల పాలనలో మిషన్ భగీరథ, రైతుబంధు, దళితబంధు వంటి పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారు. సబ్బండ వర్గాలను కడుపులో పెట్టుకుని చూసుకున్నారు. అలాంటి నాయకుడిపై అబద్ధాల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు విచారణల పేరుతో వేధించడం దుర్మార్గం అని ధ్వజమెత్తారు.అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్, పాలనా లోపాలను కప్పిపుచ్చుకునేందుకే ఇలాంటి కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. ఇది కేవలం న్యాయాన్ని అపహాస్యం చేయడమేనని, రాజకీయ దురుద్దేశంతోనే ఈ నోటీసులు ఇచ్చారని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైభవంగా ప్రారంభమైన ఎడ్ బిడ్ మల్లన్న జాతర





- చూడముచ్చటగా దేవుని కళ్యాణ మహోత్సవం
- మల్లన్నకు చల్లని అంబళ్ల కార్యక్రమం

ముథోల్, ఫిబ్రవరి 02 (తెలంగాణ పత్రిక)

మండలంలోని ఎడ్ బిడ్ మల్లన్న దేవునికి చల్లని అంబళ్ళను భక్తులు ఆదివారం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.జాతర ప్రారంభమైన రెండవ రోజైన ఎడ్ బిడ్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల నుండి కాకుండా తదితర మండలంలోని గ్రామాల నుండి భక్తులు కాలి నడకతో చల్లని అంబళ్ళు నెత్తిపైన తీసుకవచ్చి మొక్కులు తీర్చుకున్నారు.ఆలయంలో భక్తులు సత్యనారాయణ పూజలు చేశారు. దీంతో జాతర ప్రారంభమైన మొదటిరోజు శనివారం రాత్రి దేవుని కళ్యాణ మహోత్సవం ను వేద పండితుల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది.మల్లన్న దేవుని కళ్యాణం తిలకించేం దుకు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు తరలివచ్చారు. నిర్వాహకులు,గ్రామస్తులు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

# నిరుద్యోగ యువతకు గురుశిష్య హస్తశిల్ప శిక్షణ కార్యక్రమం





- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 1

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం మాదారం గ్రామంలో ఏర్పాటు చేసిన నాయకపోడు మాస్కుల తయారీ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా యూనిట్‌లో తయారవుతున్న నాయకపోడు మాస్కుల తయారీ ప్రక్రియను పరిశీలించి, కళాకారులతో పరస్పరంగా మాట్లాడి వారి అనుభవాలు, సమస్యలు, అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మాదారం గ్రామంలో తయారవుతున్న నాయకపోడు మాస్కులు నాయకపోడు సంస్కృతి, సంప్రదాయ కళలకు రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తీసుకువచ్చాయని తెలిపారు. ఈ సంప్రదాయ హస్తకళను పరిరక్షిస్తూ మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పాటు, మండలంలో ఉన్న నాయకపోడు నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో “గురుశిష్య హస్తశిల్ప శిక్షణ కార్యక్రమం”ను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ఈ శిక్షణ కార్యక్రమం సోమవారం నుండి ప్రారంభమవుతుందని, తొలి దశలో 30 మంది నాయకపోడు నిరుద్యోగ యువతీయువకులతో రెండు నెలలపాటు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణకు హాజరయ్యే ప్రతి శిక్షణార్థికి రోజుకు రూ.300/- చొప్పున స్కాలర్‌షిప్ అందజేయబడుతుందని తెలిపారు. శిక్షణ కాలంలో సంప్రదాయ నాయకపోడు మాస్క్ తయారీతో పాటు నాణ్యత మెరుగుదల, ఆధునిక డిజైన్‌లు, మార్కెటింగ్ అంశాల పై కూడా ప్రాయోగిక అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తయిన అనంతరం శిక్షణార్థులు స్వయం ఉపాధి, ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం ద్వారా అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంప్రదాయ హస్తకళలకు మార్కెట్ అవకాశాలు పెంచడంతో పాటు స్థానిక యువతకు స్థిరమైన ఉపాధి కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి డీఆర్‌డీఏ నుంచి ఏపీఎం ఆర్. ఉపేందర్ పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారని తెలిపారు. మాస్టర్ క్రాఫ్ట్ పర్సన్ అంజన్ కుమార్ శిక్షణను అందిస్తారని, గురుశిష్య విధానంలో ప్రాయోగికంగా నైపుణ్యాలు నేర్పిస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ క్రాఫ్ట్ పర్సన్ అంజన్ కుమార్, డీఆర్‌డీఏ ఏపీఎం రామ్ కుమార్, సీసీ ఉపేందర్, మాస్క్ తయారీ యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం విగ్రహ ప్రతిష్ట కొరకు సమీక్ష సమావేశం




తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 01 ఫిబ్రవరి 2026

మండల పరిధిలోని నాగరాల పాత గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం సమావేశాన్ని ఈరోజు మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైతన్య కల్వదర్శి గౌరవ అధ్యక్షులు, మరియు బి గణేష్ గౌరవ అధ్యక్షులు పాల్గొన్నారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బత్తిని మద్దిలేటి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కీలకమైన అంశాలు చర్చించడం జరిగింది. ముఖ్యంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట ఫస్ట్ సెంటర్లో చేపట్టడం కొరకు సుదీర్ఘంగా చర్చించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని వచ్చే ఏప్రిల్ 14 లోపల నిర్మించి ఆరోజు విగ్రహావిష్కరణ చేసుకునే విధంగా సంఘ సభ్యులు అందరూ వారి సొంత ఖర్చులతో నిర్మించుకోవాలని చర్చించారు. విగ్రహ ప్రతిష్ట కమిటీ వచ్చే ఆదివారం ఉదయం పది గంటలకు సంఘ సభ్యులు అందరూ హాజరై వేసుకోవాలని నిర్ణయించుకోవడం జరిగింది. యువకులతో పాటు గ్రామ పెద్దమనుషులను మహిళలను అందరినీ కలుపుకొని ముందుకు పోవాలని నిర్ణయించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు సి కురుమయ్య, కె మద్దిలేటి, బత్తిని రాజు, గంధం పులేందర్, బొక్కలయ్య, సి భాను కుమార్, శ్రీకాంత్, స్వామి, కే చందు, మోహన్ రాజ్, బి కురుమయ్య, సి రమేష్, బి రాజశేఖర్, ఎస్ మద్దిలేటి, బత్తిని నరసింహ, సి కరుణాకర్, సి నరసింహ, మరియు జెమిని తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెబుతారు

- సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు



చండూరు తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 1

నల్గొండ జిల్లా చండూరు మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.బిఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్యలపై చండూరు మండలం బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఫోన్ టాపింగ్ కేసు పై ఆదివారం కేసీఆర్ సీట్ విచారించి నేపథ్యంలో మండల వ్యాప్తంగా నిరసనలు ధర్నాలు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్నం చేసి ఆందోళన తెలిపారు.రోడ్లపై నిరసన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడం చేతకాక తెలంగాణ ప్రజలను మభ్య పెట్టడానికి రోజుకు ఒక నాటకం ఆడుతున్నారని ఇదేవిధంగా కాంగ్రెస్ సర్కార్ రేవంత్ రెడ్డి కక్షపూరిత చర్యలకు పాల్పడితే రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు వీరికి బుద్ధి చెప్పడం ఖాయమని పలువురు అభిప్రాయపడ్డారు. చండూరు మండలంలోని వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా చలమల్ల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు




చండూరు తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 1

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల కృష్ణారెడ్డి పుట్టినరోజు సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దామర గ్రామంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో,నల్గొండ జిల్లా చండూరు మండల నాయకులు కలసి కృష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు గండు వెంకట్ గౌడ్,పాలకూరి నాగరాజు, వడ్డేపల్లి భాస్కర్,సయ్యద్ జావిద్, వంగూరి యాదయ్య, గండూరి నరసింహ,ఆవుల అశోక్, అనంత నరసింహ, విష్ణు, శ్రీనివాస్ రెడ్డి,నాగేందర్, ఆలేటి నగేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)01/02/26



కొట్టం కాలేజీ గ్రౌండ్ ఆవరణ లో వ్యాయామం చేస్తున్న వాకింగ్ బ్యాడ్మింటన్ సభ్యులను.. కలిసి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని వాకింగ్ చేస్తూ బ్యాడ్మింటన్ ఆడిన బి ఆర్ ఎస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి సీఎం సురేష్..

## రామాపురం ఉద్యోగ మిత్ర మండలి నూతన కమిటీ ఎన్నిక.



చిలుకూరు ఫిబ్రవరి 01:( తెలంగాణ పత్రిక )

చిలుకూరు మండలం రామాపురం గ్రామంలో ఉద్యోగ మిత్ర మండలి మాజీ అధ్యక్షులు వేమూరి జానకి రామ్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించి ఈ సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నికచేయటం జరిగింది. నూతన అధ్యక్షులుగా పాయిలి రమేష్, ప్రధాన కార్యదర్శిగా షేక్. జబ్బార్, ఉపాధ్యక్షులుగా ఆరె నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులను రాజకీయాలకు అతీతంగా గ్రామ ప్రజలను,రాజకీయ ప్రతినిధుల ను, గ్రామ అధికారులను సమన్వయ పరుస్తూ అనేక సేవ కార్యక్రమాలు చేస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పాడుతూ రామాపురం ఉద్యోగ మిత్ర మండలికు గుర్తింపు తెస్తామని నూతన అధ్యక్షులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ జనరల్ సాయి భార్గవ్ ఉపాధ్యాయులు షేక్ రఫి పాల్గొన్నారు.

## 22వ వార్డులో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన



సదాశివపేట, ఫిబ్రవరి 1 (తెలంగాణ పత్రిక)

22వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం విజయలక్ష్మి సుభాష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటిని సందర్శించి, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మాజీ చైర్పర్సన్‌గా పని చేసిన అనుభవం తనకు ఉన్నదని, ఆ అనుభవంతోనే వార్డు అభివృద్ధికి మరింత సమర్థంగా సేవలందించగలనని తెలిపారు. తనకు మరోసారి అవకాశం కల్పించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## పౌర్ణమి అన్నదానానికి విశేష స్పందన



ఇల్లంతకుంట ఫిబ్రవరి 1 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి ఆవరణలో ప్రతినెల పౌర్ణమి సందర్భంగా సుధగోని వంశస్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నాలుగు నెలలుగా విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమం ఇల్లంతకుంట గౌడ సంఘం సహకారంతో నిర్వహించబడుతుంది, ప్రతినెలా పౌర్ణమి రోజున అన్నప్రసాద వితరణ కార్యక్రమం గౌడ సంఘ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటుండటంతో విశేష స్పందన లభిస్తోంది.

## పీహెచ్సీలలోమందులు అన్ని అందుబాటులో ఉండాలి

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 01 ఫిబ్రవరి

పీహెచ్సీలలో మందులన్నీ అందుబాటులో ఉండాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్య అధికారులకు సూచించారు. మెదక్ జిల్లా టేక్మల్ మండల కేంద్రం లోని పీహెచ్సీనీ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మందుల గదిని, రోగుల రుములను, వైద్యుల హాజరు పట్టికలను పరిశీలించారు. ఏ మందులు అందుబాటులో ఉన్నాయో అని అడిగారు. డ్యూటీ డాక్టర్ ఎవరు?రాత్రి వేళలో ఎంతమంది వైద్యులు,సిబ్బంది ఉంటున్నారని వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. .అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని, పరిశుభ్రమైన వాతావరణ ంలో వైద్యం అందించాలని, వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని వైద్య సిబ్బందినీ ఆదేశించారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్షతోనే కేసీఆర్‌కు సిట్ నోటీసులు ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే కాంగ్రెస్ డ్రామాలు



నల్లబెల్లి ఫిబ్రవరి 1 తెలంగాణ పత్రిక

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లబెల్లి మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డా. బానోత్ సారంగపాణి మరియు ప్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ మాట్లాడుతూ.. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని పక్కదారి పట్టిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ప్రతీకార చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఆధారాలు లేని ఫోన్ ట్యాపింగ్ కేసును తెరపైకి తెచ్చి, విచారణ పేరుతో మాజీ సీఎం కేసీఆర్‌ను వేధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ప్రజల దృష్టిని మళ్లించేందుకే సిట్ నోటీసుల డ్రామాకు తెరలేపిందని విమర్శించారు. రైతులు, యువత, మహిళలకు ఇచ్చిన హామీలు ఎక్కడ? ఆరు గ్యారంటీల పరిస్థితి ఏమైంది? అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేని ప్రభుత్వం, కేసీఆర్‌పై తప్పుడు కేసులతో కాలం గడుపుతోందని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి బాటలో నడిచిందని, అదే అభివృద్ధిని ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయాలకు దిగుతోందన్నారు. నోటీసుల పేరుతో భయభ్రాంతులకు గురిచేయాలని ప్రయత్నిస్తే బీఆర్ఎస్ శ్రేణులు ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై పాలన చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం, రాజకీయ డ్రామాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని, ఇలాంటి చర్యలను బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలోనే తిప్పికొడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, క్లస్టర్ ఇంచార్జిలు గందె శ్రీనివాస్ గుప్తా, ఇంగ్లీ శివాజీ తో పాటు అన్ని గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు ,సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ప్రజా ప్రతి నిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల పార్టీ నాయకులు ,అన్ని గ్రామాల గ్రామ పార్టీ నాయకులు, యువజన సంఘాల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కార్పొరేటర్ బన్నాల ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

– పిస్తా హౌస్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 1 తెలంగాణ పత్రిక

కెసిఆర్ ను సీట్ విచారణ పేరుతో రాజకీయ వేదింపులకు గురి చేస్తున్న నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి చిల్కానగర్ డివిజన్లోని పిస్తా హౌస్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఊరేగింపుగా తీసుకెళ్లి దహనం చేయడం జరిగింది. అనంతరం రాస్తారోకో చేసి రేవంత్ రెడ్డి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడే రోజులు వస్తాయని రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ రాస్తారోకో కొనసాగింది. కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి కోకొండ జగన్ పండ్ల కిషన్ జల్లి మోహన్ ముద్ధం శ్రీనివాస్ యాదవ్ రామాంజనేయులు మాస శేఖర్ రవీందర్ గౌడ్ బాలకృష్ణ గౌడ్ మహమూద్ సుందర్ ఎండి హనీఫ్ ఎండి షఫీ ఎండి గౌస్ కుమార్ శ్యామ్ జిల్లాల ప్రవీణ్ బీరప్ప గడ్డ బాలు తేజ శివ నిదాన కవి శ్రీకాంత్ సకినాలు చందు బాలేందర్ నర్సింగ్ నేత మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్ ఫ్లిక్స్ ఫిల్మ్ అకాడమీ వార్షికోత్సవంలో 'బరాబర్ ప్రేమిస్తా' చిత్ర యూనిట్ సందడి







పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 01 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ జీహెచ్‌ఎంసీ పరిధిలోని పీజేఆర్ ఎంక్లేవ్‌లో ఎస్ ఫ్లిక్స్ ఫిల్మ్ అకాడమీ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 'బరాబర్ ప్రేమిస్తా' సినిమా యూనిట్‌తో పాటు పలువురు సినీ ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై సందడి చేశారు. అకాడమీ యజమాని సంతోష్ ఆహ్వానం మేరకు విచ్చేసిన అతిథులను శాలువాలు, బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 'బరాబర్ ప్రేమిస్తా' చిత్ర దర్శకుడు సంపత్ రుద్ర, హీరో చంద్రహాస్, హీరోయిన్ మేఘనా ముఖర్జీ, ప్రముఖ ఆర్జే మరియు బిగ్‌బాస్ ఫేమ్ శేఖర్ బాషా, సినీ దర్శకుడు చల్లా భానుకిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, తక్కువ కాలంలోనే ఎస్ ఫ్లిక్స్ ఫిల్మ్ అకాడమీ విశేష ప్రగతి సాధించడం సంతోష్ పట్టుదలకు నిదర్శనమని పేర్కొన్నారు. పీజేఆర్ ఎంక్లేవ్‌లో డాన్స్, నటనపై ఆసక్తి ఉన్న యువతకు నాణ్యమైన శిక్షణ అందించడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో అకాడమీ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం అకాడమీ అధినేత సంతోష్ మాట్లాడుతూ, అకాడమీ తొలి వార్షికోత్సవాన్ని ఇంత ఘనంగా నిర్వహించుకోవడం గర్వంగా ఉందన్నారు. తమపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రులు, క్రమశిక్షణతో శిక్షణ పొందుతున్న విద్యార్థులే ఈ విజయానికి కారణమని తెలిపారు. కళపై మక్కువ ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ అకాడమీ ఒక వేదికగా నిలవాలన్నదే తన లక్ష్యమని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కేక్ కటింగ్ అనంతరం అతిథులకు మెమెంటోలు అందజేయడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో అకాడమీ యాజమాన్యం, విద్యార్థులు, తల్లిదండ్రులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జహీరాబాద్ పట్టణంలోని జాతీయ రహదారి పై ధర్నా

– ఎమ్మెల్యే మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్

జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 1(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ పట్టణం లోని జాతీయ రహదారి పై ఎమ్మెల్యే మాణిక్ రావు డిసిఎం ఎస్ చైర్మన్ శివకుమార్ ఆధ్వర్యంలో నిరసన రాస్తారోకో సీఎం రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నేతల నినాదాలు సిట్ విచారణ పేరిట మాజీ సీఎం కేసీఆర్ కు నోటీసులు జారీ చేయడం సిగ్గుచేటు కేసీఆర్‌పై సిట్ విచారణ చేయడం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడమే రేవంత్ కు సీఎం సీటులో కూర్చునే అర్హత లేదు ఎన్నికల ముందు రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడు మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరడంఖాయం మంత్రివర్గం పై, కాంగ్రెస్ ప్రభుత్వంపై సిట్ విచారణ జరపాలి ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించినందుకు ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేయని ప్రభుత్వంపై సిట్ విచారణ జరపాలి ఇచ్చిన హామీలను మరిచిన కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికలలో ఓటమి ఖాయం ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం,మాజి పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్, యాకూబ్ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్ గ్రామాల సర్పంచ్ లు మాజి సర్పంచ్ లు ఎంపీటీసీ లు,మున్సిపల్ వార్డ్ అధ్యక్షులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి పట్టణంలో 26వ వార్డులో మొదలైన జనసేన అభ్యర్థిని పాదయాత్ర




కామారెడ్డి , ఫిబ్రవరి 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రజల సమస్యలపై పోరాటానికి నాంది పలికిన జనసేన అభ్యర్థి సరిత మానేకర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డి మున్సిపాలిటీ 26 వ వార్డు నుండి జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు సరిత మానేకర్ ఆదివారం నాడు పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. తన వార్డు పాదయాత్ర లో సమస్యలు ప్రస్తావిస్తూ మురికి కాలువలు ,వర్షాలకు పాడైన రోడ్లు,వీధి లైట్ల సమస్యలను తెలుసుకున్నానని ఇట్టి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయటం తన మొదటి పని అని గెలిచిన తర్వాత కచ్చితంగా ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తీరుస్తూ వార్డు అభివృద్ధి కోసం పని చేయడం కోసమే కౌన్సిలర్గా పోటీ చేస్తున్నట్లు తెలిపారు.వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపించి పనులు చేయించుకొని వార్డు అభివృద్ధిలో పాలుపంచుకోవాలని తెలిపారు.జనసేన పార్టీ నుంచి గాజు గ్లాసు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని ఆమె అభ్యర్థించారు.

## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనాన్ని నిరసిస్తూ కేసీఆర్ కేటీఆర్‌ల దిష్టిబొమ్మల దహనం

**– కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో**


**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 1**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదివారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనాన్ని నిరసిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో కేసీఆర్ కేటీఆర్‌ల దిష్టిబొమ్మలను దహనం చేశారు అనంతరం హమీద్ మాట్లాడుతూ కెసిఆర్ కేటీఆర్ లు రాష్ట్రాన్ని గజదొంగ లాగా దోచుకున్నారని చట్టం ముందు అందరూ సమానులే మీరు నిజాయితీపరులైతే నిరూపించుకోవాలి గత పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలకు చేసింది ఏమిటో ప్రతి ఒక్కరికి తెలుసు మీరు చిత్తశుద్ధితో రాష్ట్ర పరిపాలన చేసి ఉంటే ఈరోజు సీట్ నోటీసులు ఎందుకు వస్తాయి మీ నిజాయితీని నిరూపించుకోండి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి అన్ని వర్గాలకు చెందిన ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారూ మీరు ముసలి కన్నీరు కారుస్తే రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని నమ్మే



పరిస్థితులలో లేరు ప్రజలందరూ కాంగ్రెస్ వైపే ఉన్నారూ రానున్న రోజులలో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు అవుతుందని భయంతోనే మా ప్రభుత్వం పై నిందలు వేస్తున్నారు రానున్న రోజులలో ప్రజలే మీకు తగిన గుణపాఠం చెబుతారు ఈ కార్యక్రమంలో మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మందుమూల మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్






**– ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు**

**పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 1 తెలంగాణ పత్రిక**

రామచంద్రపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీలో గల మందు మూల శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించిన కళ్యాణ మహోత్సవం, జాతర ఉత్సవాల్లో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు ఎమ్మెల్యే జిఎంఆర్‌కు మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు జాతరలు ప్రతీకలని అన్నారు. మల్లన్న స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, కురుమ సంఘం ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్ది మేడారంలో పెరిగిన ఉండిల ఆదాయం

**నల్లబెల్లి ఫిబ్రవరి 1 తెలంగాణ పత్రిక**

నల్లబెల్లి మండల కేంద్రంలోని నాగరాజు పల్లె శివారులో జరిగిన మద్ది మేడారం సమ్మక్క సారలమ్మ జాతర హుండీలను ఆలయ ఇన్చార్జి సత్య నారాయణ ఆదివారం, జాతర నిర్వాణ కమిటీ సభ్యులు, ఎండోమెంట్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో లెక్కించారు. హుండీ లెక్కింపులో కరెన్సీ నోట్లు వచ్చాయని తెలిపారు. దేవదాయ శాఖ ఇన్చార్జి సత్యనారాయణ, ట్రస్ట్ చైర్మన్ రాజేష్, ఆలయ పూజారి నాగరాజు, సర్పంచ్ లలిత ఆధ్వర్యంలో 6 హుండీలను లెక్కించగా మొత్తం 1,78,173 ఆదాయం సమకూరినట్లు తెలిపారు. గత ఏడాది 1,60,000 ఆదాయం సమకూరగా ఈ ఏడాది ఆదాయం పెరిగినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఆలయ పూజారులు నాగరాజు హరిశ్రిష్ణ కార్యక్రమంలో మామిండ్ల వీరయ్య పల్లి గ్రామ సర్పంచ్ ఏడాకుల సరోజన సంపత్ రెడ్డి,నాగరాజుపల్లి సర్పంచ్ ఎరుకల లలిత రఘునా, పంచాయతీ కార్యదర్శి సెక్రటరీ విష్ణు, చిట్యాల ఉపేందర్ రెడ్డి,యూత్ నాయకులు వివిధ తదితరులు పాల్గొన్నారు.



## వర్ని రక్షణ నిలయంలో కౌశిక్ రెడ్డి పై ఫిర్యాదు చేసిన మైనార్టీ నేతలు

**తెలంగాణ దినపత్రిక: ఫిబ్రవరి 1 వర్ని మండలం:**

మేడారం జాతర సందర్భంగా. సీపీ.ఆలం గౌస్ విధుల నిర్వహణలో హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాన్వాయ్‌ను అడ్డుకున్నారన్న కారణంతో తో.సీపీ ఆలం గౌస్ పై ఉద్దేశించి అసత్య పదజాలం తో ఎమ్మెల్యే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా సీపీ ఆలం గౌస్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై వర్ని గ్రామ సత్యనారాయణ పురం మైనారిటీ నేతలు,సోదరులు, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు నిరసనగా వర్ని రక్షణ నిలయంలో కౌశిక్ రెడ్డిపై మైనారిటీ నేతలు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే విధుల్లో ఉన్న పోలీస్ అధికారిపై అసభ్య పదజాలంతో విమర్శలు చేయడం పట్ల ముస్లిం సంఘాలు భగ్గుమన్నాయి. ఈ బాధ్యతా యుతమైన పదవిలో ఉండి, ప్రభుత్వ అధికారుల పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరి కాదని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని మైనార్టీ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ బారి, అబ్దుల్ గఫ్ఫార్, అబ్దుల్ సత్తార్, ఖలీల్, ఖాసీం, మూజ్జు మరియు ఇతర మైనారిటీ సోదరులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని తమ ఐక్యతను చాటారు.




## అంగరంగ వైభవంగా జగదంబమాత-సేవాలాల్ ఆలయ వార్షికోత్సవం

**– ప్రత్యేక పూజలు నిర్వహించిన గిరిజనులు**

**కామారెడ్డి, ఫిబ్రవరి 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



జగదాంబ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో గిరిజన సమాజం అన్ని రంగాల అభివృద్ధి చెందిందని కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంసదాశివనగర్ మండలం వజ్జపల్లి తాండ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ఆలయ 30వ వార్షికోత్సవం ఉత్సవంగా ముగిసింది. మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న ఉత్సవాలో హోమాలు, పూజలు, శ్రీ రాజరాజేశ్వర కళ్యాణ పూజలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాల నుండి భక్తులు భారీగా వచ్చి ఆలయాలను దర్శించుకున్నారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. మూడు రోజులపాటు ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించారు. చివరి రోజు ఆలయాలను మహ 'భోగ్ బండార్' నిర్వహించారు. యువతులు, మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి ప్రత్యేక నృత్యాలు నిర్వహించారు. జగదంబమాత సేవాలాల్ మహారాజ్ బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా తెలియజేశారని అన్నారు. బంజారాల దిశా దశాను హైందవ ధర్మ గొప్పతనాన్ని తెలియజేయడానికి జగదంబ మాత సేవాలాల్ మహారాజ్ కృషి చేశారని పేర్కొన్నారు. జగదాంబ మాత సేవాలాల్ మహారాజ్ అందరి ఆరాధ్య భగవంతుని ఆలయ పూజారి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంధ్య–విజయ్ కుమార్,ఆలయ కమిటీ చైర్మన్ భాస్కర్,వైస్ చైర్మన్ దేవిసింగ్ నాయక్,తాండ సదర్ నాయక్ గంగారాం నాయక్,మంగ్యనాయక్,సర్ధార్ నాయక్,శంకర్ నాయక్,మంగ్యనాయక్,చంద్రునాయక్,సరిచంద్,మోతిరం,రమేష్ నాయక్, కపుర్యనాయక్, వెంకట్ రాం, దశరథ్, మైపాల్,హరి,సురేందర్,రాజు,తాండ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ లో హై మస్ట్ లైట్లు ఏర్పాటు

**తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 01 ఫిబ్రవరి 2026**



మండల కేంద్రం గాంధీ చౌక్ లో ఒక హైమెస్టు లైటు మరియు అంబేద్కర్ చౌరస్తాలో ఒక హైమాస్టర్ లైటు ఈరోజు ఏర్పాటు చేయడం జరిగింది వరాల్లోకెళ్తే రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే మెగా రెడ్డిని గ్రామ సర్పంచ్ మద్దిలేటి కలిసి రెండు హైమాస్ట్ లైట్లు అడగగా ఈరోజే వాటిని పంపించారు లైట్ల ఏర్పాటు కూడా చేయడం పూర్తయింది అని గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ కాజా తెలియజేశారు. గ్రామాభివృద్ధికి అడిగిన వెంటనే స్పందించి సహకరించిన వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన శ్రీ రంగాపురం గ్రామ సర్పంచ్ మద్దిలేటి. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఖాజా,వార్డు సభ్యులు శేఖర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్ యాదవ్,రాముడు, సతీష్, చింతలయ్య, శ్రీను, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కు సీట్ భగ్గుమన్న బిఆర్ఎస్ నేతలు



**సదాశివనగర్, ఫిబ్రవరి1(తెలంగాణ పత్రిక):**

సదాశివనగర్ మండలంలో బిఆర్ఎస్ నాయకులు ఆదివారం నిరసన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీసుల జారీ చేయడం పట్ల నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రాన్ని ఉన్నత స్థానంలో ఉంచిన మాజీ ముఖ్యమంత్రికి సీట్ నోటీసులు జారీ చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. ఇలాంటి చర్యలతో బిఆర్ఎస్ పార్టీకి ఒరిగేది ఏం లేదన్నారు.

## "పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం"



**సదాశివనగర్, ఫిబ్రవరి1(తెలంగాణ పత్రిక):**

దాదాపు 30ఏళ్ల తర్వాత తమ స్నేహితులు,చదువు చెప్పిన గురువులను చూసి పూర్వ విద్యార్థులు మురిసిపోయారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ సందడిగా గడిపారు. సదాశివనగర్ మండలంలోని జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1989-1990 సంవత్సర పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ గురువులను సన్మానించి వారి ఆశీర్వాదాలను పొందారు. ఈ సందర్భంగా ఉన్నత స్థానాలకు ఎదిగిన తమ పూర్వ విద్యార్థులను చూసి గురువులు ఆనందించారు. జీవితంలో ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు. తమ పై విద్యార్థుల ప్రేమాభినాలు ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు. విద్యార్థినీవిద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థి దశలో గురువులతో మెలిగిన సందర్భాలను తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

## గడప గడపకు ఒకటో వార్డులో కాంగ్రెస్ ప్రచారం



**చండూర్ ఫిబ్రవరి 01తెలంగాణ పత్రిక**

చండూరు మున్సిపాలిటీలో 1వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కల్లెట్ల చంద్రకళ మారయ్య, ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. వార్డు లో గడప గడప కు వెళ్లి ఓటర్లకు తమ ఓటు వేయాలని అభ్యర్థించారు. వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అన్నారు. వార్డు లో ఏ సమస్య ఉన్నా తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. వార్డు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామన్నారు. వార్డు లో తమ ప్రతి ఒక్కరు ఓటు వేసి అశ్వీర దించాలన్నారు. రాజకీయాల్లో పూర్తి అనుభవం ఉన్న వ్యక్తులమని, ప్రజాసేవా కోసమే పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడి బ్రదర్స్, తదితరులు మహిళలు నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## చంద్రబాబు నాయుడుకి అంబటి రాంబాబు భహిరంగ క్షమాపణ చెప్పాలి

– కోదాడ టౌన్ బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్.మీరా

కోదాడ ఫిబ్రవరి 01: ( తెలంగాణ పత్రిక )



ఏపీ వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు తెలుగు దేశం పార్టీ జాతీయ అద్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఉద్దేశించి ఉపయోగించిన భాష అత్యంత హేయమైనది, జుగుత్సా హకరమైనదని బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు షేక్ మీరా విమర్శించారు. ఆదివారం పట్టణంలో ఆయన విలేకరు సమావేశంలో మాట్లాడారు. అసహనం, దిగజారుడుతనంతో అంబటి రాంబాబు వాడిన పదజాలం సభ్య సమాజం చిదరించుకునే రీతిలో ఉన్నదన్నారు. ప్రతిపక్ష నాయకులు బాధ్యతతో ప్రజాస్వామ్య రీతిలో వ్యవహరించాలే కానీ ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని అసభ్య పదజాలంతో బూతులు తిడితే ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు చూస్తూ ఊరుకోరన్నారు.అంబటి రాంబాబు తన తప్పు తెలుసుకొని చంద్రబాబు నాయుడుకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ముధోల్ మండల ఆర్ఎంపీల కార్యవర్గం ఎన్నిక



ముధోల్: 02 ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ ఆర్ఎం పీల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు భైంసా డివిజన్ ఆర్ఎంపీల అధ్యక్షులు ఆశమొల్ల మోహన్, జి ల్లా ఉపాధ్యక్షులు కపిల్ దగడే ఆధ్వ ర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముధోల్ మండల అధ్యక్షులుగా నర్సింలు,( ముధోల్ ) ఉపాధ్యక్షులు గా ఏ.రాజు( బోరిగాం),ప్రధాన కార్య దర్శిగా భాస్కరోళ్ల కృష్ణ (ముధోల్), కోశాధికారిగా సంజీవ్( ఎడ్ బిడ్ ), మహిళా కార్యదర్శిగా కల్పన (గన్నోర),గౌరవ సలహా సభ్యులుగా గంగాధర్, అప్ప గంగాధర్, షకీల్ హమ్మద్, విట్టలి గంగాధర్, ప్రభాకర్, కార్యవర్గ సభ్యులుగా రవీందర్, సిద్ధిక్, జిల్లా ఉపాధ్యక్షులు చాత రాజు దుర్గాప్రసాద్, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు నర్సింలు, సభ్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలోని ప్రజలకు మెరు గైన వైద్య సేవలు అందించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని పేర్కొన్నా రు. ఈ సందర్భంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులను ఘనంగా శాలువాతో సన్మానించారు.

## వార్డు సమస్యలను నిరంతరం పరిష్కరించుటకే అందుబాటులో ఉంటా



కామారెడ్డి, ఫిబ్రవరి 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి మున్సిపాలిటీలోని పదోవార్డులో ప్రజలకు తాను నిరంతరం అందుబాటులో ఉంటానని దేవునిపల్లి పదో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి నీలం కళావతి రమేష్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆమె వార్డులో ప్రచారం నిర్వహించారు. తాను కౌన్సిలర్గా గెలిస్తే పూర్తిస్థాయిలో వార్డు ప్రజలకు సేవ చేసేందుకు అందుబాటులో ఉంటానని కళావతి రమేష్ అన్నారు. తాను బీకాం, బీఈడీ చదివానన్నారు. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబంలో ఉన్నందున ప్రజలకు సేవచేసే అవకాశం కల్పించాలన్నారు. తన భర్త నీలం రమేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడని.. తన మరిది సుధాకర్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి వార్డు మెంబరుగా గెలిచి ప్రజలకు సేవా చేశాడన్నారు.

## రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న విస్లావత్ బన్నీ

– మానవ జీవితానికి సార్ధకత సేవా మార్గమే

కామారెడ్డి ,ఫిబ్రవరి 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో రుక్మవ్వ (48) కు ఆపరేషన్ నిమిత్తమే ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన విస్లావత్ బన్నీ మానవతా దృక్పథంతో స్పందించి వెంటనే రక్తదానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిరోజు వివిధ వైద్యశాలల్లో చికిత్స పొందుతున్న వారికి కావాల్సిన రక్తాన్ని అందజేయడం కోసం నిరంత రాయంగా పనిచేస్తు న్నామని, ప్రతిరోజు 10 నుండి 20 యూనిట్ల రక్తాన్ని అందజేస్తున్నామని, సకాలం లో రక్తం అందకపోతే ప్రాణాలు పోయే పరిస్థితులు ఉంటాయని అన్నారు. మానవ జీవితానికి సార్ధకత సేవా సేవా మార్గమే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తు ఎరిగి ఆపదలో ఉన్న వారికి సహకరించాలని అన్నారు. రక్తదాత విస్లావత్ బన్నీకి కృతజ్ఞతలు తెలియ జేశారు.

## బ్యాంకు రుణాల రికవరికి వెళ్లిన అధికారుల పై గుర్తు తెలియని వ్యక్తుల దాడి

కామారెడ్డి , ఫిబ్రవరి1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



బ్యాంక్ మేనేజర్తో కలిసి రుణాల రికవరీ కోసం వెళ్లిన మెప్మా ఆర్పీపై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని అడ్లూర్ గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. అడ్లూర్ గ్రామానికి చెందిన చంద్రకళ కామారెడ్డి మెప్మాలో ఆర్పీగా పనిచేస్తోంది. గురువారం రాత్రి ఐవోబీ బ్యాంక్ మేనేజర్ ఆర్పీకి ఫోన్చేసి లోన్ రికవరీ కోసం వెళ్లాలని చెప్పగా ఈ సమయంలో వీలు కాదని చెప్పింది. అయినా రావాల్సిందేనని పట్టుబడడంతో తప్పనిసరి పరిస్థితుల్లో మేనేజర్తో పాటు స్కూటీపై వెళ్లింది. అయితే రుణం చెల్లించే వారి ఇంటికి తాళం వేసి ఉండడంతో మేనేజర్ వెళ్లిపోగా తన స్కూటీపై చంద్రకళ నెమ్మదిగా ఇంటికి వెళ్తోంది. ఆ సమయంలో ముఖానికి మాస్కులు ధరించిన ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు చంద్రకళను వెనకనుంచి తలపై కర్రతో దాడిచేసి పారిపోయారు. స్కూటీపై నుంచి కిందపడిన చంద్రకళ మళ్లీ తేరుకుని ఇంటికి వెళ్లింది. శుక్రవారం తలనొప్పిగా ఉండడంతో ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లగా పరిస్థితి క్రిటికల్ గా ఉందని వైద్యులు తెలిపారు.

## కేసీఆర్ పై సిట్ విచారణకు వ్యతిరేకంగా బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం

– సూర్యాపేట జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ కార్యకర్తల భారీ నిరసన


తెలంగాణ పత్రిక సూర్యాపేట ఫిబ్రవరి 1



తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలతో బైటాయించి భారీ నిరసన తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ కేసీఆర్ ని వ్యక్తిగతంగా అగౌరవపరచడమే ఏకైక లక్ష్యంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, చట్టాలను సైతం లెక్కచేయకుండా న్యాయవ్యవస్థను కించపరుస్తూ సిట్ నోటీసుల పేరుతో దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. సిట్ అధికారుల తీరును నిరసిస్తూ, ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని దాదాపు 1000 బైకులతో కోర్టు చౌరస్తా నుండి ప్రారంభమైన ర్యాలీ పి ఎస్ ఆర్ సెంటర్, వాణిజభవన్, శంకర్ విలాస్ సెంటర్, నుండి కొత్త బస్టాండ్ వరకు భారీ ర్యాలీ కొనసాగింది ఆదివారం నల్ల బ్యాడ్జీలతో శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగినది అదేవిధంగా ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు ఆచరణ సాధ్యం కానీ హామీలతో మాయమాటలతో ఆరు గ్యారెంటీలు 420 అబద్ధపు హామీలతో పబ్బం గడుపుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని ఎండగట్టే దిశగా వారి తీరుపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, ట్రై కార్ మాజీ చైర్మన్ సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ రామచంద్రనాయక్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అయిజలో శ్రీ మద్దిలేటి స్వామి దేవాలయ వార్షికోత్సవం

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)01/02/26



జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిధిలోని 12వ వార్డు లో ఉన్నటువంటి శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం వార్షికోత్సవానికి స్థానిక భక్తుల పిలుపుమేరకు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ హాజరయ్యారు. సంపత్ కుమార్ గారికి దేవాలయ అర్చకులు అర్చన పూజా అధికారాలు చేసి ఆశీర్వదించడం జరిగింది. అనంతరం సంపత్ కుమార్ గారు తన సొంత ఖర్చులతో దేవాలయం ముందు ఒక పెద్ద హైమాస్ట్ లైట్ను ఏర్పాటు చేస్తానని భక్తులకు తెలపడం జరిగింది. అంతేకాకుండా దేవాలయ అభివృద్ధి కొరకు ఐజా పట్టణ అభివృద్ధి కొరకు ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప , రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి, మాజీ సింగల్ విండో చైర్మన్ సంకపురం రాముడు, రైతు సంఘం అధ్యక్షులు మేకల నాగిరెడ్డి ఐజా మండల అధ్యక్షుడు జయన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ గౌడ్, ప్రహ్లాద రెడ్డి, ఆర్ శ్రీధర్, మరియు సర్పంచులు, తదితర ముఖ్య నాయకులు హాజరయ్యారు.

## వార్డులో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

– 28వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి తోట జ్యోతి శ్రీనివాస్

కోదాడ : ఫిబ్రవరి 01(తెలంగాణ పత్రిక)



కోదాడ మునిసిపల్ 28 వ వార్డుకాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట జ్యోతి శ్రీనివాస్ మునిసిపల్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. వార్డులో గడప గడప కు వెళ్లి ఓటర్ల ను తమ ఓటు వేయాలని అభ్యర్థించారు.ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ ల సహకారం తో వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు అమలు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అన్నారు.వార్డు లో ఏ సమస్య ఉన్నా తప్పకుండా పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు. వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని మమ్ములను ఆశీర్వదించి ఓటేయాలని అన్నారు రాజకీయాల్లో పూర్తి అనుభవం ఉన్నవ్యక్తులమని, ప్రజాసేవ కోసమే పని చేస్తున్నామన్నారు. కాగా వార్డులో తమ ప్రచారానికి మంచి స్పందన వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పై సిట్ విచారణకు వ్యతిరేకంగా భగ్గుమన్న బిఆర్ఎస్ శ్రేణులు..





– ధర్నాలు, రాస్తారోకో చేపట్టిన బీఆర్ఎస్ నాయకులు..

వీణవంక ప్రతినిధి , ఫిబ్రవరి 1( తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ అధికారులు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ, మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం నిరసనలు తెలుపుతూ, ధర్నాలు, దిష్టిబొమ్మల దహనాలు వంటి కార్యక్రమాలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని చల్లూరు గ్రామంలో జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వాల బాలకిషన్రావు ఆధ్వర్యంలో ధర్నా, దేశాయిపల్లిలో మాజీఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, వల్భాపూర్లో సొసైటీ మాజీడైరెక్టర్ కామిడి కావ్య–శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి, నిరసనలు తెలియజేశారు. ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ సర్పంచ్లు, నాయకులు, కార్యకర్తలు రోడ్లపై బైఠాయించి సీఎం రేవంత్రెడ్డికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీవైస్ఎంపీపీ రాయిశెట్టి లత శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్లు సరోజన– రాజేంద్రప్రసాద్,జడల రమేష్, గాజుల శంకర్, బావు సంపత్, తిరుపతి గౌడ్, గజ్జెల మొగిలయ్య, కుమార్, ఆయా గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం





- మెదక్-బొడ్మట్ పల్లి రహదారిపై ఎల్లాపూర్ బి ఆర్ఎస్ నేతల ధర్నా
- సీట్ విచారణ పేరిట మాజీ సీఎం కేసీఆర్ కు నోటీసులు జారీ చేయడం సిగ్గుచేటు
- సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు

పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి 01:( తెలంగాణ పత్రిక)

కెసిఆర్ పై సీట్ విచారణ చేయడం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడమేనని బీఆర్ఎస్ పార్టీ ఎల్లాపూర్ అధ్యక్షులు పుట్టి సిద్దయ్య, యూత్ నాయకులు అజయ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. సీట్ విచారణ పేరిట మాజీ సీఎం కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం పై మెదక్-బొడ్మట్పల్లి ప్రధాన రహదారి పై బీఆర్ఎస్ నాయకులు బైటాయించి ధర్నా నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నేతలు నినాదాలు చేశారు. రేవంత్ కు సీఎం సీటులో కూర్చునే అర్హత లేదని, ఎన్నికల ముందు రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని బీమా వ్యక్తం చేశారు. మంత్రివర్గంపై, కాంగ్రెస్ ప్రభుత్వం పై సీట్ విచారణ జరపాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించినందుకు ఆరు గ్యారెంటీల పథకాలను అమలు చేయని ప్రభుత్వంపై సీట్ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఇట్టి ధర్నాలో మండల నాయకులు నీరుడి సత్యం, తాడేపు మహిపాల్, ఎల్లాపూర్ నాయకులు పట్నం శ్రీనివాస్, రమేష్, అమృతి, జైపాల్, గొల్ల శ్రీనివాస్, ఉట్టి రవి, కిషన్, శ్రీనివాస్, నీరుడి రవి, నర్సింలు, అఖిల్, మల్లేశం, సురేష్, కిష్టయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల అధికారం కోసం పోరాటం

- డివిజన్ 25 లో కురుమళ్ల శంకర్ సమరం

కొత్తగూడెం, ఫిబ్రవరి 01( తెలంగాణ పత్రిక)

బహుజనుల రాజకీయ అధికారం సాధించడమే లక్ష్యంగా, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ (జనరల్) నుంచి బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థిగా కురుమళ్ల శంకర్ ఎన్నికల బరిలో నిలిచారు. గత 20 సంవత్సరాలుగా బీసీ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొంటూ, ఈ దేశంలో బీసీలకు జరుగుతున్న రాజకీయ అన్యాయానికి వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేసిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. బీసీలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడటానికి ప్రధాన కారణం రాజకీయ అధికారం లేకపోవడమేనని, ఆ అధికారం సాధించాలంటే ఉద్యమాలతో పాటు ఎన్నికల ద్వారా అధికారాన్ని గుంజుకోవాల్సిన అవసరం ఉందని కురుమళ్ల శంకర్ స్పష్టం చేస్తున్నారు. అందుకే బహుజన సమాజం స్వయంగా రాజకీయ రంగంలోకి వచ్చి పాలనలో భాగస్వాములవ్వాలనే సంకల్పంతో ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీఎస్టీబీసీమైనారిటీ వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే, వారి చేతుల్లోనే అధికార తాళాలు ఉండాలని, అప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఆ దిశగా బహుజనుల గొంతుకగా, బీసీల ఆశయాల ప్రతినిధిగా ఈ సమరం కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. అయితే, ఆర్థికంగా అత్యంత వెనుకబడిన పరిస్థితుల్లో ఉన్నప్పటికీ, సిద్ధాంతాలకు కట్టుబడి ఎన్నికల బరిలో నిలిచిన కురుమళ్ల శంకర్‌కు బహుజన వర్గాల మద్దతు అత్యంత కీలకంగా మారింది. రాబోయే ఎన్నికల ప్రచార కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలు ఆర్థికంగా సహకరించి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సహాయం అందించదలచిన వారు స్కానర్ / ఫోన్ నంబర్ : 9908796369 కు మీకు



తోచిన సహాయాన్ని అందించి, బహుజనుల రాజకీయ పోరాటానికి బలం చేకూర్చాలని కోరారు. బహుజనుల అధికారం సమాన హక్కుల సాధన అనే లక్ష్యంతో సాగుతున్న ఈ ఎన్నికల సమరం కొత్త రాజకీయ చరిత్రకు నాంది కావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# డైవర్షన్ పాలిటిక్స్‌తో కాంగ్రెస్ వైఫల్యాలు దాచలేరు

- బి ఆర్ ఎస్ ఎల్పీ విప్ కెపి. వివేకానంద్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 1:



రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై, పార్టీ నాయకుల పై అక్రమ కేసులు, విచారణల పేరుతో కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. తెలంగాణ భవన్ వేదికగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే పాలనను గాలికి వదిలేసి బిఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకొని అక్రమ విచారణలు, సిట్‌లు, నోటీసుల నాటకాలకు పాల్పడుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే ఈ కక్ష సాధింపు చర్యలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలు అడుగుతున్న ఆరు గ్యారంటీలు, 420 హామీలు, రెండు లక్షల ఉద్యోగాల అంశాల నుంచి దృష్టి మళ్లించేందుకే “డైవర్షన్ పాలిటిక్స్” చేస్తోందని విమర్శించారు. రెండేళ్లు గడిచినా ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని, అందుకే ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం జరుగుతోందని, మూడేళ్లు కావస్తున్నా ఇప్పటివరకు ఆధారాలు లేవని, పసలేని కేసును అరిగిపోయిన రికార్డు లా పదే పదే వినిపిస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ, గొర్రెల పంపిణీ, విద్యుత్ కొనుగోళ్లు, ధరణి, ఔటర్ రింగ్ రోడ్, బతుకమ్మ చీరల పేర్లతో వరుస విచారణలు పెట్టడం ద్వారా ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం 65 ఏళ్లకు పైబడిన వారిని వారి నివాసంలోనే విచారించవచ్చన్న నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని ఉల్లంఘిస్తూ కేసీఆర్ కి రాత్రి వేళల్లో నోటీసులు ఇవ్వడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. పోలీసు వ్యవస్థ కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతిలో కీలు బొమ్మలా మారిందని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న సమయంలో బిఆర్ఎస్ నాయకులను ప్రజాక్షేత్రంలో తిరగకుండా అడ్డుకునేందుకే ఈ నిర్బంధాలు, నోటీసుల డ్రామా చేస్తున్నారని తెలిపారు. ప్రజలు కేసీఆర్ కి నీరాజనాలు పలుకుతుంటే వారిని ఎక్కడికక్కడ నిర్బంధించడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అహంకారపూరితంగా వ్యవహరిస్తోందని, ఇలాంటి అరాచక పాలనకు రానున్న రోజుల్లో ప్రజల నుంచి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. అధికారం శాశ్వతం కాదని, మారుతూనే ఉంటుందని, భవిష్యత్తులో ఈ అక్రమ చర్యలపై పోలీస్ అధికారులు కూడా సమాధానం చెప్పాల్సి వస్తుందని అన్నారు. కేంద్రంలోని సోషియో ఎకానమీ ఫోరం సైతం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపిందని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ సస్యశ్యామలం అయ్యిందని కేంద్రం స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వంద వైఖరితో వ్యవహరిస్తోందని విమర్శించారు. కేసీఆర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాకుండా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ మహానేత అని పేర్కొన్నారు. నేడు తెలంగాణ ప్రజలంతా కేసీఆర్ కి సంఘీభావంగా నిలుస్తున్నారని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రానున్న మూడేళ్లలో బిఆర్ఎస్ మళ్లీ ప్రభుత్వంలోకి రావడం ఖాయమని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన రిటర్న్ గిఫ్ట్ ఇస్తారని స్పష్టం చేశారు.

# బి ఆర్ ఎస్ పార్టీ జోరు ప్రచారం



చండూర్ ఫిబ్రవరి 01తెలంగాణ పత్రిక

1వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. వార్డు లో గడప గడప కు వెళ్లి ఓటర్లకు తమ ఓటు వేయాలని అభ్యర్థించారు. వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు బి ఆర్ ఎస్ పార్టీ తోనే సాధ్యం అన్నారు. వార్డులో ఏ సమస్య ఉన్నా తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. వార్డు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామన్నారు. వార్డు లో తమ ప్రతి ఒక్కరు ఓటు వేసి అశ్వీర దించాలన్నారు. రాజకీయాల్లో పూర్తి అనుభవం ఉన్న వ్యక్తులమని , ప్రజా సేవా కోసమే పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు మహిళలు నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పెద్దమ్మ ఆలయంలో అర్ధరాత్రి చోరీ



ఇల్లంతకుంట ఫిబ్రవరి 1 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగలు చోరీకి పాల్పడ్డారు. అమ్మవారి మెడలో ఉన్న పుస్తెలను దొంగలు ఎత్తుకుపోయినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. హుండీ తాళం రాకపోవడంతోఅందులోని నగదును వదిలేశారు, సమాచారం తెలుసుకున్న ఎస్సై సిరిసిల్ల అశోక్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఆలయంలో వేలిముద్ర నిపుణులను రప్పించి ఆధారాలను సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని, త్వరలోనే నిందితులను గుర్తించి పట్టుకుంటామని ఎస్సై తెలిపారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 1




కథలాపూర్ మండల పరిధిలోని భూషణ్ రావు పేట్ గ్రామ శివారు లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న పోసాని పేట్ కి చెందిన బత్తుల నరేష్ అను అతనికి చెందిన టిప్పర్ నం. ఏపీ 30 ఎక్స్ 2619 అనుదానిని రెవెన్యూ వారు పట్టుకొని, పోలీస్ వారికి అప్పగించగా, అట్టి టిప్పర్ డ్రైవర్ మరియు యజమాని అయినా నరేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కథలా పూర్ ఎస్సై రవికిరణ్ తెలిపినారు.

# శ్రీగాధ సర్పంచ్ మహేందర్ గౌడ్ ని సన్మానించిన డాక్టర్ గణేష్ గౌటే



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 1

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం శ్రీగాద సర్పంచ్ మహేందర్ గౌడ్ ని హైదరాబాద్ రవీంద్రభారతిలో మిత్ర బృందం సభ్యులు శివసేన పార్టీ రాష్ట్ర సభ్యుడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గణేష్ గౌటే బిల్డర్ కాశినాథ్ కొక్కిరాల పూరషోత్తంరావు గౌరీనేని వెంకటేశ్వరరావు శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం గణేష్ గౌటే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి సర్పంచ్ ల ద్వారానే సాధ్యమవుతుందనీ కావున శ్రీగాధ గ్రామాన్ని అభివృద్ధి ప్రథమ తీసుకెళ్లి జిల్లాలోనే నెంబర్ వన్ గ్రామంగా తీర్చిదిద్దాలని కోరుతూ కొత్తపెల్లి డబుల్ రోడ్డు కోసం మండల సమావేశంలొ చర్చించి అయ్యేవిధంగా కృషి చేయాలని రాబోయే రోజుల్లో శివసేన పార్టీ తరపున కూడా కొత్తపల్లి డబుల్ రోడ్డు కోసం ప్రజాక్షేత్రంలో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని డాక్టర్ గణేష్ గౌటే తెలిపారు.

## ఆర్టీసీ కండక్టర్ నిజాయితీ ప్యాసింజర్ నగలు పదిలం.

**– అభినందించి శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట ఫిబ్రవరి 1 తెలంగాణ పత్రిక



మేడారం నుండి నర్సంపేటకి తిరుగు ప్రయాణం లో ప్రయాణికురాలు బస్సులో పోగొట్టుకున్న బంగారాన్ని ఇచ్చిన ఆర్టీసీ కండక్టర్‌ను నర్సంపేట నియోజ కవర్గం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శాల్వా కప్పి పూలమాలతో సత్కరించి అభినందించారు. మహమ్మద్ యాకుబ్ పాషా నిజాయితీని ప్రజలందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 1 తెలంగాణ పత్రిక



ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు భరతనాట్య ప్రదర్శనలో భాగంగా కుం సుమ ప్రభు మరియు కుం వైష్ణవి కిషోర్ గారు తమ ప్రదర్శనలో పుష్పాంజలి, మాదేరాష్టకం, మల్లరి,శివ స్తుతి, తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.

## అభయాంజనేయ స్వామి సంప్రోక్షణలో హన్మంత్ రెడ్డి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 1:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్ డివిజన్ పరిధిలోని వాసవి కాలనీలో గల శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన సంప్రోక్షణ కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామిని దర్శించి, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సమృద్ధిగా ఉండాలని ప్రార్థించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, శాంతి భావాలను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మెడ శ్రీనివాస్ రావు, వారుగాని వాసు, పోచంపల్లి రమేష్ బాబు, ఆలేటి శ్రీనివాస్ రావు, వీర బాబు, రవీందర్ రెడ్డి, శివ, నారాయణ రెడ్డి, దాసరి మహేష్, ఆది రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఆంజనేయ వర్మ, వీరన, సిద్ధనోల సంజీవ్ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామ్ చరణ్ ఉపాసనలకు కవల పిల్లల జననం

కామారెడ్డి ,ఫిబ్రవరి 1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



దోమకొండ వారసురాలు ఉపాసన సినీ నటుడు రామ్ చరణ్ దంపతులకు కవలపిల్లలు ఆదివారం జన్మించినట్లు సమాచారం దీనితో మెగాస్టార్ చిరంజీవి కుటుంబంలో ఆనందం వెల్లివిరిసినట్లు తెలుస్తోంది ఇటు దోమకొండ సంస్థానా దిశల కుటుం సైతం సంబరాలు జరుపుకున్నట్లు తెలిసింది ఇరువురి జంట కు ఒక పాప ఒక బాబు జన్మించినట్లు సమాచారం దంపతులకు కవల పిల్లలు జన్మించడంతో దోమకొండ సంస్థానంలో సంబరాలు వెల్లి వీరు సాయి గ్రామంలో సంస్థానా దిశలకు వారసు జన్మించడం అని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. పుట్టిన ఊరు సంసానా దిశగా సంస్థానం వారసులకు వారసులు జన్మించడం ఎంతో ఆనందదాయకమని వాళ్ళ సేవలు గ్రామ అభివృద్ధికి నిరుపేదల అభివృద్ధికి ఎల్లవేళలా సేవలు అందిస్తూ ఉండాలని కోరుతున్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన యువతీ కుటుంబానికి కాంగ్రెస్ నేతల ఆర్థిక భరోసా

**– రూ.11 వేల ఆర్థిక సాయం అందజేత**

వనపర్తి జిల్లా ఫిబ్రవరి 01 పెబ్బేరు మండలం (తెలంగాణ పత్రిక):



రంగాపురం గ్రామంలోని బేరికి బీసన్న కూతురు జ్యోతి అనారోగ్య కారణాలతో మృతి చెందగా, ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీకి ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ఆర్థిక భరోసా అందజేశారు. రాంచంద్రారెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబానికి రూ.11,000/- నగదు సాయం అందజేశారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పెద్దింటి నందీశ్వర్, వార్డు సభ్యులు పార్వతీ పులేందర్ రెడ్డి, మోడల రవీందర్, కటికల ఎల్లస్వామి, సతీష్, దాది రాముడు, అరుణ బీచుపల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లికార్జున స్వామిఎల్లమ్మ తల్లి జాతర

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 1:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ డివిజన్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంతో, సమృద్ధితో ఉండాలని ప్రార్థించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, శాంతి భావాలను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని భక్తులతో కలిసి జాతర ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించారు.

## మున్సిపల్ ఎలక్షన్ల ప్రతిపాదన పై చర్చించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..



సంగారెడ్డి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో జరుగుతున్నటువంటి ఎన్నికల అడవుడి ఏం జరుగుతుందని ఎవరికి తెలవకుండా పోతుంది. ఇలాంటి అప్పుడు జగ్గారెడ్డి అదుపులోకి తీసుకొని ఏ వార్డుకు ఎవరిని నియమించారో అనే విషయంపై చర్చించి వారి వారు వార్డులకు పంపిణీ చేశారు. ప్రభుత్వం మనది కాబట్టి మనం పని చేస్తాం ఎన్ని ఎతగోడలేసినా బి ఆర్ ఎస్ ఏమి పని చేయలేదని ఆయన చెప్పడం జరిగినది. అలాగే టి జి ఐ సి చైర్ పర్సన్ నిర్మల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ కుమంతు ఉంటే సాధ్యం కానిది లేదని ఆమె తెలపడం జరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు అందరూ కూడా ఒకే వేదికపై ఉండి ఒకే మాటపై ఉండి గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీ విజయవంతమని తెలిపినప్పుడే పండగని ఆమె చెప్పారు. వివిధ వార్డుల్లో వేసినటువంటి అభ్యర్థులు తప్పకుండా గెలవాలని నా యొక్క ఆకాంక్షాన్ని ఆమె తెల్పడం జరిగినది ఇలాంటి అప్పుడు ప్రతి ఒక్క అభ్యర్థి కలిసి కాంగ్రెస్ జెండాను మున్సిపల్ జెండా ఎగరవేయాలని ఆయన తెలియజేశారు.0 పార్టీలలో సమస్యలు చాలా ఉంటాయి కానీ ప్రజలు మెరుగుపడే విషయాల్లో ప్రతి ఒక్కరికి సాయపడే విధంగా ఉండాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డికి తెలిపార. ప్రతి ఐదు సంవత్సరాలకు జరిగే ఈ యొక్క ఎన్నికలకు అందరూ ఆధార విమానాలు కాంగ్రెస్ పార్టీపై ఉన్నాయని సోనియాగాంధీ మరియు రాహుల్ గాంధీ ఇందిరా గాంధీ ఇలాంటి అప్పుడు అందరితో సమానంగా పంచుకునే మనం వారి యొక్క వారసత్వ పార్టీని గెలిపించుకొని మనం ముందడుగు వేయాలని ఆయన సూచించారు. ప్రతి విషయంలోనూ తగ్గేదే లేదంటూ జగ్గారెడ్డి కాంగ్రెస్ గెలవడమే లక్ష్యంగా పెట్టుకున్నారని తెలియజేశారు. ఏ పార్టీ సభ్యుడైన ఏ వార్డు కౌన్సిలర్ అయినా గెలిపించుకొని నా దగ్గరికి వస్తే నేను పని చేస్తానని జగ్గారెడ్డి చెప్పడం జరిగినది. ప్రతి విషయంలో గెలుపులో ఒక విషాద ఘటన ఉంటుంది గెలుపే ముఖ్యమని బరిలోకి దిగి గెలిచినప్పుడే ప్రతి మనిషిలో ఆవేదన ఆవేశం వ్యక్తమవుతుందని ఆయన తెలియజేశారు. ఇట్లాంటి అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం గెలిపించి రాహుల్ గాంధీ గిఫ్ట్ గా ఇవ్వాలని అనుకోవడం మా నిర్ణయం అని తెలియజేశారు

# కేంద్ర బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేకమైంది

**– బడ్జెట్ కార్పొరేట్ కంపెనీలకు వరాలు, పెదలపై భారాలు :**

**– సిపిఐ(యం) సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్**

సదాశివపేట, ఫిబ్రవరి 1, (తెలంగాణ పత్రిక)

ఈ రోజు పార్లమెంటులో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 9వ సారి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేకమైందని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ అన్నారు.నేడు ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ నేడు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 9వ సారి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేకమైందని అన్నారు. ఇది కార్పొరేట్ కంపెనీలకు వరాలు, పెదలపై వేసేదిగా ఉన్నదని విమర్శించారు. మొత్తం బడ్జెట్ 53,47,315కోట్ల లో 28,16,922 కోట్లు మాత్రమే ఆదాయం ఉన్నదని, 16,95,768 కోట్లు అప్పులు ఉన్నాయన్నారు. వీటిని పేద మధ్య తరగతి పై భారలు వేస్తారని అన్నారు.రాష్ట్రానికి, జిల్లాకు నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపిందని, కేంద్రం నిధులు కేటాయించేటట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గొప్పలు చెప్పుకుంటున్న మోడీ ప్రభుత్వం యువత, రైతులను విస్మరించినదని అన్నారు.ఆర్థిక అసమానతలు తగ్గించటానికి బడ్జెట్ లో నిధులు కేటాయింపు లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, విద్యా, వైద్యం కు, వ్యవసాయం కు నిధులు పెంచాలని అన్నారు. తయారు రంగాన్ని కూడా పూర్తి గా విస్మరించిన ఈ బడ్జెట్ పూర్తి గా ప్రజా వ్యతిరేకమైనదని అన్నారు.



ఈ బడ్జెట్‌తో సంక్షేమం పోయింది, కార్పొరేట్ శ్రేయస్సు వచ్చింది.ఇది ప్రజలకు నష్టం, దనవంతులకు లాభం.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సీట్ విచారణకు వ్యతిరేకంగా బి ఆర్ఎస్ శ్రేణుల నిరసన

**– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం**

మెదక్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక):



తెలంగాణలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ టాపింగ్ కేసులో సీట్ విచారణ ఎదుర్కొంటున్న టిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ విచారణను నిరసిస్తూ టిఆర్ఎస్ శ్రేణులు సీట్ విచారణకు వ్యతిరేకంగా ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల బి ఆర్ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహిస్తూ అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఆదివారం తెలంగాణ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఫోన్ టాపింగ్ నేపథ్యంలో కెసిఆర్ ను విచారణకు పిలవడం కక్ష సాధింపు చర్య అని మండిపడుతూ ఉమ్మడి మండలాల కార్యకర్తలు నిరసనలకు దిగారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న క్రమంలో అక్కడికి చేరుకున్న పోలీసులు బొమ్మకు అగ్గిపెట్టకుండా మంటలను ఆర్పి వేస్తూ టిఆర్ఎస్ నాయకులకు పోలీసులకు వాగివాదం తోపులాట ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ కోదండ కృష్ణ గౌడ్ ప్రతాప్ రెడ్డి అశోక్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తోట నరసింహులు జగ్గా అశోక్ గౌడ్ సర్పంచ్ల పురం మండల అధ్యక్షుడు రంగి కృష్ణ తో పాటు బిఆర్ శ్రేణులు మాసాయిపేట మండల బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి తో పాటు మాసాపేట మండల బి ఆర్ ఎస్ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# మల్లికార్జునుడి సేవలో శ్రీశైలం గౌడ్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 1:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి నిజాంపేట్‌లో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా ఏనుగు శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానం మేరకు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కూన శ్రీశైలం గౌడ్. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లికార్జున స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం రంగారెడ్డి నగర్‌లో మహమ్మద్ షాకిర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సందర్శించారు. అక్కడ వైద్య సిబ్బంది ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకుని, ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకుడు షాకిర్‌ను అభినందించారు. అనంతరం నిర్వాహకులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు బుచ్చి రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, కిరణ్, షాకిర్, ఖాజా బాయ్‌తో పాటు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణం అలంకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుదర్శన్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు





తెలంగాణ పత్రిక బోధన్ మండలం. ఫిబ్రవరి. 1.

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని కొప్పర్తి క్యాంపులో వెలిసిన శ్రీ తిరుపతమ్మ తల్లి ఆలయంలో ఈరోజు ఉదయం నుండి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేయడం అలాగే చుట్టుపక్కల గ్రామాల వారు వేల సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారి కళ్యాణ అలంకరణ పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి ఆలయానికి వచ్చి అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజ చేయించుకోవడం తీర్థ ప్రసాదం తీసుకుని మరియు అక్కడికి వచ్చిన భక్తులను పలకరించడం జరిగింది గ్రామస్తులను చిన్న పిల్లలను కలిసి మాట్లాడడం బాగా చదువుకోండి అని పిల్లలకు చెప్పడం జరిగింది గ్రామ సర్పంచ్ సతీష్ గారితో మాట్లాడి అమ్మవారి ఆలయాన్ని చూసి గ్రామ పెద్దలను కూడా పలకరించి. కనువై ముందల కొంతమంది విద్యార్థులతో మాట్లాడి వెళ్లారు ఇట్టి తిరుపతమ్మ ఆలయానికి మొట్టమొదటిసారిగా బోధన్ శాసనసభ్యుడు సుదర్శన్ రెడ్డి రావడం తమ గ్రామ ప్రజలకు ఎంతో ఆనందంగా ఉందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఇట్టి ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి. ముఖ్య అతిథిగా సుదర్శన్ రెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మన్ శీల శంకర్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేశ్వరరావు. కొప్పర్తి గ్రామ సర్పంచ్ సతీష్. ఆలయ చైర్మన్ ఎన్ సుబ్బారావు. వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కోటగిరిలో బిఆర్ఎస్ నాయకులు రాస్తారోకో ధర్నా

కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 1.

కోటగిరి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సీట్ నోట్ పేరిట నోటీసులు ఇవ్వడం పై నాయకులు రాస్తారోకో ధర్మా చేపట్టారు ఈ కార్యక్రమం సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు తేళ్ల రవికుమార్ మాట్లాడుతూ.... మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రెండు సార్లు ముఖ్యమంత్రి చేయడం రాష్ట్రన్ని అభివృద్ధి పరుస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన మహా గొప్ప వ్యక్తి అని కొనియాడారు అలాంటి వ్యక్తిని సీట్ నోటీసులు ఇచ్చి విచారించడంపై ఆందోళన చేస్తూ రాస్తారోకో ధర్నా చేయడం జరిగిందన్నారు. ఆయన తెలంగాణ ఉద్యమకర్త తెలంగాణ ప్రదాత తెలంగాణ స్ఫూర్తి అలాంటి నాయకుడికి సీట్ పేరిట నోటీసులు ఇచ్చే విచారణ జరపడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర తెలంగాణ ప్రజలకు తెలంగాణ జాతికి అవమానపరిచినట్టుగా ఉందన్నారు. ఫోన్ టాపింగ్ పోలీసుల పరిధిలోనిది పోలీస్ అధికారులకు విచారించాలి తప్ప మాజీ ముఖ్యమంత్రికి విచారించడం సిగ్గుచేటు అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సీట్ నోటీసుల పేరుట రాష్ట్రంలోని మాజీ మంత్రులకు ముఖ్య నాయకులకు నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేయడం పై అగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో



భయందోళనకు గురిచేసి ఎన్నికల్లో అధర్మ యుద్ధంలో మునిసిపాలిటీ ఎన్నికల్లో గెలవాలని భయభ్రాంతులకు గురిచేయడం సరైనది కాదన్నారు.కెసిఆర్ రమ్మన్న చోటకు వెళ్లి విచారణ జరపాలి కానీ ఇబ్బందులు పెట్టి విచారణ జరపడం మంచి పద్ధతి కాదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మోరే కిషన్ వల్బాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీటీసీ ఫారుక్ ఎత్తోండ దేవేందర్ సమీర్ గంగా ప్రసాద్ గౌడ్ కప్ప సంతోష్ శంకర్ గౌడ్ కన్నం సాయిలు పాల గంగారం హస్గుల శ్రీకాంత్ మైనార్టీ నాయకులు వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సిఫార్సులకు చోటు లేదు గెలుపు గుర్రాలకే టికెట్లు: అరేకపుడి గాంధీ

- లేదా..ప్రజల్లో లేని వాళ్లకు కాంగ్రెస్‌లో చోటు లేదు అరేకపుడి గాంధీ సంచలన వ్యాఖ్యలు

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 01, (తెలంగాణ పత్రిక)

రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సిఫార్సులు, లాబీలు, ఒత్తిళ్లకు కాంగ్రెస్ పార్టీ తలొగ్గదని, ప్రజల్లో బలం ఉండి గెలిచే సామర్థ్యం ఉన్న గెలుపు గుర్రాలకే టికెట్లు ఇస్తామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, రాష్ట్ర పీఏసీ ఛైర్మన్ అరేకపుడి గాంధీ తేల్చి చెప్పారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని శ్రీరామ్‌నగర్ ఏ బ్లాక్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బలరాం యాదవ్, సుమారు 200 మంది అనుచరులతో కలిసి ఎమ్మెల్యే అరేకపుడి గాంధీని కలిశారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. దీని పై స్పందించిన అరేకపుడి గాంధీ మాట్లాడుతూ, టికెట్లు ఎవరు ఇస్తామన్నా ఇవ్వలేరని, చివరి మాట కాంగ్రెస్ అధిష్టానానిదేనని స్పష్టం చేశారు. తాను కేవలం ప్రతిపాదనలు మాత్రమే పంపుతానని, ఎవరు గెలుస్తారో పార్టీ నిర్వహించే సర్వేలే తేలుస్తాయని చెప్పారు. ప్రజల్లో కనిపించని వారు, ప్రజలకు అందుబాటులో లేని వారు ఎంత ప్రయత్నించినా టికెట్ రాదని స్పష్టమైన హెచ్చరిక చేశారు. రోజూ ప్రజల మధ్య ఉంటూ, వారి కష్టసుఖాల్లో భాగస్వాములుగా ఉండేవారికే అవకాశం దక్కుతుందని చెప్పారు. ఈసారి జిహెచ్ఎంసి ఎన్నికల్లో పోటీ ఆశించే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని, అయితే పేరు ఉన్నా, డబ్బు ఉన్నా, సిఫార్సులు ఉన్నా గెలిచే ఛాన్స్ లేకపోతే కాంగ్రెస్ టికెట్ ఉండదని తేల్చిచెప్పారు. పార్టీ స్వతంత్రంగా



సర్వేలు నిర్వహించి, ప్రజల్లో ఎవరి బలం ఉందో తేల్చి, వారికే పోటీ అవకాశం కల్పిస్తుందని వెల్లడించారు. జిహెచ్ఎంసి ఎన్నికలకు ఇంకా సుమారు ఆరు నెలల సమయం ఉందని, ఈ సమయంలో పార్టీ శ్రేణులు ప్రచారాలకు కాదు ప్రజల సేవకు అంకితం కావాలని సూచించారు. పని చేయండి. ప్రజల్లో ఉండండి. అప్పుడే టికెట్ వస్తుంది అంటూ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. జిహెచ్ఎంసి లో డివిజన్ల సంఖ్య పెరిగే అవకాశాలు కూడా , ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా, విజయం లక్ష్యంగా అడుగులు వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బలరాం యాదవ్, అనుచరులు సుమారు 200 మంది అభిమానులతో భారీ కన్వాయ్‌గా ఎమ్మెల్యే అరేకపుడి గాంధీ, నివాసానికి చేరుకుని, దారిపొడవునా నినాదాలు చేస్తూ తమ మద్దతును చాటారు..

# మిలీనియం ఎస్ ఎస్ సి బ్యాచ్ మిత్రులు పరుశరాములుకు ఆర్థిక సాయం

వనపర్తి జిల్లా ఫిబ్రవరి 01 పెబ్బేరు మండలం (తెలంగాణ పత్రిక):

జనుంపల్లి గ్రామానికి చెందిన మిలీనియం 20002001 ఎస్ ఎస్ సి బ్యాచ్ మిత్రుడు గొడుగు పరుశరాములు భార్య అనారోగ్య కారణాలతో మృతి చెందిన విషయం తెలిసుకోని ఈ విషాద ఘటన నేపథ్యంలో మిలీనియం ఎస్ ఎస్ సి బ్యాచ్‌కు చెందిన మిత్రులు, ఉపాధ్యాయులు కలిసి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఉపాధ్యాయులు నాగేశ్వర్ రెడ్డి, దేవేందర్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.73,500/- నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సహకరించిన మిత్రులకు, ఉపాధ్యాయులకు పరుశరాములు, కుటుంబ సభ్యులు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఎం ఏ ఈ ఆర్ బాక్స్ క్రికెట్ ను ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 1 తెలంగాణ పత్రిక

రామాంతపూర్ శ్రీరమణ పురం కాలనీలో "బిగ్ బాష్" రూఫ్ టాప్ బాక్స్ క్రికెట్ ను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడుదారిని పడకుండా క్రీడలు దోహద పడుతాయని అన్నారు శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరమని ఇలాంటి బాక్స్ క్రికెట్‌ను అందరూ వినియోగించు కోవాలన్నారు బాక్స్ క్రికెట్ నిర్వాహకులు అల్లం ఆంథోనీ రెడ్డి ని ప్రత్యకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో అల్లం ఆంథోనీ రెడ్డి రెవ్ ఫాదర్ ఆనంద్ భాస్కర్ అల్లం లూర్ధు రెడ్డి కాలనీ అధ్యక్షులు రత్న రెడ్డి సోమనారాయణ చుక్కల సత్యనార్యణ శ్రీకాంత్ యాదవ్ అలీమ్ ఉపేందర్ రెడ్డి బాబు రావు శ్రీనివాస్ సందీప్ భాస్కర్ రాఘవేంద్ర జాన్ విల్సన్ పి.లుకాస్ వినయ్ లక్ష్మా రెడ్డి బాలస్వామి వినయ్ రెడ్డి కర్రె ప్రవీణ్ కుమార్ ప్రతాప్ రెడ్డి సుధాకర్ నవీన్ మనోహర్ కిషోర్ సుధీర్ రెడ్డి దిలీప్ రెడ్డి వినోద్ రెడ్డిజనరేంద్ర వంశీ రాయన్న సంతోష్తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభకు వేదికగా వార్షిక కార్నివల్స్




తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 1:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం పరిధిలోని చంద్రగిరి నగర్ లో హైదరాబాద్ స్కూల్ ఆఫ్ సక్సెస్ ఆధ్వర్యంలో వార్షిక సాంస్కృతిక కార్నివల్ ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ నవాబ్ ఆహ్వానం మేరకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. విద్య, క్రీడలు, కళల రంగాల్లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభను ప్రశంసిస్తూ, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు యాజమాన్యం మధ్య సమన్వయం ఉంటే విద్యార్థుల భవిష్యత్తు మరింత ప్రకాశవంతంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల సంజీవ్ రెడ్డి, ఎండీ లాయక్, కొలన్ జీవన్ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, గఫ్ఫార్, రహీం ఖాన్‌తో పాటు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్ని మండలం లో పశు వైద్య శిబిరం



తెలంగాణ పత్రిక: ఫిబ్రవరి 1 వర్ని మండలం:

వర్ని మండల సత్యనారాయణపురం గ్రామంలో జాతీయ సేవ పథకమైన పశువైద్య శిబిరానికి. ఆదివారం రోజు వ్యవసాయ మార్కెట్ కమిటీ ( ఏఎంసి) చైర్మన్ సురేష్ బాబా వెంకట్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.జిల్లా శాఖ ఆధ్వర్యములో జాతీయ సేవా పథకములో భాగంగా నిపుణులైన అధ్యాపక బృందం పశువైద్యులు వరిసర ప్రాంతాల్లోని వివిధ గ్రామాలలో ప్రత్యేక పశు వైద్య శిబిరాలు నిర్వహించుటకు వర్ని మండల కేంద్రంలో ఈ మెగా పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. జగిత్యాల జిల్లా పి.వి. నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం, పశువైద్య కళాశాలకు చెందిన నిపుణులైన కోరుట్ల డాక్టర్ల బృందం పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించింది. ఈ పశువైద్య శిబిరములో ముఖ్యమైన చికిత్స పశువులలో గర్భకోశ వ్యాధుల నిర్ధారణ చికిత్స ,చూడి పశువుల నిర్ధారణ పరీక్షలు, వివిధ రకముల శస్త్ర చికిత్సలు ,నట్టల నివారణ, (దూడలకు) మందులు, ఈ శిబిరంలో వంటి చికిత్సలు అందించి, రైతులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యుల బృందం,మార్కెట్ కమిటీ చైర్మన్, గ్రామ పశు వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండ ఊర పండగకు ముస్తాబైన ఊరడమ్మ ఆలయం



కామారెడ్డి, ఫిబ్రవరి 1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో రెండు రోజులుగా కోరడమ్మ పండగన గ్రామంలో కుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న విషయం అందరికీ తెలిసిందే. సోమవారం గురుడమ్మ వద్ద ఉరునమ్మకు ప్రత్యేక పూజలు మొక్కులు ఉదయము నుండి ప్రారంభమవుతాయి నువ్వు ఉత్సవాల కోసం ఆలయాన్ని రంగురంగుల పూలు విద్యుత్ దీపాలతో అలంకరించారు.ప్రత్యేక పందిరిని ఏర్పాటు చేశారు . పురుడమ్మ ఆలయం వద్ద సోమవారం ఉదయం నుండి ప్రత్యేక పూజలు బలి గావు రంగం కార్యక్రమాలు ఉంటాయని ఈ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు గ్రామాల కుల సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఉత్సవా కమిటీ ప్రతినిధులు సర్పంచ్ ఐరన్ నరసయ్య కోరారు.

## బిజెపి మున్సిపల్ అభ్యర్థుల మొదటి లిస్టు విడుదల

– బిజెపి అధ్యక్షులు వాలుదాస్ రాధా మల్లేష్ గౌడ్



మెదక్ జిల్లా ప్రతినిధి(తెలంగాణ పత్రిక) 01 ఫిబ్రవరి

ఈరోజు మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాలుదాస్ రాధా మల్లేష్ గౌడ్ మరియు మెదక్ మున్సిపల్ ఎన్నికల ప్రబారి సంగమేశ్వర్ ఆధ్వర్యంలో మెదక్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బిజెపి అభ్యర్థుల మొదటి లిస్టు విడుదల చేయడం జరిగింది ఇట్టి బీఫాం లిస్టు మున్సిపల్ కమిషనర్ గారికి అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి మెదక్ మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ మీాచీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడద నుండి విముక్తి కోసం నడుం బిగించిన ముస్తఫానగర్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 1

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలో కోతుల బెడతతో ఇబ్బందిగా ఉండడంతో గ్రామపంచాయతీ సర్పంచ్ సుకన్య తోపాటు పాలక ఆధ్వర్యంలో గ్రామస్తులు కొందరు కలిసి కోతులను గ్రామంలో నుండి కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల రోడ్డు శివారు వరకు తరిమి కొట్టారు మంచి పనికి శ్రీకారం చుట్టిన గ్రామపంచాయతీ సర్పంచ్ సుకన్య తో పాటు పాలకవర్గాన్ని గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అభినందిస్తున్నారు.

## సదాశివ్ నగర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంగారెడ్డి గుండెపోటుతో మృతి



కామారెడ్డి ,ఫిబ్రవరి 1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజక వర్గం సదాశివ్ నగర్ మండల మర్కల్ మాజీ సర్పంచ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూకంటి సంగారెడ్డి శనివారం గుండెపోటుతో అకాల మరణం చెందారు. రెండు రోజుల క్రితం అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సంగారెడ్డి మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు ఏర్పడిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జి రెడ్డి మహేందర్రెడ్డి అన్నారు సంగారెడ్డి కుటుంబా సభ్యులకు మహేందర్ రెడ్డి తన సానుభూతిని తెలిపారు.

# వేములవాడలో భగ్గుమన్న బీఆర్ఎస్





– కేసీఆర్‌కు సిట్ నోటీసులపై నిరసన జ్వాలలు
– కోరుట్ల బస్ స్టాండ్ నుంచి తిప్పపురం వరకు భారీ బైక్ ర్యాలీ
– కాంగ్రెస్ సర్కార్ కుట్రలను తిప్పికొడతాం: చల్మెడ లక్ష్మి నరసింహారావు పిలుపు
– తెలంగాణ అస్థిత్వంపై దాడి చేస్తే సహించం: చల్మెడ లక్ష్మీనరసింహారావు

వేములవాడ, ఫిబ్రవరి, 1, తెలంగాణ పత్రిక.

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న కక్షసాధింపు చర్యలకు నిరసనగా వేములవాడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు సమరశంఖం పూరించాయి. కేసీఆర్‌కు సిట్ అధికారులు నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తూ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు నేతృత్వంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.కోరుట్ల బస్ స్టాండ్ నుండి తిప్పపురం తెలంగాణ చౌక్ వరకు వందలాది మంది కార్యకర్తలు, నాయకులతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ వీధులన్నీ గులాబీ జెండాలతో నిండిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, కేసీఆర్ కు మద్దతుగా కార్యకర్తలు చేసిన నినాదాలతో పట్టణం హోరెత్తింది. ఈ సందర్భంగా చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలేసి కేవలం ప్రతిపక్ష నేతలపై కక్ష సాధించడమే ధ్యేయంగా పెట్టుకుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాత కేసీఆర్‌ను విచారణల పేరుతో ఇబ్బంది పెట్టడం అంటే కోట్లాది మంది తెలంగాణ ప్రజలను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు కేసులతో భయపెట్టాలని చూస్తే సహించేది లేదని, కాంగ్రెస్ కుట్రలను ప్రజల అండతో తిప్పికొడతామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా సాగే ఈ పోరాటంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేములవాడలో కాషాయ జెండా ఎగరడం ఖాయంమాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి





– మోదీ అడుగుజాడల్లో నవ వేములవాడ నిర్మాణం బిజెపి అభ్యర్థులను గెలిపించండి

వేములవాడ, ఫిబ్రవరి,1, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాజన్న క్షేత్రంలో గత మూడు రోజులుగా జరుగుతున్న రాజకీయ పరిణామాలు కాషాయ జెండా ఎగరవేయడానికి అత్యంత అనుకూలంగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. వేములవాడ రాజన్నను ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా దర్శించుకున్న పవిత్ర క్షేత్రమని గుర్తు చేస్తూ, పట్టణ సమగ్ర అభివృద్ధి బిజెపి ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు. పట్టణ ప్రజలందరూ భారీ మెజార్టీతో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని, కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి పట్టణ ప్రగతికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, నాయకులు లింగంపల్లి శంకర్, సిరికొండ శ్రీనివాస్, బండ మల్లేశం, వైభవ్, బాలరాజు, కృష్ణస్వామి, సత్తయ్యతో పాటు 28 వార్డుల బిజెపి అభ్యర్థులు, పట్టణ కమిటీ సభ్యులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెదక్ బిఆర్ఎస్ మున్సిపల్ అభ్యర్థుల రెండో జాబితా




మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 01

మెదక్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు రెండో జాబితాలో 9 వార్డు లకు బీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను ఖరారు చేసినట్టు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి, మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుసేన్ తెలిపారు. ఆదివారం ఆయన అభ్యర్థుల జాబితాను వెల్లడించారు. అభ్యర్థుల వివరాలు 6 వార్డులో జీవన్ రావు (అడ్వకేట్) 13 వార్డులోచేదల్ సంధ్య నవీన్ కుమార్14 వార్డ్ లో జక్కుల రమాదేవి లక్ష్మణ్ 16 వార్డ్ లోఆవారి రాజశేఖర్ 17 వార్డ్ లోబట్టి లలిత జగపతి 22 వార్డ్ లోగౌస్ ఖురేషి 24 వార్డ్ లోఅంకం చంద్రకళ రవి 27 వార్డ్ లోపల్లె రాణి బాలరాజ్ 30 వార్డులో లింగమయ్యోల కిరణ్ లు ఉన్నారు.

## మల్లారెడ్డిపల్లిలో ఎల్లమ్మ గుడికి 5,000 రూపాయలు అందజేత.

– దూలం నరేష్ గౌడ్– నర్మద దంపతులు..



వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 1( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన దూలం కనకయ్య గౌడ్–మల్లమ్మ కుమారుడు దూలం నరేష్ గౌడ్–నర్మద మల్లారెడ్డిపల్లి ఎల్లమ్మ ఆలయానికి 5,000 రూపాయలు గౌడ సంఘం కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు దూలం కనకయ్య గౌడ్, ఉపాధ్యక్షులు దూలం శ్రీకాంత్ గౌడ్, కోశాధికారి దూలం సురేష్ గౌడ్,కార్యదర్శి దూలం వెంకటేష్ గౌడ్, సభ్యులు దూలం కిరణ్ గౌడ్,దూలం రంజిత్ గౌడ్,దూలం అజయ్ గౌడ్,దూలం సురేష్ గౌడ్,దూలం విజయ్ గౌడ్,రాపర్తి రాజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నందినగర్ నివాసం నుంచి ఎర్రవల్లి బయల్దేరిన కేసీఆర్

– ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ
– నందినగర్ నివాసంలోనే కేసీఆర్ ను విచారించిన అధికారులు

(తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 01



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇవాళ సిట్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. హైదరాబాద్ నంది నగర్ లోని కేసీఆర్ నివాసంలోనే సిట్ అధికారులు ఆయనను విచారించారు. విచారణ అనంతరం ఆయన ఎర్రవల్లి ఫాంహౌస్ కు బయల్దేరి వెళ్లారు. సిట్ విచారణ సందర్భంగా నంది నగర్ లోని కేసీఆర్ నివాసం వద్దకు బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వచ్చాయి. విచారణ ముగిసిన అనంతరం, కేసీఆర్ తన నివాసం బాల్కనీలో నిలబడి పార్టీ నాయకులు, కార్యకర్తలకు అభివాదం చేశారు. అనంతరం, బీఆర్ఎస్ ముఖ్య నేతలు, పార్టీ ప్రజాప్రతినిధులతో సమావేశం అయ్యారు. మున్సిపల్ ఎన్నికల గురించి వారికి దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలంగానే ఉందని, అయితే, అసమ్మతి లేకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. పలువురు నేతలు బీఆర్ఎస్ లో చేరుతున్నారని, అందరినీ కలుపుకునిపోవాలని సూచించారు. సిట్ అధికారులు ఇవాళ కేసీఆర్ ను దాదాపు 5 గంటల పాటు ప్రశ్నించారు. ఈ కేసులో నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా ఆయనను ప్రశ్నించినట్టు తెలుస్తోంది.